సాక్షి 24|7
నాగర్‌కర్నూల్
మంగళవారం 2-1-2018

పేదలకే అసైన్డ్

భూముల అప్పగింతకు మార్గదర్శకాలు జారీ

- అన్యాక్రాంత మవుతున్న ప్రభుత్వ భూములకు రక్షణ
- జిల్లాలో బడాబాబుల చేతుల్లో20వేలకు పైగా ఎకరాలు
- భూప్రక్షాళనలో వెలుగుచూసిన వైనం
- బీపీఎల్ కుటుంబాల ఆధీనంలో ఉన్న భూములు వారికే..
- కబ్జాలో లేని వారి అసైన్‌మెంట్లు రద్దు

అచ్చంపేట: ఎట్టకేలకు అసైన్డ్ భూముల వ్యవహారం ఓ కొలిక్కి వచ్చింది. అన్యాక్రాంతమైన అసైన్డ్ భూముల్లో ప్రస్తుతం కబ్జాలో ఉన్న వారికి మాత్రమే క్రమబద్ధీకరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే దీనిపై ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బీఆర్ మీనా ఆయా జిల్లా కలెక్టర్లుకు ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం అసైన్డ్ భూముల్లో కబ్జాలో ఉన్న వ్యక్తుల సామాజిక, ఆర్థిక స్థితిగతులను పరిశీలిస్తారు. అనంతరం ఈ భూములను

మిగతా 2వ పేజీలో ▶

ప్రతి మండలంలో పదిశాతం భూమి..

ప్రతి మండలంలో పదిశాతం వరకు రీ–అసైన్డ్ భూములు ఉంటాయి. వీటిపై చాలా ఫిర్యాదులు వచ్చాయి. వాటి అన్నింటినీ పరిశీలించి వారి విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకుంటాం. ఇందుకోసం ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. ప్రభుత్వ భూముల్లో మోకాపై బీపీఎల్ కుటుంబాలుంటే వారికి ఇస్తాం. పేదల నుంచి ఎవరైన పెద్ద రైతులు కొనుగోలు చేస్తే వాటిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది. లేదంటే అమ్మిన వారు కూడా భూములు లేని నిరుపేదలైతే వారికి కూడా తిరిగి ఇచ్చే అవకాశం ఉంటుంది. ఇతరుల నుంచి కొనుగోలు చేసిన, కబ్జా చేసి సాగు చేస్తున్నా అవకాశం ఉంటుంది. కబ్జాలో లేని వారి అసైన్‌మెంట్లను రద్దు కూడా అవుతాయి.

– అమరేందర్, ఆచ్చంపేట ఆర్డీఓ



అచ్చంపేట మండలం నడింపల్లిలోని వివాదాస్పద భూమి ఇదే..





జన సందోహం

నూతన సంవత్సరం సందర్భంగా జిల్లావ్యాప్తంగా పలు ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. కొత్త సంవత్సరం తొలి రోజు దేవుడి దర్శనం చేసుకుంటే, ఆ సంవత్సరమంతా శుభం జరుగుతుందనే నమ్మకంతో భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలను దర్శించుకున్నారు. వట్టెం వెంకన్న స్వామిని దర్శించుకునేందుకు వేలాదిమంది రావడంతో దేవస్థానం ప్రాంగణం కిటకిటలాడింది.

– బిజినేపల్లి రూరల్ వివరాలు 16లో

నిరంతర విద్యుత్ చరిత్రాత్మకం

- మూడేళ్లలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాం
- శరవేగంగా సాగుతున్న మిషన్ భగీరథ పనులు
- ప్రాజెక్టులు పూర్తి చేసి పాలమూరు రైతులకు సాగునీరందిస్తాం
- మంత్రి జూపల్లి

– కొల్లాపూర్ రూరల్ – 10లో



పంపుహౌజ్‌ను పరిశీలిస్తున్న మంత్రి జూపల్లి

రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలి

- సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళనలు
- జీడీఎస్‌లకు పనికి తగిన వేతనాలు ఇవ్వాలి
- ఆలిండియా తపాలా ఉద్యోగుల సంఘం కార్యదర్శి మహదేవయ్య

– తెలకపల్లి వివరాలు 16లో

మినీ FOCUS సాక్షి

సీసీఎంబీ ఏమైంది ? 11లో

నెత్తురోడిన రహదారులు 3లో



కొత్త కిక్కు

బుస్సున పొంగిన బీరు, లిక్కర్

మద్యం విక్రయాలు తేదీ	ఐఎంఎల్	బీరు కేసులు	విలువ(రూ.కోట్లలో)
30	7,280	12,984	4.5
31	5,626	7,442	3.33

రూ.2.47కోట్లు దుకాణదారులు స్టాక్‌చేసిన మద్యం విలువ

- కొత్త సంవత్సరం వేళ తెగ తాగేశారు!
- రెండురోజుల్లో రూ.10.30కోట్ల మద్యం విక్రయాలు
- నాలుగు జిల్లాల్లో మద్యం ప్రియుల రికార్డు
- వ్యాపారులు, ఆబ్కారీశాఖకు కాసుల పంట
- నాలుగు జిల్లాల్లో మద్యం దుకాణాలు 167

మహబూబ్‌నగర్ క్రైం: కొత్త సంవత్సరం రాక వేళ మద్యం ఏరులైపారింది. మందుబాబులు కిక్కులో మునిగి తేలారు. డిసెంబర్ 31కి ఆదివారం తోడవడంతో తెగ తాగేశారు. రెండు రోజుల్లోనే(డిసెంబర్ 30, 31తేదీల్లో) రూ.10.30కోట్ల మద్యం అమ్ముడైంది. పెద్దవాళ్ల నుంచి యువతరం వరకు ఆనందోత్సాహాలతో గడిపినట్లు

మిగతా 2వ పేజీలో ▶



'కొత్త' కిక్కు



మహబూబ్‌నగర్‌లో కొనుగోలుదారులతో కిటకిటలాడుతున్న మద్యం దుకాణం

▶ మొదటి పేజీ తరువాయి

స్పష్టమవుతోంది. గతంలో పోలిస్తే 40శాతం విక్రయాలు పెరిగినట్లు ఎక్సైజ్‌శాఖ అధికారులు వెల్లడించారు. డిసెంబర్ 31 వేడుకల నేపథ్యంలో మద్యం దుకాణాదారులు డిపో నుంచి అధికమొత్తంలో మద్యం కొనుగోలుచేసి నిల్వ ఉంచారు. ఆదివారం అర్ధరాత్రి వరకు దుకాణాలు, ఒంటిగంట వరకు బార్లు కొనసాగాయి. నాలుగు జిల్లాల పరిధిలో 167మద్యం దుకాణాలు ఉన్నాయి. మహబూబ్‌నగర్ పట్టణం, జడ్చర్ల, నారాయణపేట, కొత్తకోట, గద్వాల, నాగర్‌కర్నూల్‌లో అధికంగా మద్యం అమ్మకాలు జరిగాయి. తద్వారా ఆబ్కారీ శాఖకు భారీ ఆదాయం సమకూరింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పండగల సమయాల్లో రూ.9కోట్ల వ్యాపారం జరిగితే న్యూ ఇయర్ వేడుకల్లో నాలుగు జిల్లాలు కలిపి రూ.10.30కోట్ల వ్యాపారం జరిగింది.

రికార్డు స్థాయిలో..

అత్యధికంగా మద్యం తాగి పాలమూరు జిల్లాలో మద్యం ప్రియులు రికార్డు సృష్టించారు. రెండు దశాబ్దాల చరిత్ర ఉన్న మద్యం డిపోకు 2017 ఏడాది చివరిరోజు చిరస్థాయిగా నిలిచిపోయింది. డిసెంబర్ 31 వేడుకలతో పాటు జనవరి 1 సోమవారం సెలవుదినం ఉండటంతో జిల్లాలో మద్యం ఏరులైపారింది. ఈనెల 30న రూ.4.50కోట్ల విలువైన ఐఎంఎల్ 7,280, బీర్ల కేసులు 12,984 విక్రయించారు. అలాగే 31న రూ.3.33కోట్ల విలువైన ఐఎంఎల్ 5,626, బీర్ల కేసులు 7,442 విక్రయించారు. ఇప్పటివరకు ఒకేరోజు అధిక మద్యం విక్రయాల విలువ రూ.9కోట్లు ఉండగా, ఈ రికార్డును ఆదివారం అధిగమించినట్లయింది.

అర్ధరాత్రి వరకు కిటకిట

పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతున్న తరుణంలో నాలుగు జిల్లాల్లో ఉన్న బార్లు, మద్యం దుకాణాలు మద్యం ప్రియులతో సందడిగా మారాయి. మద్యం డిపో శనివారం, ఆదివారం మద్యం కొనుగోలుదారులతో రద్దీగా కనిపించింది.

మహబూబ్‌నగర్, జడ్చర్లలో అధికం..

అత్యధికంగా జడ్చర్ల మద్యం విక్రయాల్లో మొదటిస్థానంలో, రెండో స్థానంలో మహబూబ్‌నగర్ నిలిచింది. ఆ తర్వాత గద్వాల, కొత్తకోట ప్రాంతాల్లో ఎక్కువ మొత్తంలో మద్యం విక్రయాలు జరిగాయి. ఉమ్మడి జిల్లాలో మహబూబ్‌నగర్‌లో 67, నాగర్‌కర్నూల్ జిల్లాలో 45, వనపర్తిలో, 28, గద్వాలలో 24 మద్యం దుకాణాల్లో భారీగా అమ్మకాలు జరిగినట్లు ఆబ్కారీ శాఖ లెక్కలు చెబుతున్నాయి. డిసెంబర్ 31వేడుకల సందర్భంగా ఒక్క జడ్చర్లలోనే రూ.2కోట్ల మద్యం అమ్మకాలు నిర్వహించారు. ఆ తర్వాత మహబూబ్‌నగర్‌లో రూ.కోటిన్నర వ్యాపారం నడిచింది. ఆ తర్వాతి స్థానాల్లో గద్వాల, నారాయణపేట, నాగర్‌కర్నూల్ నిలిచాయి.

చలికి పెరిగిన గిరాకీ

చలి తీవ్రంగా అధికంగా ఉండడంతో చాలామంది వేడి కోసం మద్యంను ఆశ్రయించడంతో వ్యాపారం బాగా పెరిగింది. బ్రాండెడ్ మద్యంతో పాటు బీరు, విస్కీ, వైనం, తదితర మద్యం ధరలు మందుబాబులపై ప్రతాపం చూపాయి. ఒక్కో బీరును అదనంగా రూ.5నుంచి రూ.20వరకు విక్రయించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే డిసెంబర్ 31వేడుకలు, ఇతర పండగలకు కాసులు కూడబెట్టుకునేందుకు అదనపు రేట్లకు మద్యం విక్రయిస్తున్నారు. కూలింగ్‌లో భాగంగా విద్యుత్ చార్జీలను సాకుగా చూపి బీరు ధరలు అమాంతం పెంచేశారు. అధిక ధరలను నియంత్రించి, ఎమ్మార్పీకి విక్రయించేలా చూడాల్సిన ఆబ్కారీ అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయం.

పేదలకే అసైన్డ్

▶ మొదటి పేజీ తరువాయి

దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి అసైన్ చేయనున్నారు. కబ్జాలేని, విక్రయించుకున్న వారికి చేసిన అసైన్‌మెంట్లను రద్దు చేయనున్నారు. వాస్తవానికి అసైన్డ్ భూముల క్రయవిక్రయాలు చట్టపరంగా నేరం. ఆ లావాదేవీలు కూడా చెల్లవు. అయినా అసైన్డ్ భూములను దారిద్ర్యరేఖకు దిగువన(బీపీఎల్) ఉన్న కుటుంబాలు కొనుగోలు చేసి, వినియోగించుకుంటున్నట్లయితే తిరిగి వారికే అసైన్డ్ చేస్తారు. భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమంలో భాగంగా అసైన్డ్ భూముల సమస్యకు పరిష్కారం చూపాలని ప్రభుత్వం ఆలోచించి ఈ నిర్ణయం తీసుకుంది. దీంతో చాలామంది అసైన్డ్‌భూములు కొనుగోలు చేసిన వారికి ఊరట లభించింది.

ఎన్నో ఏళ్లుగా సాగుతున్న వ్యవహారం

పేదలకు భూముల అసైన్‌మెంట్ ప్రక్రియ చాలా ఏళ్లుగా జరుగుతోంది. దాదాపు ఆరు దశాబ్దాలుగా వివిధ ప్రభుత్వాలు ఉమ్మడి పాలమూరు జిల్లాలో సుమారుగా రెండు లక్షల ఎకరాల వరకు పేదలకు అసైన్డ్ చేసినట్లు అంచనా. కానీ ఈ భూమిలో ఇప్పటివరకు 40శాతానికిపైగా అన్యాక్రాంతమైంది. భూమి పొందిన పేదలే ఇతరులకు అమ్ముకున్నారు. వీటిలో చాలా వరకు పేదలే కొనుగోలు చేశారు. కబ్జాకు గురైన అసైన్డ్‌భూముల్లో బీపీఎల్ కేటగిరిలో ఉన్న పేదలు కొన్నవే 60శాతానికి పైగానే ఉంటాయని, మిగతావి బడాబాబుల చేతిలోకి వెళ్లాయి. చేతులు మారిన లక్ష ఎకరాల అసైన్డ్ భూములు పేదల చేతిలో ఉన్నట్లు భూరికార్డుల ప్రక్షాళనలో రెవెన్యూ అధికారుల దృష్టికి వచ్చింది. ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో వారు ప్రభుత్వానికి నివేదించగా పేదలకు ఇచ్చేందుకు పేదలకే ఇచ్చేందుకు నిర్ణయించారు.

భూప్రక్షాళనలో వెలుగులోకి..

ఎంతోకాలంగా అసైన్డ్ భూముల అన్యాక్రాంతంపై చర్చలు జరుగుతున్నా.. తాజాగా భూరికార్డుల ప్రక్షాళనలో లెక్కలు వెలుగు చూశాయి. ఇప్పటి వరకు భూప్రక్షాళనలో నాగర్‌కర్నూల్ జిల్లాలో 20వేల ఎకరాలకు పైగా అసైన్డ్ భూమి ఇతరుల చేతుల్లో ఉన్నట్లుగా తేలింది. దీంతో భూ బదలాయింపు నిరోధక చట్టం (పీఓటీ)–1977 ప్రకారం ఈభూములపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. దీనిని ముందే ఊహించిన ప్రభుత్వం రికార్డుల ప్రక్షాళన కార్యక్రమం మొదలైనప్పటి నుంచే తగిన మార్గదర్శకాలు జారీ చేసింది. అసైన్డ్ భూముల్లో ఇతరులు కబ్జాలో ఉంటే వారి సామాజిక, ఆర్థిక వివరాలను కూడా సేకరించి నమోదు చేయాలని రెవెన్యూ యంత్రాంగాన్ని ఆదేశించింది. ఈమేరకు వివరాల సేకరణ చేపట్టిన అధికారులు బీపీఎల్ పరిధిలోనికి వచ్చే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, ఈబీసీలు అసైన్డ్‌భూముల కబ్జాలో ఉంటే వారి పేరిట మళ్లీ అసైన్డ్ చేస్తారు. కచ్చితంగా కబ్జాలో ఉండి, సాగు చేస్తున్న వారికే రీ–అసైన్డ్ చేయనున్నారు. చాలాచోట్ల అసైన్డ్ భూముల పట్టాలున్నా.. భూమిలేని పరిస్థితి ఉంది. కొందరు లబ్ధిదారులకు ఫలానా చోట రెండు ఎకరాల అసైన్ చేసినట్లు రికార్డులు ఉన్నా..ఆ సర్వే నంబరులో తగినంత భూమి లేదు. ఇలాంటి కేసుల విషయంలో అసైన్‌మెంటును రద్దు చేయాలని, కబ్జాలో ఉండి సాగు చేస్తున్న వాటిని మాత్రమే అసైన్డ్ భూమిగా గుర్తించాలని నిర్ణయించారు. దీని వల్ల నష్టపోయే లబ్ధిదారులకు మరో రూపంలో లబ్ధిచేకూర్చలని ప్రభుత్వం యోచిస్తుంది.

బడాబాబుల చేతిలో ఉంటే..

కొన్నిప్రాంతాల్లోని అసైన్డ్ భూములు పలు బడా వ్యక్తుల ఆధీనంలో ఉన్నాయి. కొందరు వ్యక్తులు అసైన్‌భూములు ఉన్నవారికి ఎంతో కొంత ముట్టజెప్పి వాటిని తీసుకున్నారు. మరికొందరు అమ్మినట్లుగా దొంగ కాగితాలు సృష్టించి ఆధీనంలో ఉంచుకున్నారు. బీపీఎల్ పరిధిలోనికి రాని వ్యక్తుల చేతుల్లో అసైన్డ్ భూమి ఉంటే.. ఆ భూమి వివరాలను నేరుగా తెలంగాణ రాష్ట్ర భూనిర్వహణ సంస్థ(టీఎస్ఎల్ఎంఏ)కు పంపాలని నిర్ణయించారు. టీఎస్ఎల్ఎంఏ సమావేశంలో నిర్ణయించిన మేర సదరు భూమిని లీజుకు ఇవ్వడం లేదా భారీగా రుసుము కట్టించుకుని రెగ్యులరైజ్ చేయడం వంటివి చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే అసైన్డ్ భూమిని రెగ్యులరైజ్ చేసేందుకు పీఓటీ చట్టం అంగీకరించదు. ఈ చట్టాన్ని పకడ్బందీగా సవరణ చేసే ఆలోచనలో ఉన్నారు.

న్యూ ఇయర్ వేడుకల్లో అధికారులు



కేక్ కట్ చేస్తున్న ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్



విద్యార్థినులతో కలిసి కేక్‌కట్ చేస్తున్న డీఆర్వో మధుసూదన్‌నాయక్



కలెక్టర్ ఈ.శ్రీధర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకంక్షలు చెబుతున్న డీఆర్వో

నాగర్‌కర్నూల్/ నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్/ నాగర్‌కర్నూల్ క్రైం: విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతస్థానాలను అధిరోహించాలని డీఆర్వో మధుసూదన్‌నాయక్ అన్నారు. జిల్లాకేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని సోమవారం కేక్ కట్‌చేసి విద్యార్థినులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులు ఇప్పటి నుంచే ప్రణాళిక ప్రకారం చదివి మంచి మార్కులు సాధించాలని తెలిపారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి జిల్లాకు ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. అంతకుముందు కలెక్టర్ ఈ.శ్రీధర్‌ను కలిసి కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.

జ్ఞానేశ్వర వాత్సల్య మందిర్‌లో..

నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా వేడుకల్లో భాగంగా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ కొల్లాపూర్ చౌరస్తాలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పక్కనే ఉన్న జ్ఞానేశ్వర వాత్సల్య మందిర్ అనాథాశ్రమ విద్యార్థుల మధ్య వేడుకలను జరుపుకున్నారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి విద్యార్థులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఎవరూ లేరన్న భావన పక్కన పెట్టి మంచి భవిష్యత్ వైపు అడుగులు వేయాలని, ఆ దిశగా చదువుపై ప్రత్యేక దృష్టి సారించాలని విద్యార్థులకు సూచించారు. బాగా చదివి ఉన్నత లక్ష్యంతో పైకి ఎదిగితే అందరి మధ్య గౌరవం లభిస్తుందని వివరించారు. చదువుతోనే సమాజ మార్పు వస్తుందని, విద్యార్థి దశలోనే ఆ లక్ష్యాన్ని ఎంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్పీ జోగుల చెన్నయ్య, సీఐ శ్రీనివాస్‌రెడ్డి, పోలీసులతోపాటు జ్ఞానానందస్వామి, టీఆర్ఎస్ నాయకులు దొడ్ల ఈశ్వర్‌రెడ్డి, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

లక్ష్మారెడ్డి సేవలు చిరస్మరణీయం



మాట్లాడుతున్న ఈర్ల నర్సింహ

పెద్దకొత్తపల్లి: రైతుల కోసం నిరంతరం పోరాటం చేసి రైతులకు రుణాలు ఇప్పించడంలో ముందున్న కామ్రేడ్ లక్ష్మారెడ్డి సేవలు చిరస్మరణీయమని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఈర్ల నర్సింహ అన్నారు. వెన్నచర్లలో స్వర్గీయ కామ్రేడ్ లక్ష్మారెడ్డి సంస్మరణ సభను సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దకొత్తపల్లి సింగిల్‌విండో చైర్మన్‌గా మూడుసార్లు పనిచేసిన లక్ష్మారెడ్డి రైతుల కష్టాలు తీర్చడంలో ముందుండేవాడని కొనియాడారు. మండలంలో సీపీఐ కోసం ఆయన నిరంతరం కృషి చేసేవారని గుర్తు చేసుకున్నారు. అనంతరం కూచకుళ్ల రాంచంద్రారెడ్డి, హైదరాబాద్‌కు చెందిన సాయిసుధ, ఎల్వీ ప్రసాద్ ఆస్పత్రుల ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. మొత్తం 360మందికి పరీక్షలు నిర్వహించగా... టీబీ, షుగర్, బీపీ వ్యాధిగ్రస్తులకు ఉచితంగా మందులు అందజేశారు. 50మంది వృద్ధులకు అద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు భాస్కర్, వెంకటయ్య, సీపీఐ నాయకులు రామకృష్ణ, బాల్‌నర్సింహా ఏసయ్య, శ్రీనివాసులు, సుదర్శన్‌రెడ్డి, భూపేష్‌రెడ్డి పాల్గొన్నారు.

నెత్తురోడిన రహదారులు

- వేర్వేరు ప్రమాదాల్లో నలుగురి దుర్మరణం
- నూతన సంవత్సర వేళ విషాదం నింపిన వేడుకలు
- ఉమ్మడి పాలమూరులో వేర్వేరు చోట్ల ఘటనలు

నూతన సంవత్సరం వేళ ఉమ్మడి పాలమూరు జిల్లాలోని రహదారులు రక్తమోడాయి.. ఆదివారం రాత్రి, సోమవారం ఉదయం వేర్వేరు చోట్ల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో నలుగురు దుర్మరణం పాలవగా.. పలువురు గాయపడ్డారు.. ఆయా సంఘటనలకు సంబంధించి వివరాలిలా..



భూత్పూర్ : విజయలక్ష్మి మృతదేహం



భూత్పూర్ : మహేష్‌రెడ్డి మృతదేహం

భూత్పూర్ (దేవరకద్ర): నూతన సంవత్సరంలో దైవదర్శనం కోసం వెళ్తూ ఒకరు మృతిచెందగా.. కొత్త సంవత్సరంలో సంబరాలు చేసుకుని తిరిగి ఇంటి వెళ్తుండగా మరొకరు మృత్యుఒడికి చేరారు. మండలంలోని వేర్వేరు చోట్ల జరిగిన ఆయా ప్రమాదాలకు సంబంధించి ఎస్ఐ శ్రీనివాస్ కథనం ప్రకారం.. భూత్పూర్ పంచాయతీ పరిధిలోని శేరిపల్లి(బి) వద్ద జాతీయ రహదారిపై బొలేరో వాహనంలో సిద్ధిపేటకు చెందిన విజయలక్ష్మి(29) కుటుంబ సభ్యులతో కలిసి మంత్రాలయం వెళ్తున్నారు. ఈ క్రమంలో జాతీయ రహదారిపై బొలేరో అదుపుతప్పి బోల్తాపడగా విజయలక్ష్మి అక్కడికక్కడే మృతిచెందగా మరో 16 మందికి స్వల్ప గాయాలయ్యాయి. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చెప్పారు.

డివైడర్‌ను ఢీకొని..

మహబూబ్‌నగర్‌కు చెందిన కాంట్రాక్టు వైద్యుడు కె.మహేష్‌రెడ్డి(29) కారులో వెళ్తుండగా భూత్పూర్ సమీపంలో జాతీయ రహదారిపై అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొని అక్కడికక్కడే మృతిచెందాడు. నూతన సంవత్సర వేడుకలు ముగించుకుని మిత్రులతో కలిసి జడ్చర్ల నుంచి మహబూబ్‌నగర్‌కు వెళ్తుండగా, భూత్పూర్ ఫ్లెఓవర్‌పై నుంచి మహబూబ్‌నగర్ వైపు యూ టర్న్ చేస్తుండగా అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొంది. దీంతో కారు బోల్తా పడగా మహేష్ రెడ్డి మృతిచెందగా, మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. మహేష్‌రెడ్డి ఖిల్లాఘనపురం పీహెచ్‌సీలో కాంట్రాక్టు వైద్యుడిగా పనిచేస్తున్నారు. ఈ మేరకు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రైతుల మృతితో విషాదం..



సిందం ముత్తయ్య (ఫైల్)

తాడూరు (నాగర్‌కర్నూల్): రోడ్డు ప్రమాదంలో మండలంలోని గుట్టలపల్లి, తెలకపల్లి మండలం తాళ్లపల్లికి చెందిన ఇరువురు వ్యక్తులు మృతిచెందిన సంఘటన ఆదివారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. బాధిత కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. గుట్టలపల్లి గ్రామానికి చెందిన సిందం ముత్తయ్య(45), తెలకపల్లి మండలం తాళ్లపల్లికి చెందిన పర్వతాలు(22) ఇద్దరూ తమకు ఉన్న పొలాల్లో కీరదోస సాగు చేస్తూ జీవనం గడిపేవారు. బొలేరో వాహనంలో కీరదోసను తీసుకుని హైదరాబాద్‌లో విక్రయించేందుకు వెళ్తుండగా ఆమనగల్లు మండలం కోనాపూర్ వద్ద ఎదురుగా వచ్చిన మరో బొలేరో వీరి వాహనాన్ని ఢీకొనడంతో ఇద్దరూ అక్కడికక్కడే మృతిచెందారు. సిందం ముత్తయ్యకు భార్య మాసమ్మతోపాటు ముగ్గురు ఆడపిల్లలు, ఓ కుమారుడు ఉన్నారు. తాళ్లపల్లికి చెందిన పర్వతాలుకు వివాహం కాలేదు. తమ పని తాము చేసుకుంటూ అందరితో కలుపుగోలుపుగా ఉండే వీరు ఒక్కసారిగా ప్రమాదానికి గురై మృతిచెందడంతో ఆయా గ్రామాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

బాలికపై అత్యాచారయత్నం



దహనమైన మౌలాలి ఇంటికొట్టం

మౌలాలి

పాన్‌గల్ (వనపర్తి): బాలికపై ఓ ప్రబుద్ధుడు అత్యాచారయత్నానికి ఒడిగట్టాడు. ఈ సంఘటన సోమవారం మండలంలోని దావాజిపల్లిలో సోమవారం వెలుగుచూసింది. స్థానిక ఎస్ఐ సునీల్‌కుమార్ కథనం మేరకు.. మానవపాడు మండలం బోరేల్లికి చెందిన ఎండీ మౌలాలి(58) పదేళ్లుగా దావాజిపల్లిలో కిరాణం, చికెన్ సెంటర్ నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. దుకాణం సమీపంలో నివాసం ఉంటున్న ఓ బాలిక(11) ఆదివారం సాయంత్రం తినుబండరాలను కొనుగోలుచేసేందుకు అక్కడికి వచ్చింది. మౌలాలి ఆమెపై ఇంట్లోకి తీసుకెళ్లి అఘాయిత్యానికి ఒడిగట్టేందుకు యత్నించాడు. బాలిక కేకలు వేయగా తల్లిదండ్రులు దుకాణంలోకి వెళ్లి రక్షించారు. బాధితుల ఫిర్యాదు మేరకు మౌలాలిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాలిక కుటుంబ సభ్యులు ఆవేశంతో మౌలాలి ఇంటి కొట్టాన్ని దహనం చేశారు. ఈ సంఘటనపై ఏఎస్పీ సురేందర్‌రెడ్డి గ్రామాన్ని సందర్శించి సంఘటన పూర్తి వివరాలు సేకరించారు.

ఎంపీటీసీ సభ్యుడిపై దాడి



గాయపడిన శంకర్

పెబ్బేరు (కొత్తకోట): మండల కేంద్రంలో ఎంపీటీసీ సభ్యుడు శివశంకర్‌పై ఆదివారం రాత్రి జరిగిన దాడి ఘటనలో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం.. స్థానిక సాయిరాం వైన్స్ దగ్గర ఆదివారం రాత్రి రామకృష్ణ, మహేష్ గొడవ పడుతుండటంతో సర్దిచెప్పేందుకు వెళ్లిన ఎంపీటీసీపై మహేష్, అతని అనుచరులు దాడికి పాల్పడటంతో తలకు తీవ్రగాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

చలిమంట కాచుకుంటూ బాలికకు గాయాలు

గద్వాల క్రైం: మండలంలోని అనంతపురం గ్రామానికి చెందిన వెంకటన్న కుమార్తె ఉరుకుందమ్మ(12), బంధువులు కలిసి ఇంటి ముందు చలి మంటలను కాచుకుంటున్నారు. అయితే ఒక్కసారిగా మంటలు ఎగిసిపడటంతో దగ్గరగ కూర్చున్న ఉరుకుందమ్మ దుస్తులకు మంటలు అంటుకున్నాయి. వెంటనే స్థానికులు మంటలు ఆర్పి గద్వాల ఆస్పత్రికి తరలించారు. వైద్యులు విద్యార్థినికి మెరుగైన వైద్యం అందిస్తున్నారు.

అంబేద్కర్ విగ్రహ ధ్వంసంపై ఆందోళన



సీఐ పార్థసారథికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మహబూబ్‌నగర్ రూరల్: మండలంలోని బోయపల్లిలో అంబేద్కర్ విగ్రహం వేలును గుర్తుతెలియని దుండగులు ఆదివారం రాత్రి ధ్వంసం చేశారు. ఈ విషయాన్ని గమనించిన తెలంగాణ మాలమహానాడు నాయకులు సోమవారం స్థానిక నవాబుపేట- మహబూబ్‌నగర్ ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి మాట్లాడుతూ దళిత, గిరిజన, మైనారిటీలకు రక్షణ కల్పించడంతోపాటు అంబేద్కర్ విగ్రహాలకు రక్షణ కల్పించడంలో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న రూరల్ పోలీసులు అక్కడికి చేరుకుని రాస్తారోకో చేస్తున్న వారితో చర్చలు జరిపారు. అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని సీఐ పార్థసారథి హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహులు, వెంకట్రాములు, చంద్రశేఖర్, మల్లేష్, నర్సింహులు, మున్నయ్య, వెంకట్రాములు, అబ్దుల్ హక్, షకీల్ తదితరులు పాల్గొన్నారు.

మందుబాబులు చిక్కారు!

- మహబూబ్‌నగర్‌లో డ్రంకెన్ డ్రైవ్‌లో 67మందిపై కేసులు
- నూతన సంవత్సర వేళ విస్తృతంగా తనిఖీలు



వాహనదారులను తనిఖీ చేస్తున్న పోలీసులు

మహబూబ్‌నగర్ క్రైం: కొత్త సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా మందుబాబులు రెచ్చిపోయారు. మోతాదుకు మించి మద్యం తాగిన వారిని బ్రీత్ అనలైజర్ ఇట్టే పట్టించింది. నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం రాత్రి 31 వేడుకలలో భాగంగా జిల్లాకేంద్రంలో మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిని పోలీసులు అధిక సంఖ్యలో అదుపులోకి తీసుకున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాకేంద్రంలో ఆరు చోట్ల ప్రత్యేక తనిఖీలు చేసి మందుబాబులను అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో 47 మంది వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుపడ్డారు. అలాగే పేట సబ్ డివిజన్ పరిధిలో 20 మంది మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుపడ్డారు. దీంతోపాటు అతివేగం, రాష్ డ్రైవింగ్, మైనర్‌లు నడుపుతున్న వాహనాలను కూడా అదుపులోకి తీసుకున్నారు. ప్రధానంగా ట్రాఫిక్ పోలీసులు ఎక్కువ మంది వాహనదారులను పట్టుకున్నారు. నాలుగు పోలీస్‌స్టేషన్ల పరిధిలో నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్‌లో ఎస్పీ బి.అనురాధ, అలాగే కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన తనిఖీలను అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, డీఎస్పీ భాస్కర్ పరిశీలించారు. వన్‌టౌన్ చౌరస్తా, న్యూటౌన్, మెట్టుగడ్డ దగ్గర పోలీసులు తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆదివారం అర్ధరాత్రి 12 గంటలకు కలెక్టరేట్ ఎదుట పోలీసులు కేకు కట్ చేసి ఒకరికొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

జోగుళాంబ గద్వాలలో 27 మంది..

గద్వాల క్రైం: నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని పోలీసులు నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్‌లో 27 మంది పట్టుబడ్డారు. గద్వాలలోని పాతబస్టాండ్, రాజీవ్‌మార్గ్, కృష్ణవేణి చౌక్, అంబేద్కర్ చౌక్, గాంధీచౌక్ తదితర ముఖ్య కూడళ్ల తదితర ప్రాంతాల్లో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టామని ట్రాఫిక్ ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. అయితే వేర్వేరు చోట్ల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో పది మంది వరకు గాయపడగా.. ఇందులో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.

మంగళవారం జనవరి | 2 | 2018 సాక్షి

రాష్ట్రస్థాయిలో విజేతగా నిలవాలి

- జిల్లా బాస్కెట్‌బాల్ సంఘం అధ్యక్షుడు జాకీర్ అడ్వకేట్
- ఖమ్మం తరలిన జిల్లా జట్లు

స్పోర్ట్స్



జిల్లా సీనియర్ బాస్కెట్‌బాల్ జట్లతో జాకీర్ అడ్వకేట్ తదితరులు

మహబూబ్‌నగర్ క్రీడలు: రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ టోర్నీలో జిల్లా జట్లు మెరుగైన ప్రతిభ కనబరిచి విజేతగా నిలవాలని జిల్లా బాస్కెట్‌బాల్ సంఘం అధ్యక్షుడు జాకీర్ అడ్వకేట్ అన్నారు. ఖమ్మం పట్టణంలో మంగళవారం నుంచి మూడు రోజులపాటు జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ బాస్కెట్‌బాల్ టోర్నీలో పాల్గొనే జిల్లా పురుష, మహిళా జట్లు సోమవారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా స్థానిక స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాకీర్ అడ్వకేట్ క్రీడాజట్లను అభినందించారు. బాస్కెట్‌బాల్‌లో ప్రావీణ్యం పెంచుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. నైపుణ్యంగల క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మీర్ అర్షద్‌అలీ, డీఎస్‌ఏ కోచ్ ఖలీల్, ఖాసిం, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సీనియర్ పురుషుల జట్టులో..

మహ్మద్ నయీం, రాంమనోహర్‌రెడ్డి, మహేశ్, ఎంఏ రాశెద్, మహ్మద్ జకీవుల్లా, సయీద్ అలీ, ఆంజనేయులు, మహ్మద్ యాసర్, పృథ్వీరాజ్, మధుకర్, అరవింద్, మహ్మద్ ఖాజాసల్మాన్ ఉన్నారు. మహిళా జట్టులో భావన, కె.జ్యోతి, అర్షిత, స్వర్ణలత, ప్రియాంక, సిరివల్లిక, సరస్వతి, తనూజ, రిశితారెడ్డి, రమ్య, హరినిరెడ్డి, భువనేశ్వరి తదితరులున్నారు.

శ్రీశైలం జలాశయంలోకి 8,178 క్యూసెక్కుల నీరు తరలింపు

దోమలపెంట (అచ్చంపేట): టీఎస్ జెన్‌కో పరిధిలోని శ్రీశైలం భూగర్భ విద్యుత్ కేంద్రంలో పంపు మోడ్ పద్ధతిలో ఆనకట్ట దిగువన సాగర్ జలాశయం నుంచి ఆనకట్ట ఎగువన శ్రీశైలం జలాశయంలోకి 24 గంటల వ్యవధిలో 8,178 క్యూసెక్కుల నీటిని తరలించారు. దీనికి 5.197 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగించారు. సోమవారం జలాశయంలో 869.8 అడుగుల వద్ద నీటి 140.6495 టీఎంసీల నీటినిల్వ ఉంది. జలాశయం ఎగువన పోతిరెడ్డిపాడు ద్వారా రాయలసీమకు 2 వేలు, మల్యాల ఎత్తిపోతల నుంచి హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్‌కు 2,701, రేగుమాన్‌గడ్డ నుంచి ఎంజీకేఎల్‌ఐకి 1,600 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.

గట్టులో భూ మాయ

ఏది అసలు.. ఏది నకిలీ!

- రికార్డుల్లో కొంత.. ఆన్‌లైన్‌లో రెండింతలు
- నకిలీ పట్టాలతో అక్రమాలు
- చిట్టా బయటకు తీస్తున్న రెవెన్యూ అధికారులు
- భూ ప్రక్షాళనతో వెలుగులోకి..!



గట్టు తహసీల్దార్ కార్యాలయం

గట్టు (గద్వాల): లడ్డు కావాలా.. నాయనా! ఇదిగో తీసుకో అన్నట్లుగా సర్కారు భూములకు నకిలీ పట్టాలను సృష్టించి.. దర్జాగా ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకుని.. వాటి సహాయంతో కొందరు ఏకంగా బ్యాంకుల్లో రుణాలు కూడా పొందినట్లు సమాచారం. రెవెన్యూ రికార్డుల్లో ఉన్నదాని కంటే అదనంగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న వ్యవహారం భూ ప్రక్షాళన గ్రామసభల ద్వారా వెలుగులోకి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూప్రక్షాళన గ్రామసభల ద్వారా రైతుల భూములను సరిచేసే కార్యక్రమాన్ని చేపట్టింది. ఆయా గ్రామాల్లోని సర్వే నంబర్ల వారిగా రైతులకు నోటీసులను అందించి, అభ్యంతరాలను స్వీకరించారు. ప్రస్తుతం రికార్డులను సరిచేసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ఇదే క్రమంలో రెవెర్యూ రికార్డుల్లో ఉన్న భూ విస్తీర్ణానికి, ఆన్‌లైన్‌లో ఉన్న భూ విస్తీర్ణానికి పొంతన లేకుండా ఉండడంతో అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఇంతకు ఏదీ అసలు.. ఏది నకిలీ అనే విషయాన్ని తేల్చుకోలేకపోతున్నారు. ఎవరికి ఇష్టం వచ్చినట్లుగా వారు ప్రభుత్వ భూములకు సంబంధించి నకిలీ పట్టాలను సృష్టించుకుని, వాటి సహాయంతో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారు. ఈ వ్యవహారం ఇటీవల నిర్వహించిన భూ ప్రక్షాళన గట్టు గ్రామ సభలో బయటపడింది.

రెండు సర్వే నంబర్లలో..

గట్టు పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూములకు సంబంధించిన సర్వే నంబర్ 37లో వాస్తవంగా 498.15 ఎకరాల భూమి మాత్రమే రికార్డు ప్రకారం ఉంది. అయితే ఇదే సర్వే నంబర్‌తో ఆన్‌లైన్‌లో మాత్రం ఏకంగా 1045.39 ఎకరాల వరకు నకిలీ పట్టాలను సృష్టించుకుని నమోదు చేసుకున్నారు. మరో ప్రభుత్వ భూమికి సంబంధించిన సర్వే నంబర్ 100లో రికార్డు ప్రకారంగా వాస్తవానికి 258.23 ఎకరాలు మాత్రమే ఉండగా ఆన్‌లైన్‌లో మాత్రం 460.24 ఎకరాలు నమోదు చేశారు. ఈ రెండు సర్వే నంబర్లు ప్రభుత్వ భూములు కావడం విశేషం. డిసెంబర్ 31న గట్టులో నిర్వహించిన భూ ప్రక్షాళన గ్రామసభను అధికారులు ముగించారు. రికార్డులకు, వాస్తవానికి ఎంతెంత తేడాలున్నాయనే దానిపై అధికారులు తేల్చే పనిలో పడ్డారు. నకిలీ పట్టాలు పొందిన వారిపై అధికారులు ఏ మేరకు చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

ముంపు భూముల్లో..

చాగదోన పంచాయతీ పరిధి చిన్నోనిపల్లె రిజర్వాయర్‌లో ముంపునకు గురైన 421 సర్వే నంబర్‌లో వాస్తవానికి రికార్డు ప్రకారంగా 288.10 ఉండగా ఆన్‌లైన్‌లో మాత్రం 515.33 ఎకరాలుగా నమోదు చేశారు. ఇలా మిట్టదొడ్డి శివారులోని ముచ్చోనిపల్లె రిజ ర్వాయర్‌లో ముంపునకు గురైన ప్రభుత్వ భూమిని సైతం రికార్డు కంటే అధికంగానే పేర్ల ను నమోదు చేసుకున్నట్లు సమాచారం. అయితే చాగదోన, మిట్టదొడ్డి శివారుల్లోని ప్రభుత్వ భూములు ముంపునకు గురవడంతో అధికారు లు వీటిని పక్కన పెట్టారు. ఇక మిగిలిన గ్రామా ల్లోని ప్రభుత్వ భూములకు సంబంధించి ఇప్పటికి దాకా ఎంత మందికి పట్టాలిచ్చారు. సాగు లో ఉన్న భూములు ఎంత అనే విషయాన్ని తేల్చేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.

రికార్డులు పరిశీలిస్తున్నాం..

రెవెన్యూ భూ ప్రక్షాళన ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తున్నాం. మండలంలో ప్రభుత్వ భూముల ఆన్‌లైన్‌లో రెట్టింపు విషయం మా దృష్టికి రాలేదు. పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

– సుందర్‌రాజు, తహసీల్దార్, గట్టు

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధంలేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు - సాక్షి, మేనేజర్

నేడు డీజీపీ రాక?

మహబూబ్‌నగర్ క్రైం: రాష్ట్ర డీజీపీ మహేందర్‌రెడ్డి మంగళవారం జిల్లాకు రానున్నట్లు సమాచారం. జిల్లాకేంద్రంలోని ఎస్పీ కార్యాలయానికి ఉదయం 11 గంటలకు వస్తున్నట్లు తెలుస్తోంది. కొత్తగా నిర్మాణం చేసిన ఎస్పీ కార్యాలయంతోపాటు జిల్లా శాఖకు సంబంధించిన పలు రకాల ఫైల్స్ ఇతర అంశాలను డీజీపీ పరిశీలించనున్నారు. ఈ మేరకు జిల్లా పోలీస్ శాఖ అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేసుకున్నట్లు సమాచారం. మొదట మహబూబ్‌నగర్ జిల్లాకు వచ్చి ఆ తర్వాత నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాలకు వెళ్తున్నట్లు తెలిసింది.

జాతీయ స్థాయి టీటీ పోటీలకు తరలిన క్రీడాకారులు



క్రీడాకారులతో హన్మంతుగౌడ్ తదితరులు

మహబూబ్‌నగర్ క్రీడలు : గుజరాత్‌లోని వడోదరలో మంగళవారం నుంచి జరిగే స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ అండర్-14, 17 జాతీయ టేబుల్ టెన్నిస్ పోటీల్లో పాల్గొనేందుకు క్రీడాకారులు సోమ వారం తరలివెళ్లారు. వీరిలో కొందరు జిల్లా కేంద్రం నుంచి బయలుదేరగా మరికొందరు సికింద్రాబాద్‌నుంచి వెళ్లారు. క్రీడాకారులను ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి హన్మంతుగౌడ్ అభినందించారు. జాతీయస్థాయి టీటీలో సత్తాచాటి పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ సెక్రటరీ వేణుగోపాల్, పీడీ జగన్‌మోహన్‌గౌడ్ పాల్గొన్నారు. అండర్-14 విభాగంలో కృష్ణ కార్తీక్, ప్రణవ్, కేశవన్, యశ్‌చంద్ర, సోమాని, భావిత, విదిత్‌జైన్, పూజ, జ్యోత్స్న, ఇషిత, అండర్-17లో అనూప్, విశాల్, వెంకటధనూష్, సాయినాథ్ రెడ్డి, యశ్‌జీపాల్, ఐశ్వర్య, ప్రియాంక, ప్రాచి, కీర్తన, బియుహోరా ఉన్నారు.

పీయూలో కొవ్వొత్తుల ప్రదర్శన



కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న విద్యార్థులు, నాయకులు

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: పాలమూరు యూనివర్సిటీలో బుధవారం నిర్వహించే మహనీయుల ఆశయ సదస్సును పురస్కరించుకుని సోమవారం వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సన్నహక కార్యక్రమంలో భాగంగా కొవ్వొతుల ప్రదర్శన నిర్వహించారు. యూనివర్సిటీ ప్రధాన గేటు వద్ద నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులతోపాటు యూనివర్సిటీ అధ్యాపకులు కుమారస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ దేశానికి ఎంతో సేవ చేసిన సావిత్రిబాయి పూలే, జ్యోతిబాపూలే, అంబేద్కర్‌ల సేవలను నేటితరం యువతకు వివరించేందుకు ఈ సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. సన్నాహక కార్యక్రమలో భాగంగా మంగళవారం పాలమూరు యూనివర్సిటీ నుంచి జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో బీఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బండి పృథ్వీరాజ్, పీయూ ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు ఆంజనేయులు, రాజ్‌కుమార్, నాయకులు శ్యాం, యాదయ్య, అనీల్, రాజేందర్ మమత, అనిత, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



హలో సాక్షి..

నాగర్‌కర్నూల్ : 9493080108,
రూరల్ : 9553955696
టౌన్ : 9505219990
విద్యావిభాగం : 9059215121, 9704575988,
నాగర్‌కర్నూల్ క్రైం : 8886289624
కందనూలు : 9705377191
తాడూరు : 9440069118
తెలకపల్లి : 9705347087
తిమ్మాజీపేట : 8500180506

రైతులపై చిత్తశుద్ధి ఏదీ?

- ఫసల్ బీమాపై అవగాహన లేమి
- ముగిసిన ప్రీమియం చెల్లింపు గడువు
- పెంచాలని రైతుల డిమాండ్

తాడూరు: రైతులపై ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి లేదనటానికి నిదర్శనం రబీ పంటల బీమా పథకాలే. కేంద్ర ప్రభుత్వం ఫసల్ బీమా పథకాన్ని పప్పుశనగ రైతులకు వర్తింపచేసింది. ఈ పథకం పట్ల రైతులకు అవగాహన కల్పించడంలో ప్రభుత్వం విఫలమవుతోంది. మండల వ్యాప్తంగా దాదాపు 630ఎకరాలలో వివిధ రకాల పప్పుశనగ పంటలతోపాటు మొక్కజొన్న, వరి పంటలను సాగుచేసుకున్నారు. ఈ పంటలకు బీమా ఉన్నా రైతులు ప్రీమియం చెల్లించలేని పరిస్థితి నెలకొంది. బీమా విధి విధానాలను ఖరారు చేస్తూ వ్యవసాయ శాఖకు ప్రభుత్వం ఇటీవలే సమాచారం అందించింది. దాని గడువు డిసెంబర్ 31గా నిర్ణయించింది. దీంతో రైతులు ప్రీమియం చెల్లించలేక అయోమయంలో పడ్డారు. కాస్తోకూస్తో రబీలో వేసుకున్న పంటకు నష్టం జరిగితే బీమా ఉంటుందనే ధీమాతో ఉన్న రైతులకు సంబంధిత అధికారుల అవగాహన లేమితో నిరాశకు గురయ్యారు.

పథకం అమలు ఇలా..

రబీలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన అమలుకు యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్‌కు అప్పగించారు. పంటల బీమా చేసేందుకు ఈ కంపెనీకి ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. ఎకరాకు వేరుశనగ, పప్పుశనగ పంటలకు రూ.350, వరికి రూ.435 ప్రీమియం చెల్లిస్తే సరిపోతుంది. తెగుళ్లు, ప్రకృతి వైపరీత్యాల బారినపడి పంటలు నష్టపోతే మండలాన్ని యూనిట్‌గా తీసుకుని బీమా కంపెనీ పరిహారం చెల్లిస్తుంది.

ఏపుగా పెరిగిన కంది పంట





వేరుశనగ పంట

గడువు పెంచాలి

ఫసల్ బీమా పథకం గూర్చి ఎలాంటి ప్రచారం లేదు. వర్షాలు లేక పంట ఎండుముఖం పట్టింది. విపరీత వర్షాల కారణంగా పంటలు తెగుళ్ల బారిన పడ్డాయి. ఈ ఏడాది కూడా నష్టపోయే ప్రమాదం ఉంది. ప్రీమియం చెల్లిస్తే అంతో ఇంతో తిరిగి వస్తుందని ఆశ. ఫసల్ బీమాపై అవగాహన కల్పించి గడువు పెంచాలి.



– చిన్నయ్య, రైతు, అల్లాపూర్

అవగాహన కల్పిస్తున్నాం

అర్హులైన రైతులు బ్యాంకులు లేదా మీసేవ కేంద్రాలలో ప్రీమియం ప్రకారం చెల్లించి దరఖాస్తు అందజేయాలి. ఎప్పటికప్పుడు రైతులకు బీమా గూర్చితెలియజేస్తున్నాం. సద్వినియోగం చేసుకోవాలి.

– కల్యాణి, ఏఈఓ

అసంపూర్తిగా డ్రెయినేజీ నిర్మాణం



తాడూరు: మండలంలోని పొల్మూర్‌లో ప్రధాన రోడ్డుకు అనుసరించి గ్రామ పంచాయతీ వద్ద కొత్తగా నిర్మించిన మురుగు కాలువ అసంపూర్తిగా వదిలేశారు. దీంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అసంపూర్తి మురుగు కాలువను పూర్తి చేసేందుకు నిధులు మంజూరు చేయాలి.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9493080108

న్యూస్ బాక్స్

భక్తిశ్రద్ధలతో భగీరథ మహర్షి పూజ

నాగర్‌కర్నూల్‌రూరల్: మండలంలోని తూడుకుర్తిలో నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా సగర (ఉప్పర) సంఘం ఆధ్వర్యంలో భగీరథ మహర్షి పూజా కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆవుల భాస్కర్‌బాబుసాగర్ పాల్గొని మాట్లాడారు. నాడు భగీరథ మహర్షి చేసిన త్యాగాల ఫలితం ప్రతిఒక్కరూ నెమరేసుకోవాలని, భగీరథుని ఆశీస్సులు మనకెప్పుడూ లభించాలని ఆశించారు. ప్రస్తుత పాలకులు సగరుల అభివృద్ధికోసం పాటుపడాలని, ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేసి రుణాలివ్వాలని డిమాండ్ చేశారు. సగరులను బీసీ–ఏ గ్రూపులోకి చేర్చి భూమిలేని సగరులకు ఐదెకరాల భూమిని ఇవ్వాలని, ఇల్లు లేని సగర కులస్తులకు డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణంలో అవకాశం కల్పించాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.



పూజలు చేస్తున్న భాస్కర్‌బాబు

తెలంగాణ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడిగా సాయిరెడ్డి

తిమ్మాజిపేట: తెలంగాణ ఉపాధ్యాయ సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడిగా సాయిరెడ్డిని నియమించినట్లు అసంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేణుగోపాలస్వామి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తిమ్మాజిపేట మండలంలోట్లోని తండాలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న సాయిరెడ్డిని జిల్లా అధ్యక్షుడిగా నియమించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషిచేస్తానని అయన తెలిపారు. మండలానికి చెందిన సాయిరెడ్డి జిల్లా అధ్యక్షుడిగా నియమితులు కావడంతో మండలంలోని ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.



సాయిరెడ్డి

జనవరిలో జనంలోకి 'టీ-మాస్'

తాడూరు: జనవరిలో జనంలోకి టీ–మాస్ ఫోరం వెళ్లేందుకు టీ–మాస్ ఫోరం కార్యకర్తలు సిద్ధం కావాలని జిల్లా కో–కన్వీనర్ గోపాస్ లక్ష్మణ్ పిలుపునిచ్చారు. సోమవారం తాడూరు మండల కేంద్రంలో జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ నెల 2నుంచి 22వరకు జిల్లావ్యాప్తంగా టీ–మాస్ కార్యకర్తలు గ్రామాలలో సమస్యలపై సర్వే నిర్వహించి వచ్చిన సమస్యలపై దశల వారీగా తహసీల్దార్ కార్యలయాల ఎదుట నిరవధిక దీక్షలు చేపట్టాలన్నారు. ఈ నెల 22న వేలాది మందితో కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టాలన్నారు. కార్యక్రమంలో టీ–మాస్ ఫోరం కార్యకర్తలు ఎ.కాశన్న, బీసీ సంఘం మండల అధ్యక్షుడు వెంకట్‌నారాయణ, కృష్ణయ్య, సురేష్, వెంకటేష్, రాజు, కె. కాశన్న తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఫోరం జిల్లా కో-కన్వీనర్ లక్ష్మణ్

రాజ్యాధికారం కోసం మాలల పోరాటం

తెలకపల్లి: రాజ్యాధికారం వైపు మాల మహానాడు పోరాటం కొనసాగిస్తుందని మాల మహానాడు సలహాదారుడు పరుశరాములు అన్నారు. ఆదివారం రాత్రి మండలంలోని కారువంగలో మాల మహానాడు కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేస్తే 59 ఉప కులాలకు నష్టం కలుగుతుందన్నారు. దళిత, బలహీన వర్గాలపై దాడులు జరుగుతున్నాయని, ప్రభుత్వాలు దళితుల పట్ల చిన్నచూపు చూస్తున్నాయని అన్నారు. దళితులపై దాడులు అరికట్టాలని, మాలలంతా ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని పిలుపునిచ్చారు. అనంతరం కారువంగ గ్రామ మాల మహానాడు కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చింత తిర్పతయ్య, ఉపాధ్యక్షుడిగా గాజుల తిర్పతయ్య, ప్రధాన కార్యదర్శిగా గాజుల శంకర్, కోశాధికారిగా మహేందర్, పరుశరాములు, లక్ష్మయ్య, గోపాస్ నిరంజన్, భాస్కర్, చింత లక్ష్మయ్య, చిన్నయ్య, కరుణాకర్ పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

నిర్మాణం వేగవంతం చేయాలి

తాడూరు: డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం పథకాన్ని త్వరగా అమలు చేయాలి. లబ్ధిదారులు ఇళ్లు లేక అవస్థలు ఎదుర్కొంటున్నారు. పనులు వేగవంతం అయ్యేలా చూడాలి.



– అనంతరాం, యాదిరెడ్డిపల్లి

ఇసుకకు అనుమతివ్వాలి

మండలంలో అభివృద్ధి పనులకు ఇసుక లేక ఇబ్బందులు పడుతున్నాం. మండలంలో పది గ్రామాలను అనుసరించి పారుతున్న దుందుబీ నదిలో ఇసుకకు అనుమతిస్తే మరుగుదొడ్లు,ఇళ్ల నిర్మాణాలు పూర్తవుతాయి.



– రాజు, గుట్టలపల్లి

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

వాతావరణం

ఉత్తర, వాయవ్య, తూర్పు రాష్ట్రాల్లో భారీ దట్టమైన పొగమంచు కురుసే అవకాశం ఉంది. ఈశాన్య రాష్ట్రాల్లో తేలికపాటి నుంచి మోస్తరుగా వర్షం పడుతుంది. అండమాన్, నికోబార్ దీవుల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. పంజాబ్, హరియాణా, తూర్పు రాజస్తాన్‌లలో ఈదురు గాలులు వీస్తాయి.

హైదరాబాద్/మహబూబ్‌నగర్ వాతావరణం

గరిష్టం కనిష్టం

31.8°/13.8°
31.3/17.6

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	20.2	05.7
కోల్‌కతా	24.6	15.3
బెంగళూరు	28.9	16.6
ముంబై	30.2	15.5
చెన్నై	30.2	22.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
అనంతపురం	34.0/18.6	వరంగల్	31.2/15.0
ఒంగోలు	33.1/22.0	మెదక్	30.8/11.8
నెల్లూరు	32.4/22.5	చిత్తూరు	30.4/19.4
కర్నూలు	32.1/20.1	తిరుపతి	30.4/19.4
గుంటూరు	31.8/13.8	ఏలూరు	29.7/22.1
ఖమ్మం	31.8/13.8	రాజమండ్రి	29.7/22.1
హైదరాబాద్	31.5/14.9	తాడేపల్లిగూడెం	29.7/22.1
రంగారెడ్డి	31.5/14.9	కాకినాడ	29.4/22.4
నిజామాబాద్	31.4/14.4	ఆదిలాబాద్	29.4/06.6
మహబూబ్‌నగర్	31.3/17.6	విశాఖపట్నం	29.0/22.6
కరీంనగర్	31.3/13.8	నల్లగొండ	28.8/14.0
విజయవాడ	31.2/20.4	శ్రీకాకుళం	27.5/18.8
కడప	31.2/17.0	విజయనగరం	27.5/18.8

బుల్లితెర


W

SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 గుడ్ మార్నింగ్
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 న్యూస్ ఫీచర్
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 న్యూస్ ఫీచర్
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్ ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.09.30 యువత
మ.12.00 లక్ష్మీకళ్యాణం
మ.03.00 స్వయంకృషి
సా.06.00 నిన్నే ప్రేమిస్తా
రా.09.00 కుబేరులు




మూవీస్ నౌ
ఉ.08.55 ఫైనల్ డెస్టినేషన్ 3
ఉ.10.45 ద అవెంజర్స్
మ.03.40 ఎంటర్ ద డ్రాగన్
సా.05.25 రాత్ ఆఫ్ ద టైటన్స్
రా.09.00 స్నేక్స్ ఆన్ ఏ ప్లేన్



హెచ్‌బీవో
ఉ.07.54 రాక్ ఆఫ్ ఏజెస్
ఉ.11.52 300
సా.04.08 కుంగ్‌ఫు పాండా 2
సా.05.46 వార్ డాగ్స్
రా.07.44 ద డిక్టేటర్



స్టార్ మూవీస్
ఉ.06.27 చైనీస్ జోడియాక్
ఉ.08.45 బేబీస్ డే ఔట్
సా.05.56 స్పైడర్ మ్యాన్ 3
రా.09.00 టామ్ యమ్ గూంగ్ 2
రా.11.11 ద డే ఆఫ్టర్ టుమారో



మా మూవీస్
ఉ.09.00 ఆహా
మ.12.00 పెళ్లిసందడి
మ.03.00 గౌరవం
సా.06.00 చూడాలనివుంది
రా.09.00 రంగం



జీ సినిమా
ఉ.04.45 మౌసమ్
ఉ.07.54 మస్తీ ఎక్స్‌ప్రెస్
మ.12.02 ఎన్‌కౌంటర్ శంకర్
మ.02.45 బర్సాత్
సా.05.43 వెల్కమ్

పంటలు.. చలికాలం జాగ్రత్తలు



ఈ వారం వ్యవసాయ సూచనలు



ప్రస్తుతం రబీ సీజన్‌లో విత్తిన శనగ పంటలో ఎక్కువగా ఎండుతెగులు, కాయతొలుచు పురుగు ఉధృతి గమనించడమైనది.

శనగ పచ్చపురుగు..

➡ ఈ పురుగు మొగ్గ పూత, పిందె దశలలో ఎక్కువగా ఆశిస్తుంది.

➡ తల్లి పురుగు లేత చిగుళ్లపై, పూల మొగ్గలపై, లేత పిందెలపై విడివిడిగా లేత పసుపురంగు గుడ్లను పెడుతుంది. నార పురుగులు మొగ్గల్ని గోకి తింటూ తర్వాత దశలో మొగ్గల్ని తొలచి కాయలోకి తలను చొప్పించి మిగిలిన శరీరాన్ని బయట ఉంచి లోపల గింజలను తిని డొల్ల చేస్తాయి. పురుగు తిన్న కాయకి గుండ్రటి రంధ్రాలు కనిపిస్తాయి.

➡ ఈ పురుగు నివారణకు ఎసిఫేట్ 1.5 గ్రాములు లేదా క్వినాల్‌ఫాస్ 2.0 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు ఇండాక్సికార్బ్ 1 మి.లీ. లేదా స్పైనోశాడ్ 0.3 మిల్లీలీటరు లేదా క్లోరాంట్రాని లిప్రోల్ 0.3 మిల్లీలీటరు లీటరు నీటికి పిచికారీ చేయడం ఉత్తమం.

ఎండు తెగులు..

➡ ఈ తెగులు భూమిలో ఉన్న శిలీంద్రం ద్వారా వ్యాపిస్తుంది. మొక్క అన్ని దశల్లోనూ వ్యాపించినా, కాయ దశలో ప్రభావం చూపుతుంది.

➡ తెగులు సోకిన మొక్కల ఆకులు వడలిపోయి, పసుపు రంగులోకి మారి రాలిపోతాయి. తెగులు వచ్చిన మొక్కలు అక్కడక్కడ గుంపులు గుంపులుగా చనిపోతాయి.

➡ ఈ తెగులు నివారణకు లీటరు నీటికి 3 గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్ మందును కలిపి మొక్కల మొదళ్లు తడిచే విధంగా తెగులు ఆశించిన మొక్కలు, దగ్గరలో ఉన్న మంచి మొక్కలకు కూడా పోయాలి.

మిరపలో పూత పురుగు..

ప్రస్తుతం పూత, పిందె దశలో ఉన్న మిరప పంటకు పూత పురుగు ఆశించి నష్టపరుస్తున్నట్లు సమాచారం. కాబట్టి ముందస్తుగానే దీనిని గమనించి నివారణ చర్యలు చేపట్టాలి.

➡ పూత, పూమొగ్గలపై గుడ్లు పొదగబడి, బయటకు వచ్చిన అతి చిన్న లార్వాలు పూలలోని అండాశయాన్ని తొలచి తినడం వలన అండాశయం తెల్లగా మారి ఉబ్బుతుంది. పూ మొగ్గలు విచ్చుకోక రాలిపోతాయి.

తీగజాతి కూరగాయలు..

పక్షికన్ను తెగులు : తీగజాతి కూరగాయలైన బీర, సొర, కాకర, పొట్ల పంటలలో పక్షికన్ను తెగులు ఆశించి నష్టపరిచే అవకాశం ఎక్కువగా ఉంది. కాబట్టి రైతులు ముందస్తుగానే దీనిని గమనించి తగిన నివారణ చర్యలు చేపట్టాలి.

– ఈ తెగులు ఆశించడం వలన ఆకులపై, కాయలపై గుండ్రని చిన్న మచ్చలు ఏర్పడి, ఆకులు ఎండి రాలిపోతాయి. ఈ తెగులు నివారణకు, తెగులును గమనించిన వెంటనే కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రాములు లేదా కార్బండిజం 1 గ్రాము లీటరు నీటికి కలిపి 10 రోజులకు ఒకసారి చొప్పున రెండుసార్లు పిచికారీ చేసుకోవాలి.

➡ పిందె దశలో కాయలు గిడసబారి గింజలు లేకుండా త్వరగా పండుబారి, కాయలు కొంకర్లు తిరిగి, పూత, కాత విపరీతంగా రాలిపోతుంది.

➡ దీని నివారణకు పూత దశలో 5 శాతం వేప గింజల కషాయం లేదా 5 మిల్లీలీటరు 1500 పీపీఎం) వేపనూనె లీటరు నీటికి కలిపి పిచికారీ చేస్తే ఫలితం ఉంటుంది.

➡ ఉధృతి ఎక్కువగా ఉంటే 1.25 మి.లీ. ట్రైజోఫాస్ పిచికారీ చేసి వారం రోజుల తర్వాత క్లోరిపైరిఫాస్ 2 మిల్లీలీటరు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

వరిలో యాజమాన్య పద్ధతులు..

ప్రస్తుతం ఎదుగుతున్న దశలో ఉన్న వరినారుమళ్లను చలి నుంచి సంరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

➡ చలి వలన నారు ఎదుగుదల లోపించడం సర్వసాధారణం. కాబట్టి చలి నుంచి కాపాడటానికి నారు మడులను పలుచని పాలిథీన్ పట్టాతో లేదా యూరియా బస్తాలతో కుట్టిన పట్టాను కర్రలతో లేదా ఇనుప ఊచలతో నారుమడి పై నుంచి రాత్రివేళలో కప్పి ఉంచి మరుసటి రోజు ఉదయాన్నే తీసివేసినట్లయితే వేడి వలన నారు త్వరగా 3–4 వారాలలో 3– 4 ఆకులు తొడిగి నాట్లు వేయడానికి అనుకూలం.

➡ నారుమడిలో సాయంత్రం వేళలో సమృద్ధిగా నీటిని పెట్టి మరుసటి రోజు ఉదయాన్నే చల్లని నీటిని తీసివేసి మరల కొత్త నీరు పెట్టినట్లయితే నారు ఎదుగుదల బాగుంటుంది.

➡ నారుమడిలో జింకు లోపం కనిపించిన వెంటనే జింకు సల్ఫేట్ 1.0–2.0 గ్రా. లీ. నీటికి చొప్పున కలిపి అవసరం మేరకు 1–2 సార్లు 5రోజుల వ్యవధిలో పిచికారీ చేయాలి.

➡ విత్తిన 15 రోజుల తర్వాత 2.5 కిలోల యూరియాను పైపాటుగా వేయాలి. ఈ యూరియాతోపాటు కార్బండిజం 25 శాతం, మ్యాంకోజెబ్ 50 శాతం కలిపిన మిశ్రమ శిలీంద్ర నాశనాన్ని 6.25 గ్రాములు పట్టించి విత్తుకొన్నట్లయితే నారు ధృడంగా పెరుగుతుంది.

➡ నారుమడిలో అగ్గి తెగులు ఆశించకుండా ముందస్తు చర్యగా ట్రైసైక్లోజోల్ 0.6 గ్రాములు లీటరు నీటికి కలిపి ఒకసారి పిచికారీ చేయాలి.

➡ రబీ పంటకాలంలో కాండం తొలుచు పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటుంది. కాబట్టి విత్తిన 15 రోజులకు 2–3 గుంటల నారుమడికి కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు 800 గ్రాములు వేసుకోవాలి.

➡ చలికి నారు ఎదగక ఆలస్యమైతే నారు పీకే వారం రోజుల ముందు మరొకసారి 800 గ్రాముల కార్బోఫ్యూరాన్ 3జీ గుళికలు వేయాలి.

- విస్తరణ సంచాలకులు,
ప్రొఫెసర్ జయశంకర్ తెగంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, హైదరాబాద్

తిరుమల సమాచారం

తిరుమలలో సోమవారం భక్తుల రద్దీ మోస్తారుగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 19 కంపార్ట్‌మెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–ఖాళీగా లేవు
రూ.50 గదులు	–ఖాళీగా లేవు
రూ.100 గదులు	–ఖాళీగా లేవు
రూ.500 గదులు	–ఖాళీగా లేవు

సేవలు..

సహస్ర దీపాలంకరణ	–ఖాళీగా లేవు
వసంతోత్సవం	–ఖాళీగా లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–ఖాళీగా లేవు

మంగళవారం ప్రత్యేక సేవ : అష్టదళపాదపద్మారాధన



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	169	198



భవిష్యం

మేషం: రహస్య విషయాలు తెలుసుకుంటారు. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఆర్థిక ప్రగతి. కొన్ని సమస్యలు తీరతాయి. వ్యాపారాలు విస్తరిస్తారు. ఉద్యోగులకు హోదాలు.

వృషభం: పనుల్లో స్వల్ప ఆటంకాలు. వృథా ఖర్చులు. కుటుంబసభ్యులతో మాట పట్టింపులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఒత్తిడులు.



మిథునం: ప్రముఖులతో పరిచయాలు. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ఆశ్చర్యకరమైన విషయాలు తెలుస్తాయి. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు చిక్కుల నుంచి విముక్తి.

కర్కాటకం: శ్రమాధిక్యం. పనుల్లో అవాంతరాలు. వ్యయప్రయాసలు. మిత్రులతో కలహాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ఊహించని మార్పులు.

సింహం: కుటుంబంలో శుభకార్యాలు. ఆర్థికాభివృద్ధి. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. విందువినోదాలు. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

కన్య: ఆర్థిక లావాదేవీలు సంతృప్తినిస్తాయి. ప్రముఖులతో పరిచయాలు. భూ వివాదాలు పరిష్కారం. సంఘంలో గౌరవం. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు కొత్త హోదాలు.

తుల: వ్యవహారాలలో అవాంతరాలు. వ్యయప్రయాసలు. బంధువులతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. వ్యాపారాలు, ఉద్యోగాలు నిరాశ కలిగించవచ్చు.

వృశ్చికం: అనుకోని ప్రయాణాలు. కొన్ని పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక పరిస్థితి అంతగా అనుకూలించదు. వ్యాపారాలలో లాభాలు సామాన్యమే. ఉద్యోగులకు పనిభారం.

ధనుస్సు: నూతన వ్యక్తులు పరిచయం. శుభవార్తలు అందుకుంటారు. ఆర్థికాభివృద్ధి. ముఖ్య నిర్ణయాలు. కార్యజయం. ఆహ్వానాలు, గ్రీటింగ్‌లు అందుతాయి. వ్యాపార, ఉద్యోగాలలో కొత్త ఆశలు.

మకరం: రుణ ఒత్తిడులు తొలగుతాయి. ఆప్తుల సలహాలు స్వీకరిస్తారు. భూములు, వాహనాలు కొంటారు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూల పరిస్థితి.

కుంభం: వ్యవహారాలు ముందుకు సాగవు. ఆర్థిక ఇబ్బందులు. మిత్రులు, కుటుంబ సభ్యులతో మాటపట్టింపులు. ఆధ్యాత్మిక చింతన. వ్యాపారాలు, ఉద్యోగాలలో మార్పులు.

మీనం: వ్యయప్రయాసలు. బంధు వర్గంతో తగాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. అనారోగ్యం. వృత్తి, వ్యాపారాలలో చికాకులు పెరుగుతాయి.

– సింహంభట్ల సుబ్బారావు

తప్పటడుగులు!



చీకటి తెరలను చీల్చుకుంటూ.. వెలుగుల సవ్వడిలో అడుగులు వేయాల్సిన కొందరు బాలికలు అడ్డదారులు తొక్కుతున్నారు. కల్మషం లేని పసి వయస్సులో కలుషితమైన జీవితల వైపు వెంపర్లాడుతున్నారు.. ప్రేమకు అర్థం తెలియని ప్రాయంలో దారి తప్పుకున్నారు. మాయమాటల ఆకర్షణలో భవిష్యత్‌ను అంధకారంలోకి నెట్టుకుంటున్నారు. కౌమారదశలోనే హద్దులు దాటి.. కన్నవారికి కడుపుకోత మిగుల్చుతున్నారు. ఈ క్రమంలో ఎక్కువగా మిస్సింగ్ కేసులు నమోదవుతున్నాయి..

- కౌమారదశలో పెడదోవపడుతున్న బాలికలు
- వెకిలిచేష్టలతో చేజారిపోతున్న జీవితాలు
- దిక్కుతోచని స్థితిలో కుటుంబసభ్యులు
- తలడిల్లుతున్న బాధిత తల్లిదండ్రులు
- పెరుగుతున్న మైనర్ల మిస్సింగ్ కేసులు

గద్వాల క్రైం: యుక్త వయస్సులోనే బాల, బాలికలు తప్పటడుగులు వేస్తున్నారు. తరచూ సోషల్ మీడియా, సినిమా, ఇంటర్‌నెట్‌లో వస్తున్న పలు అసభ్యకరమైన దృశ్యాలపై ఆసక్తి పెంచుకుంటున్నారు. ఇలాంటి వాటికి దూరంగా ఉండాల్సిన తరుణంలో ఎదుగుతున్న యవ్వన వయస్సులో పలు మాధ్యమిక కార్యక్రమాలు చూడడంలో వారిలో తెలియని అసభ్యకరమైన విషయాలను తెలుసుకునేందుకు ఆరాటపడుతున్నారు. ఇక తల్లిదండ్రుల అతిగారాబం, పర్యవేక్షణ లేకపోవడం, నిరక్షరాస్యత వంటి సమస్యలతో వారు క్రమంగా చెడు అలవాట్లకు బానిసలవుతున్నారు. రోడ్డుపై ఎవరో చూసి నవ్వాడనో.. అందంగా ఉన్నాడనో.. తనకు బాగా తెలిసిన వాడని మాటల మాయలో లొంగిపోతున్నారు. స్మార్ట్‌ఫోన్ల వినియోగంతో బాలికలు తెలిసీ తెలియని సైట్లలో అసభ్యకరమైన వాటిని చూడడం వారి ఆలోచనలో మార్పులు తీసుకువస్తున్నాయి.

మారుతున్న పరిస్థితులు..

ప్రస్తుత పరిస్థితుల్లో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నమైపోయింది. తల్లిదండ్రులు ఇద్దరు ఉద్యోగాలు చేయడం, లేదా కూలీ పనులకు వెళ్లడం.. చదువుల పేరుతో పిల్లలను పట్టణ ప్రాంతాల్లో హాస్టళ్లు, రూముల్లో ఉంచుతున్నారు. దీంతో వీరిపై పెద్దవారి అజమాయిషీ లేకపోవడంతో ఏం చేసినా ఎవరు అడిగే వారు లేరనే ధోరణితో ముందుకు సాగుతున్నారు. దీంతో వారు స్మార్ట్ ఫోన్లలో లీనమైపోయి క్రమంగా వాటికి బానిసలై పోతున్నారు. కొందరు చెడు స్నేహితులతో కలిసి మద్యం సైతం తాగేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ క్రమంలో తమ భవిత్యం ఏమిటో తెలియక పిల్లలు పలు తప్పటడుగులు వేస్తున్నారు. ఇక కుటుంబ సభ్యులు నేడు అనేక సమస్యలతో సతమతమవుతూ దిక్కుతోచ్చని స్థితిలో ఉన్నారు.

జోగుళాంబ జిల్లాలో ఇలా..

జోగుళాంబ గద్వాల జిల్లాకేంద్రంతోపాటు అయిజ, ఇటిక్యాల, మానవపాడు, అలంపూర్, గట్టు, కేటీదొడ్డి, శాంతినగర్ మండలాల్లో బాలికలు తప్పిపోయారన్న కేసులు ఎక్కువగా వస్తున్నాయి. జిల్లాలోని 14 పోలీస్‌స్టేషన్లలో 2006 నుంచి 2017 వరకు 192 మంది మైనర్ మిస్సింగ్ కేసులు నమోదయ్యాయి. ఇందులో 158 కేసులు పోలీసులు చేధించగా.. ఛేదించనివి 34 ఉన్నాయి.

– 2017 ఏప్రిల్‌లో కేటీదొడ్డి మండలానికి చెందిన ఓ బాలిక(16) వ్యవసాయ కూలీ పనులు చేస్తుంటుంది. ఈమెను ఇదే మండలానికి ఓ యువకుడు ప్రేమ పేరు పేరుతో దగ్గరై చివరికి ఇంటినుంచి పారిపోయారు.

- 2017 నవంబర్‌లో గద్వాలకు చెందిన ఓ విద్యార్థిని పదో తరగతి చదువుతుంది. ఈ క్రమంలో ఓ యువకుడు ఆమెతో స్నేహం పెంచుకున్నాడు. విద్యార్థిని తల్లిదండ్రులకు తెలియడంతో ఇద్దరూ కలిసి ఇంటి నుంచి వెళ్లిపోయారు.
- 2017 అక్టోబర్‌లో మల్దకల్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఓ బాలిక వ్యవసాయ కూలీగా పనులు చేస్తుండేది. అయితే కర్నూలు జిల్లా నందికొట్కూరు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఉపాధి నిమిత్తం సీడ్ పత్తి కూలీగా వచ్చి అదే గ్రామంలో ఉంటున్నాడు. ఈ క్రమంలో బాలిక ఆకర్షణకు లోనై అతడితో కలిసి వెళ్లిపోయింది.

అంతా అయిపోయాక..

అందరి ముందు తిరుగుతూ ఉన్న తమ కుమార్తె చివరికి తప్పిపోయిందని తెలియడంతో తల్లిదండ్రులు గుండెలు బాదుకుంటున్నారు. ఇరుగు పొరుగు వారి వద్ద వెతకడం, చివరికి పోలీసులను ఆశ్రయించడం పరిపాటిగా మారుతుంది. ఇక పోలీసులు తమదైన శైలిలో విచారణ చేయగా ప్రేమించిన వ్యక్తితో వెళ్లిందని తేటతెల్లమవుతుంది. జరిగిన పొరపాటును సరిదిద్దుకోలేక.. పిల్లలను పెంచాల్సిన క్రమంలో పట్టించుకోక, అక్షరాస్యతపై దృష్టిసారించక తమ పిల్లల బంగారు భవిష్యత్‌ను మొగ్గలోనే తుంచేసేందుకు ఒకింత కారణమవుతున్నారు.

అవగాహన లేకపోవడమే..



తల్లిదండ్రులకు తీరిక లేకపోవడం, కొందరికి అక్షరజ్ఞానం లేకపోవడంతో తమ పిల్లలకు భవిష్యత్‌పై అవగాహన కల్పించలేకపోతున్నారు. వారిని ఏమాత్రం పట్టించుకోకుండా తమ పనుల్లో తాము మునిగిపోతున్నారు. ఈ క్రమంలో తమకు తోచిన విధంగా వ్యవహరిస్తూ.. ఆకర్షణకు లోనై తమ జీవితాలను అంధకారం చేసుకుంటున్నారు. అయితే పోలీస్ శాఖాపరంగా బాలికలను అపహరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నాం. బాలికలను బాలసదన్‌లో చేర్పించి వారికి విద్యావకాశలు కల్పిస్తున్నాం. అలాగే తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి పిల్లలను సన్మార్గంలో నడిపించాల్సిందిగా సూచిస్తున్నాం. ఎంతైనా తల్లిదండ్రులు, పిల్లలకు అవగాహన వస్తేనే వీటిని పూర్తిస్థాయిలో అదుపుచేయగలం.

– విజయ్‌కుమార్, ఎస్పీ, జోగుళాంబ గద్వాల

మోసగించిన కేసులో వ్యక్తికి రిమాండ్

పాన్‌గల్ (వనపర్తి): బాలికను మోసగించి తన వెంట తీసుకువెళ్లిన కేసులో సోమవారం శాంతయ్య అనే వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ సునీల్‌కుమార్ తెలిపారు. ఎస్‌ఐ కథనం ప్రకారం.. కోడేరు మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక(16) పాన్‌గల్ మండలంలోని ఓ గ్రామంలో ఉంటున్న తన సోదరి ఇంటికి గత డిసెంబర్‌లో వచ్చింది. బాలిక అదే నెల 30న అదృశ్యమైనట్లు కేసు నమోదు చేశారు. కేసు విచారణలో కోడేరు మండలం పస్పుల గ్రామానికి చెందిన శాంతయ్య(42) వెంట బాలిక వెళ్లినట్లు తేలింది. అయితే గతంలో శాంతయ్యకు ఉన్న బొగ్గుల బట్టిలో బాలిక పనిచేసే క్రమంలో మాయమాటలు చెప్పి శారీరక సంబంధం పెట్టుకున్నాడు. ఇదే క్రమంలో బాలికను శాంతయ్య తీసుకువెళ్లాడు. బాలిక సోదరి ఫిర్యాదు మేరకు శాంతయ్యను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలి



జీడీఎస్ ఉద్యోగుల క్యాలెండర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

తెలకపల్లి (నాగర్‌కర్నూల్): గ్రామీణ తపాల శాఖలో పనిచేస్తున్న జీడీఎస్ సిబ్బందిని రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని అఖిల భారత తపాల ఉద్యోగుల సంఘం ఆలిండియా కార్యదర్శి మహదేవయ్య అన్నారు. సోమవారం స్థానిక శివగంగ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన జీడీఎస్‌యూ గ్రామీణ తపాల ఉద్యోగుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తపాల శాఖలో గ్రామీణ ఉద్యోగులుగా పనిచేస్తున్న జీడీఎస్‌లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, పనికి తగ్గ వేతనాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశంలో తపాల ఉద్యోగులు పెద్ద ఎత్తున పనిచేస్తున్నా వేతనాలు లేక దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నారన్నారు. ఏడో వేతన సంఘం 2014లో కాంగ్రెస్ హయాంలో ఏర్పడిందని, మోడీ ప్రభుత్వం దాన్ని అమలు చేయకుండా దాటవేస్తుందన్నారు. 2015లో 11 రోజులు దేశవ్యాప్త సమ్మె చేస్తే ప్రత్యేకంగా నియమించిన కమిటీ స్పందించి ఇప్పటి వరకు సమస్యను పరిష్కరించలేదన్నారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కంప్యూటర్, లాప్‌టాప్, ప్రింటర్ ఇచ్చి పనులు చేయించాలన్నారు. అనంతరం 2018 తపాల ఉద్యోగుల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో హరినాథరావు, ఆంజనేయులు, జయరాజు, దామోదర్‌రెడ్డి, వనపర్తి జిల్లా జీడీఎస్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

'లోపభూయిష్టంగా తిరుపతిరెడ్డి కమిటీ సిఫార్సులు'

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: ప్రభుత్వానికి తిరుపతిరెడ్డి కమిటీ సమర్పించిన నివేదిక పూర్తిగా లోప భూయిష్టంగా ఉందని, వెంటనే దానిని ఉపసంహరించుకోవాలని తెలంగాణ స్టేట్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు జేవీల్ విన్సెంట్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సిఫార్సుల ఆధారంగా ప్రతి సంవత్సరం ప్రైవేటు పాఠశాలలు పదిశాతం ఫీజులు పెంచుకునేందుకు అనుమతి ఇవ్వాలనుకోవడం పేద విద్యార్థులకు విద్యను దూరం చేయడమేనన్నారు. ఈ నిర్ణయంతో మధ్య తరగతి తల్లిదండ్రులు ఆర్థికంగా చితికిపోయే ప్రమాదం ఉందన్నారు. అంతేకాకుండా ఒకటో తరగతిలో చేరిన విద్యార్థి ఫీజు పదో తరగతికి వచ్చే వరకు దాదాపు 800 రెట్లు పెరుగుతుందని, తక్షణమే ఈ సిఫార్సులను వెనక్కి తీసుకోవాలన్నారు. ఈ విషయమై తమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సతీష్, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి బీఎస్‌ఎన్‌ఎల్ ఉచిత సిమ్ మెగామేళా

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా టెలికాం జనరల్ మేనేజర్ కార్యాలయ పరిధిలోని గద్వాల, నాగర్‌కర్నూల్, వనపర్తి, మహబూబ్‌నగర్ జిల్లాల వినియోగదారుల సౌకర్యం కోసం మంగళవారం నుంచి ఈ నెల 6 వరకు బీఎస్‌ఎన్‌ఎల్ ఉచిత సిమ్ మెగామేళా నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ ప్రిన్సిపాల్ జనరల్ మేనేజర్ దుర్గాప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 40 కేంద్రాల్లో ఏర్పాటయ్యే ఈ మెగా మేళాలో సిమ్‌లు లభ్యం అవుతాయన్నారు. ఎలాంటి డాక్యుమెంట్లు లేకుండా ఆధార్‌కార్డు నంబర్‌తో ఉచిత సిమ్‌లు పొందవచ్చన్నారు. ఉమ్మడి జిల్లాకు చెందిన వినియోగదారులు ఈ ఉచిత సిమ్ మేళాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. బీఎస్‌ఎన్‌ఎల్ మొబైల్ వినియోగదారులు తన నంబర్‌ను ఆధార్‌కార్డుతో అనుసంధానం చేసుకోవాలని సూచించారు.

ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎడ్మ కిష్టారెడ్డి


కల్వకుర్తి రూరల్: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం ముఖ్యమంత్రి కేసీఆర్ 24గంటల విద్యుత్‌ను అందిస్తూ అమలు చేయడాన్ని స్వాగతిస్తున్నామని మాజీ ఎమ్మెల్యే ఎడ్మ కిష్టారెడ్డి పేర్కొన్నారు. సోమవారం కల్వకుర్తిలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో 24గంటల కరెంట్‌ను ఇవ్వడం చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. అత్యధిక కరెంట్ మోటార్లు ఉన్న నియోజకవర్గం కల్వకుర్తి అని.. 24 గంటల కరెంట్‌తో పూర్వపు తాలూకా రైతుల కష్టాలు తీరుతాయన్నారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆరు నూతన సబ్‌స్టేషన్లు మంజూరయ్యాన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా వల్ల రైతులతో పాటు కార్మికులకు పారిశ్రామిక వర్గాలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. పరిశ్రమల ఏర్పాటుతో నిరుద్యోగులకు ఉపాధి అవకాశం లభిస్తుందన్నారు. గతంలో విద్యుత్ కోసం ఆందోళనలు, ధర్నాలు, హైదరాబాద్ వరకు పాదయాత్రలు చేసిన చరిత్ర కల్వకుర్తి రైతాంగానికి ఉందని చెప్పారు. విద్యుత్ అధికారులు సరఫరాలో లాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ప్రభుత్వం, సీఎం నమ్మకాన్ని వమ్ము చేయొద్దని కోరారు. కరెంట్‌తో పాటు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కేఎల్‌ఐ కాల్వల నీరు నియోజర్గంలో చెప్పిన ప్రకారం రైతులకు అందిస్తే రైతులు సుఖశాంతులతో జీవనం సాగిస్తారని మాజీ ఎమ్మెల్యే అన్నారు. సమావేశంలో నగర పంచాయతీ వైస్ చైర్మన్ షాహెద్, మాజీ ఎంపీపీ మాధవయ్య, మిడ్జిల్ మాజీ జెడ్పీటీసీ భీమయ్యగౌడ్, యాదగిరి రెడ్డి, ఆనంద్‌గౌడ్, సైదులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

- కాళ్లకు చక్రాలతో పట్టణ రోడ్లపై హల్‌చల్
- తారు, సీసీ రోడ్డయినా దూసుకెళ్లడమే..
- శిక్షణ ఇస్తే రాటుదేలే అవకాశం
- దాతలు స్పందించాలని కోరుతున్న తల్లిదండ్రులు



కాళ్లకు చక్రాల బూట్లతో స్కేటింగ్ చేస్తున్న అబ్దుల్ రహీం

స్కేటింగ్ బుడతడు



స్కేటింగ్ చేస్తున్న అబ్దుల్ రహీం

గద్వాల అర్బన్: సహజంగా చిన్న పిల్లలు రోడ్లపై వెళ్లాలంటే భయపడుతుంటారు. అలాంటిది జిల్లా కేంద్రంలో ఓ బుడతడు కాళ్లకు చక్రాలతో రోడ్లపై దూసుకెళ్తాడు. భారీ వాహనాలు, బస్సులు, ద్విచక్ర వాహనాలు ఏవైనా సరై డోంట్ కేర్ అంటాడు. స్కేటింగ్ అంటే గుంతలు లేని తారురోడ్డుపై చేస్తారు. కానీ ఈ చిచ్చరపిడుగు తారు, సీసీ రోడ్డు, మట్టిరోడ్డు ఏదైనా సరే చక్రాల కాళ్లతో పరిగెత్తడమే తెలుసు. స్కూల్ వెళ్లేటప్పుడు తప్పా.. మిగతా సమయాల్లో చక్రాల కాళ్లతోనే దర్శనిమిస్తాడు. ఆ బుడతడే జిల్లాకేంద్రం గంజిపేటలోని అబ్దుల్‌రహీం.

ఐదేళ్లుగా స్కేటింగ్

గంజిపేటలో నివాసం ఉంటున్న ఖాజామొహిద్దీనన్ ఉపాధి నిమిత్తం దుబాయ్ వెళ్లాడు. ఐదేళ్ల కిత్రం దూబాయి నుంచి వస్తూ మూడేళ్ల కుమారుడు అబ్దుల్ రహీంకు స్కేటింగ్ బూట్లు తెచ్చాడు. శిక్షణతోపాటు పట్టుదల ఉంటేనే స్కేటింగ్ సాధ్యమవుతుంది. అలాంటిది ఈ బుతడు మూడేళ్లకే ఎవరి సాయం లేకుండా స్కేటింగ్‌పై పట్టు సాధించాడు. అప్పటి నుంచి బయటకు వెళ్లాలంటే కాళ్లకు చక్రాలు లేకుండా వెళ్లేవాడు కాదు. తల్లిదండ్రులు రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయని హెచ్చరించినా లెక్కచేయలేదు. ప్రస్తుతం స్థానిక ఓ ప్రైవేటు పాఠశాలలో 4వ తరగతి చదవుతున్నాడు. తల్లిదండ్రులు కిరాణం, ఇతర వస్తావులు తేవాలని చెబితేచాలు చక్రాల బూట్లతో రోడ్డుపై రయ్‌మంటూ దూసుకెళ్తున్నాడు. బాలుడు రోడ్డుపైకి వచ్చాడంటే జనాలు అన్ని పనులు వదిలేసి చూస్తున్నారు. వేగంపై కంట్రోలు ఉంటే ఈ స్కేటింగ్ సాధ్యమవుతుందని, శిక్షణ ఇస్తే రాటుదేలుతాడని పలువురు అంటున్నారు.

శిక్షణ ఇప్పిస్తాం

ఊహ తెలిసినప్పటి నుంచి స్కేటింగ్ బూట్లతోనే తిరుగుతున్నాడు. ప్రారంభంలో దెబ్బలు తగిలాయి. ఎన్నిమార్లు చెప్పినా పట్టువదలకుండా నేర్చుకున్నాడు. ఇప్పుడిప్పుడే నా కుమారుడి ఆసక్తిని గమనించాం. శిక్షణ ఇప్పిస్తే రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనపర్చడం ఖాయం. ఆర్థిక ఇబ్బందులతోనే శిక్షణ ఇప్పించలేకపోతున్నాం. దాతలు సహకరిస్తే త్వరలోనే శిక్షణ ఇప్పిస్తాం.

– ఖాజామొహిద్దీన్, రహీం తండ్రి

స్కేటింగ్ అంటే ప్రాణం

నాకు చిన్నప్పటి నుంచి చక్రాల బూట్లతో తిరగడమంటే ప్రాణం. అవిలేకుండా బయటకు వెళ్లలేను. స్కూల్‌కు వెళ్లితే మాత్రం సాధారణ బూట్లతో వెళ్తాను. ఎవరైనా శిక్షణ ఇస్తే ఇంకా నేర్చుకుంటా.

– అబ్దుల్ రహీం,



- చిత్రకళాకారుడిగా కలెక్టరేట్ ఉద్యోగికి పలు అవార్డులు
- ఆధునిక యుగంలోనూ కుంచె చిత్రాలకు ఆదరణ
- కనువిందైన చిత్రాలు గీస్తున్న సీసీ శివకుమార్

భళా...

వనపర్తి: కంప్యూటర్ యుగంలోనూ.. కళలకు పూర్వం నుంచి ఉన్న ప్రాధాన్యత ఏమాత్రం తగ్గలేదు. కళాకారుడి ఆలోచనకు రూపాన్నిస్తూ.. అతని కుంచె నుంచి జాలువారిన రంగుల చిత్రాలకు నేటికీ కళా హృదయాలు దాసోహం అంటున్నారు. వనపర్తి కలెక్టరేట్‌లో సీసీగా పని చేస్తున్న శివకుమార్ ఉద్యోగ బాధ్యతలతోపాటు ఖాళీ సమయాల్లో కనువిందైన చిత్రాలను గీసి పలు అవార్డులు అందుకున్నారు. జిల్లాకు వచ్చే వీఐపీలలో పలువురికి తాను వేసిన చిత్రాలను జ్ఞాపకార్థం అందజేస్తారు. 2017 జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకుని సొంత జిల్లా నాగర్‌కర్నూల్‌లో మంత్రి జూపల్లి చేతుల మీదుగా ఉత్తమ చిత్రకారుడిగా అవార్డు అందుకున్నారు.

పాఠశాల దశ నుంచే మక్కువ..

కొల్లాపూర్ పట్టణంలో ఓనమాలు నేర్చుకున్న గడ్డం శివకుమార్ పాఠశాల దశ నుంచే చిత్రకళపై మక్కువ పెంచుకున్నాడు. ఐదో తరగతి నుంచి పామూరు జిల్లా కేంద్రంలో చదివాడు. మాడల్ బేసిక్ స్కూల్‌లో డ్రాయింగ్ టీచర్‌గా పనిచేస్తున్న జెట్టి వెంకటస్వామి వేసే చిత్రాలను చూసి ఆకర్షితుడై ఆయనతో ఓనమాలు నేర్చుకున్నాడు. 2000 సంవత్సరం నుంచి తనదైనశైలిలో చిత్రాలు గీయడ ప్రారంభించారు. ఇప్పటి వరకు సుమారు 400 చిత్రాలకుపైగా గీశారు. మెసేజ్ ఓరియంటెడ్ చిత్రాలను గీయడం అతని అభిరుచి. ఉద్యోగంలో చేరక ముందు వేసిన తల్లీబిడ్డలకు సంబంధించిన చిత్రం తనకు ఎంతగానో పేరు తెచ్చిపెట్టిందని తెలిపారు.





మంత్రి జూపల్లి ...

జాతీయ ఉత్తమ కళాకారుల ...

ఉద్యోగ బాధ్యతలు ఉన్నా.. రాత్రి ...
సేపైనా కుంచె చేతిలో ఆడాల్సిందే.. లేక...
గానే.. భవిష్యత్తులో మాస్టర్ ఆఫ్ ఫైన్ ...
చిత్రకళాకారులతో సమానంగా చిత్రాల...
వరకే ఈ కోర్సులో సీటు సంపాదించా. ...
ణం, ఉద్యోగ బాధ్యతల కారణంగా చే...
త్తులో తప్పక చేస్తా. అనుకున్నది సాధి...
ళాకారుడిగా గుర్తింపు తెచ్చుకుంటా.

బహుమతులు, ప్రసంశల...

పదో తరగతి చదువుతున్న ...
యంలో అప్పటి మహబూబ్‌నగర్ క...
సూదన్‌రావు ఐఏఎస్ ప్రథమ బహుమ...
హయాంలో పోలీసులు అమరవీరు...
సందర్భంగా ఏర్పాటు చేసిన చిత్రకళా పోటీ...
తి, పులివీరన్నతో కలెక్టర్ శ్రీదేవితో ప్రసంశలు...
రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ...
ఉత్తమ చిత్రకళాకారుడిగా అవార్డు, మాజీ ...
మహంతితో ప్రసంశలు అందుకున్నారు. 2...
లోయర్, హైయ్యర్‌లో మహబూబ్‌నగర్ జిల్లా...

మరికల్: ''రేక్కాడితే కాని డొక్కాడని కుటుంబం.. తల్లి దండ్రులు దినసరి కూలీలు.. తనకోసం తన తల్లిదండ్రులు పడుతున్న కష్టాలను కళ్లారా చూడలేకపోయింది. ఏదో రంగంలో రాణించాలనుకుంది. క్రీడారంగం ఎంచుకుంది. పట్టుదలతో సాఫ్ట్‌బాల్ రాణించి అంచెలంచెలుగా ఎదుగుతూ పలు రికార్డులు సొంతం చేసుకుంది. తల్లిదండ్రులు, అధ్యాపకులు గర్వపడేలా చేసింది. ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైంది మరికల్‌కు చెందిన ఓ కూలీబిడ్డ.''

చిన్ననాటి నుంచే ఆసక్తి

మరికల్‌కు చెందిన లక్ష్మి, చంద్రయ్య దపతులకు కుతూరు, కుమారుడు ఉన్నారు. వీరిది చిన్ననాటి నుంచే నిరుపేద కుటుంబం. ఇంటి నిర్మాణానికి చేసిన అప్పులు తీర్చడానికి రెండు ఎకరాల భూమిని అమ్మేశారు. కూలీ పనులు చేస్తూ పిల్లలను చదివిస్తున్నారు. పెద్ద కుతూరైన మనీషకు చిన్ననాటి నుంచే చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి. బాలికల ఉన్నత పాఠశాలో చదువుతున్న సమయంలో పీటీ ఉపాధ్యాయురాలు సుగుణ స్ఫూర్తితో సాఫ్ట్‌బాల్ పోటీల్లో మేళకువలు నేర్చుకొని మండల, డివిజన్, జిల్లా స్థాయిలో రాణిస్తూ పలు రికార్డులను సొంతం చేసుకుంది. ఈ దశలో మనీష సాఫ్ట్‌బాల్ క్రీడపై చూపుతున్న మక్కువను గమనించిన జిల్లా క్రీడా అధికారులు జిల్లా కెప్టెన్‌గా ఎంపిక చేశారు. రాష్ట్రస్థాయి పోటీలో కనబర్చిన ప్రతిభను ఆ విద్యార్థినిని జాతీయ స్థాయికి ఎంపిక చేసేలా చేసింది.

మనీష సాధించిన విజయాలు

2013 నుంచి 2017 వరకు వరుసగా జరిగిన జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొన్న మనీషా పట్టుదలతో రాణించి మొదటి బహుమతులను కైవసం చేసుకుంది. ఈ క్రమంలో 2015, 2016లో నల్గొండ, కరీంనగర్, మేదక్‌లో నిర్వహించిన పోటీల్లో సిల్వర్ మెడల్‌ను అందుకుంది. వీటితో పాటు ప్రశంసాపత్రాలు, షీల్డ్ అందుకోవడం వెనక తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు, అధ్యాపకుల కృషి ఎంతో ఉంది.



ప్రశంసాపత్రాలు, జ్ఞాపి...

ారే వి'చిత్రం'!




ేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న శివకుమార్

సకసన చేరాలి

ోజనం తర్వాత కొద్ది
ంత రోజు గడవనట్లు
ఆర్ట్స్ డిగ్రీ చేసి ఉత్తమ
ు చేయాలనుంది. ఇది
తన తండ్రి హఠాన్మర
యలేకపోయా. భవిష్య
ంచి ప్రొఫెషనల్ చిత్రక

సర
లెక్టర్ మధు
తి, ఎస్పీ మీన
ల దినోత్సవం
ో ప్రథమ బహుమ
, మూడో తెలంగాణ
ాగర్‌కర్నూల్ జిల్లాలో
సీఎస్ ప్రసన్నకుమార్
001లోనే డ్రాయింగ్
ఫస్ట్‌గా నిలిచాడు.







శివ గీసిన చిత్రాలు





కొలిమే ఆధారం

- పొట్టకూటికి ఏటా 8నెలలు వలసబాట
- మధ్యప్రదేశ్ వాసుల జీవనం



కుటుంబ సమేతంగా పనిలో నిమగ్నమైన మధ్యప్రదేశ్ వాసులు

మానవపాడు(అలంపూర్): తరతరాలుగా చేతివృత్తిపై ఆధారపడి స్వంత గ్రామాలను వదలి బతుకు జీవనం కోసం ఏడాదికి 8నెలలు వలసలోనే గడుపుతు జీవనం చేస్తుంటారు. కొలిమే కూడు పెడుతుందని ఉన్న ఊరిని వదలి, రాష్ట్రం దాటి వలస వచ్చి బతుకుతున్నారు ఈ మధ్యప్రదేశ్ వాసులు. తమ రాష్ట్రంలో చేసిన పనికి ఫలితం తక్కువగా ఉండటంతోవృత్తిని నమ్ముకొని వలస బాట పట్టారు. చలికాలం, ఎండాకాలంలో దేశంలో ఉన్న నాలుగు రాష్ట్రాల్లో వలస వెల్లి కొలిమిని నమ్ముకొని కడపునింపుకుంటారు. వానాకాలంలో మాత్రం తమ గ్రామానికి చేరుకుంటారు. మానవ పాడు మండలానికి వలస వచ్చిన మధ్యప్రదేశ్‌వాసులు గొడ్డలి, కత్తులు, పారలు, సుత్తి, కొడవళ్లు తయారు చేసి విక్రయిస్తున్నారు. కొలిమిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు.

ఆడ, మగ తేడాలేకుండా



చంటి పిల్లలను సంకలో వేసుకొని ఆడ, మగ తేడా లేకుండా వలస వచ్చి జీవనం చేస్తు న్నాం. ప్రతిరోజు ఏదో ఒక మండలం వెళ్తూ ఏడాదిలో 80రోజులు మాత్రమే ఇంట్లో ఉండి సంతోషంగా గడుపుతాం. చేసిన పని ముట్లు అమ్ముకుంటే ఒక వస్తువుపై రూ.40కూలీ ఉంటుంది. మా రాష్ట్రంలో ఆదుకునే వారు ఒక్కరూలేరు.

– భైరుబీ, గుణ జిల్లా, మధ్యప్రదేశ్

వారసత్వంగా వస్తున్న వృత్తి

నా చిన్నప్పటి నుంచి వలసలు వస్తున్నా. భాష రాకపోయినా కొద్దికొద్దిగా ఈ రాష్ట్రాల భాష మాట్లాడి జీవనం చేస్తు న్నాం. పనిలో ఫలితం ఉండటంతో ఏడాదిలో 8నెలలు వలసలు వచ్చి పనిచేసినా సంతో షంగా ఉంది. వారస త్వంగా వచ్చిన కొలిమి వృత్తిపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నాం.

– నామ్‌సింగ్, గుణ జిల్లా, మధ్యప్రదేశ్



లతో..

పట్టుదలతో..

- జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీలకు కూలీబిడ్డ
- జిల్లా కెప్టెన్‌గా మనీషకు పలు రికార్డులు సొంతం
- ఆనందంలో తల్లిందడ్రులు, అధ్యాపకులు

సుగుణ మేడమ్ ప్రోత్సాహంతో..

బాలికల ఉన్నత పాఠశాలో చదువుతున్న సమయంలో తనలో ఉన్న ప్రతిభను గుర్తిం చిన పీటీ మేడమ్ సుగుణ ప్రోత్సాహం సాఫ్ట్ బాల్ క్రీడవైపు మొగ్గ చూపేలా చేసింది. కష్ట పడి తనను చదివిస్తూ క్రీడారంగం వైపు మొగ్గ చూపేలా చేస్తున్న తల్లిదండ్రుల కష్టాన్ని ఎప్పటికి మర్చిపోలేను.

విద్యార్థినికి ఆర్థిక సాయం


జనవరి 3నుంచి 9వరకు ఢిల్లీలో జరిగే పోటీలకు వెళ్తున్న మనిషాకు మణికంఠ జూనియార్ కళాశాల తరపున రూ.3వేలు ఆర్థిక సాయం చేసి మానవత్వం చాటు కున్నారు. కళాశా లలో ఇంటర్ ద్వితీయ సంవ త్సరం సీఈసీ చదువుతోంది.



తల్లిదండ్రులతో మనీష



మహబూబ్‌నగర్: ఎనుగొండ అనాథ ఆశ్రమంలో చిన్నారులతో కేక్ కట్‌చేస్తున్న ఎస్పీ అనురాధ, కలెక్టర్ రొనాల్డ్‌రోస్



మయూరీపార్కులో ఏర్పాటుచేసిన ట్రాక్‌పై నుంచి వెళ్తున్న పర్యాటకులు



ఇటిక్యాల: ఎర్రవల్లి సరస్వతి పాఠశాలలో విద్యార్థుల నృత్యాలు

కొత్త సందడి

కొత్త సంవత్సరం సందర్భంగా నాలుగు జిల్లాల్లో సోమవారం సందడి నెలకొంది. ఏడాది మొదటిరోజు పురస్కరించుకొని ఆలయాలు, పర్యాటక ప్రదేశాలు కిటకిటలాడాయి. చిన్నపెద్ద తేడాలేకుండా న్యూ ఇయర్ వేడుకల్లో పాల్గొన్నారు. కేకను కట్‌చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దేవరకద్రలోని మన్యంకొండ ఆలయం భక్తులతో కిటకిటలాడింది. మహబూబ్‌నగర్‌లోని మయూరీ నర్సరీకి సందర్శకుల తాకిడి పెరిగింది.



వట్టెం వెంకటేశ్వరస్వామి ఆలయంలో దర్శనానికి క్యూ కట్టిన భక్తులు



నర్సరీలో రోలింగ్‌పై చిన్నారులు



దేవరకద్ర రూరల్: మన్యంకొండలో దర్శనానికి బారులు తీరిన భక్తులు



మహబూబ్‌నగర్ మయూరీ పార్కులో వనభోజనం చేస్తూ..



మయూరి నర్సరీ వ్యూ పాయింట్ వద్దకు వెళ్తున్న పర్యాటకులు



కంగారు బొమ్మతో సెల్ఫీ తీసుకుంటున్న చిన్నారి

2019లో కాంగ్రెస్‌దే అధికారం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంపత్‌కుమార్

కొత్తకోట: 2019లో జరిగే రాష్ట్ర ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అలంపూర్ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ధీమా వ్యక్తంచేశారు. కొత్తకోటలోని టీపీసీసీ సభ్యుడు విశ్వేశ్వర్ నివాసంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 130 ఏళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పేదల అభివృద్ధే ధ్యేయంగా పనిచేసిందన్నారు. మూడున్నర ఏళ్లలో సీయం కేసీఆర్ బంగారు కుటుంబాన్ని ఏర్పాటు చేసుకున్నారని ఎద్దేవా చేశారు. బంగారు తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడంలో అడుగులు వేయాలని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో కార్యకర్తల మధ్య ఉన్న విభేదాలను తొలగించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. అంకిత భావంతో పనిచేసిన వారికి గుర్తింపు ఉంటుందన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ సభ్యుడు డాక్టర్ పీజే.బాబు, పీసీసీ సభ్యుడు విశ్వేశ్వర్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శులు బోయోజ్, కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు ఉమామహేశ్వర్‌రెడ్డి, నాయకులు నరెందర్‌రెడ్డి, సుభాష్, సాయిలుయాదవ్, వెంకటేష్, శ్రావణ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిరంతర విద్యుత్ చరిత్రాత్మకం

- 14 నియోజకవర్గాలకు తాగునీరు
- ఏడాదిలోపు 'పాలమూరు-రంగారెడ్డి పూర్తి
- మంత్రి జూపల్లి కృష్ణారావు



స్విచ్చాన్ చేస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

కొల్లాపూర్‌రూరల్: నూతన సంవత్సర శుభసందర్భంగా సీఎం కేసీఆర్ 24గంటల కరెంట్‌నిచ్చి చరిత్రలో నిలిచిపోయారని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం మండలంలోని ఎల్లూరులో చేపట్టిన మిషన్ భగీరథ పనులను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఫిల్టర్‌బెడ్లు, పంప్‌హౌజ్, వాష్ వాటర్ ట్యాంకును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ ప్రతినిధిగా ఉండటం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. తర తరాల నుంచి అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతులకు కేసీఆర్ 24 గంటల కరెంట్‌నిచ్చి ఆదుకున్నారన్నారు. పాలమూరు, రంగారెడ్డి, నల్గొండ జిల్లాలకు తాగునీరు అందించేందుకు మిషన్ భగీరథ పనులను శరవేగంగా పూర్తి చేస్తున్నారన్నారు. పట్టుదల ఉన్నందుకే కేసీఆర్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నాడన్నారు.

మూడేళ్లలోనే అభివృద్ధి చేశాం

రాష్టవ్యాప్తంగా ఉన్న మహిళలు, రైతులు సంతోషంగా ఉన్నారన్నారు. మూడేళ్లలోనే అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేశారన్నారు. జూరాల, కోయిల్‌సాగర్, భీమాసాగర్ పనులను పూర్తి చేసి పాలమూరు రైతలకు సాగునీరు అందిస్తామన్నారు. వచ్చే ఏడాదికల్లా పాలమూరు – రంగారెడ్డి పనులు పూర్తి చేసేందుకు కృషిచేస్తున్నామన్నారు. పాలమూరు జిల్లా సాగు, తాగునీటితో కళకళలాడుతుందని అన్నారు. పథకం ద్వారా లక్షా 50వేల పైపులైన్లను వేశామన్నారు. 22వేల గ్రామాలకు నీరు అందిస్తామని స్పష్టం చేశారు.

14నియోజకవర్గాలకు కృష్ణానీరు

పాలమూరు జిల్లాలోని 14 నియోజకవర్గాలకు కృష్ణానీటిని అందించడానికి మిషన్ భగీరథ పనులు పూర్తిచేశామన్నారు. జిల్లాలో 50 లక్షల జనాభాకు ఎల్లూరులో మిషన్ పనులు సాగుతున్నాయన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గానికి తాగునీరు అందించే ఒక మోటార్‌ను స్విచ్చాన్ చేసి ట్రయల్ రన్ నిర్వహించారు. వివరాలను డీఈ అంజద్‌పాషతో అడిగి తెలుసుకున్నారు. సింగిల్‌విండో చైర్మన్ రఘుపతిరావు, రామాపురం సర్పంచ్ బచ్చలకూర బాల్‌రాజు, మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మన్ ఎండీ.ఎక్బాల్, నాయకులు శేఖర్‌రెడ్డి, పస్పుల నర్సింహ్మా, ఎల్లూరు ఎంపీటీసీ స్వామి, శేఖర్‌శెట్టి, తదితర నాయకులు ఉన్నారు.

మెట్రోరైల్ పైలెట్ వెన్నెలకు సన్మానం



వెన్నెలను సన్మానిస్తున్న నాయకులు

పెబ్బేరు(కొత్తకోట): మెట్రోరైల్ పైలెట్ వెన్నెలకు వీరశైవ సమాజంసంఘం అధ్వర్యంలో సోమ వారం మండల కేం ద్రంలో కన్యకపరమే శ్వరి ఆలయ అవరణంలో ఘనంగా సన్మా నించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్‌లో ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించిన మెట్టమొదటి సారిగా మెట్రోరైలును నడిపిన వెన్నెలను అభినందించారు. రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందిన వారిని ప్రత్యేకంగా నిలిచినట్లు తెలిపారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం, ఆనంద్, గట్టు సురేష్, సర్పంచ్ అక్కిసుశీల శ్రీనివాస్‌గౌడ్, మండల అధ్యక్షుడు ఉమామహేశ్వర్, నాగమల్లయ్య శంకర్‌లింగం, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

కేసీఆర్‌ది మాయలమరాఠి పాలన: బీజేపీ

అమరచింత(కొత్తకోట): ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో మాయలమరాఠి పరిపాలనను కొనసాగిస్తూ అరచేతిలో స్వర్గాన్ని తలపిస్తున్నారని అభివృద్ధి అట్టడుగునే ఉందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు నాగూరావు నామాజీ అన్నారు. బెంగుళూర్‌లో నిర్వహించిన బీజేపీ సమావేశాలకు వెళ్తున్న ఆయన విలేకరులతో మాట్లాడారు. డబుల్‌బెడ్‌రూం పథకాన్ని కేసీఆర్ కేవలం తన నియోజకవర్గానికే పరిమితం చేసి చేతులు దులుపుకుంటున్నారన్నారు.రంగారెడ్డి ఎత్తిపోతల పథకం రీడిజైన్ల పేరుతో కాలయాపన చేస్తూ పర్సంటేజీలకు ప్రాధాన్యం ఇస్తూ అంచనా విలువలను పెంచిన ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. పేటకు సాగు, తాగునీరు అందించలేని దుస్థితి నెలకొందన్నారు. కార్యక్రమంలో నాగభూషణం గౌడ్, రాంచందర్ పాల్గొన్నారు.



సీసీఎంబీ ఏమైంది?

రూ.1200కోట్ల ప్రాజెక్టు.. 180 ఎకరాల స్థలం.. తెలంగాణకు ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు.

కొలిక్కిరాని స్థల వివాదం.. ఏళ్లుగా సాగుతున్న వ్యవహారం

మానవ మూలకణాలతోపాటు పలు అంశాలపై నిరంతర పరిశోధనలు చేసే అవకాశం.. వందలాది మందికి ఉపాధి కల్పన. 11వ పంచవర్ష ప్రణాళిక కాలంలో మంజూరైనా సీసీఎంబీ ఈ రోజు వరకు ముందుకు సాగడం లేదు. భూమి కేటాయింపు వివాదం కోర్టులో కొనసాగుతున్నా.. దాన్ని పట్టించుకుని పరిష్కరించడంలో అధికారులకు తీరిక లేకుండాపోయింది. చివరకు అందులో భాగమైన రూ.300 కోట్ల ప్రాజెక్టు మన రాష్ట్రం నుంచి బెంగాల్‌కు తరలిపోయింది. ప్రస్తుతం మిగిలిఉన్న ప్రాజెక్టును ప్రారంభించడానికి తెలంగాణ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



యాదాద్రి నుంచి యంబ నర్సింహులు:

సీసీఎంబీ (సెంటర్ ఫర్ సెల్యూలర్ అండ్ మాలిక్యులార్ బయోలజీ) పరిశోధన కేంద్రం ఏర్పాటులో తీవ్ర జాప్యం జరుగుతోంది. తెలంగాణకు అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టుగా భావిస్తున్న సీసీఎంబీ ఏర్పాటుపై ఆరు నెలల క్రితం మరోమారు చర్చ ప్రారంభమైనా పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. భువనగిరి ఎంపీ బూర నర్సయ్యగౌడ్ సంబంధిత కేంద్ర మంత్రి హర్షవర్ధన్‌కు సీసీఎంబీ ప్రారంభించాలని విజ్ఞప్తి చేయడంతో ఈ ప్రక్రియలో కాస్త కదలిక వచ్చింది.



సీసీఎంబీకి కేటాయించిన స్థలం

సీసీఎంబీలో ఏం చేస్తారంటే..

ప్రధానంగా మానవుల మూల కణాలపై పరిశోధనలు చేస్తారు. వివిధ రుగ్మతల గురించే కాకుండా క్యాన్సర్ వచ్చే అవకాశాలను ముందుగానే గమనించి జాగ్రత్తలు తీసుకునే అవకాశం ఇక్కడ జరిగే రీసెర్చ్‌ద్వారా ఉంటుంది.

ఇవీ ప్రధాన అడ్డంకులు..

సీసీఎంబీ కోసం 2008లో కేటాయించిన భూమిలో 35 ఎకరాల ప్రభుత్వ భూమి 115 ఎకరాల భూదాన్ భూమి ఉందనేది వివాదం. ఈ స్థలాన్ని 26 ఏళ్ల కిందటే ఒకరు కబ్జా చేసి ప్లాట్లు విక్రయించారని రెవెన్యూ సర్వేలో వెల్లడైంది. ఆ రియల్టర్ హైకోర్టులో కేసు వేయించి స్టే తీసుకురావడంతో ఈ ప్రాజెక్టు ఆగిపోయింది. దీంతో జిల్లా రెవెన్యూ శాఖ తిరిగి హైకోర్టులో పిటిషన్ వేసింది. సీసీఎంబీ కోసం 35 ఎకరాల ప్రభుత్వ స్థలంపోను మిగతా భూమిని కొనుగోలు చేయడానికి సీసీఎంబీ సుమారు రూ.10 కోట్లు ప్రభుత్వానికి చెల్లించింది.

అత్యంత ప్రతిష్టాత్మకం.. అయినా జాప్యం

- నల్లగొండ జిల్లాలోని బీబీనగర్ వద్ద ఈప్రాజెక్టు నిర్మాణం కోసం కేటాయించిన స్థలం స్వాధీనం వ్యవహారం కొలిక్కి రావడం లేదు. దీంతో భువనగిరి మండలం పగిడిపల్లి వద్ద మరో స్థలాన్ని సీసీఎంబీ కోసం పరిశీలించారు.
- 11వ పంచవర్ష ప్రణాళికలో చేపట్టిన ఈ ప్రాజెక్టు మరో ప్రణాళిక వరకైనా ప్రారంభమయ్యే పరిస్థితి కన్పించడం లేదు. బీబీనగర్ పక్కనే రంగాపురంలో 180 ఎకరాల్లో సీసీఎంబీని ఏర్పాటు చేయడానికి కేంద్రం అనుమతినిచ్చింది.
- 2005–09 ప్రణాళికలో ఈ మంజూరు జరిగింది. రంగాపురం వద్ద భూములపై ఆశలు పెట్టుకున్న సీసీఎంబీకి ఏళ్లుగా అవాంతరాలు ఎదురవుతూనే ఉన్నాయి.
- ప్రభుత్వం అంగీకరించడంతో రూ.1200కోట్లుతో దీన్ని నిర్మించాలనుకున్నారు. ఈ నిధులకు ప్రణాళిక సంఘం, ఆర్థిక సంఘం ఆమోదమూ లభించింది.
- 2008లో స్థలం కూడా ఎంపిక చేశారు. కానీ స్థలం విషయంలో తలెత్తిన ఇబ్బందులతో కథ మొదటికొచ్చింది. స్థలం విషయంలో ఏర్పడుతున్న అడ్డంకిని అధిగమించేందుకు భువనగిరి మండలం పగిడిపల్లి వద్ద మరో స్థలాన్ని భువనగిరి ఎంపీ బూర నర్సయ్యగౌడ్, సీసీఎంబీ డైరెక్టర్ రాకేశ్‌మిశ్రా, కలెక్టర్ అనితా రామచంద్రన్, ఆర్డీఓ ఎంపీ భూపాల్‌రెడ్డి తదితరులు పరిశీలించారు.



నిర్మల్‌లో 'తేనెశుద్ధి'

గిరిజనులకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యం

నిర్మల్ నుంచి వారల్ పవన్‌కుమార్ :

మార్కెట్‌లో ఏ వస్తువునైనా కల్తీ చేసేస్తున్నారు.. ఇక తేనె విషయంలో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఈ రోజుల్లో నాణ్యమైన తేనె పొందాలంటే చాలా కష్టం. ఈ క్రమంలో నాణ్యమైన తేనెకు మంచి మార్కెట్ కల్పిస్తోంది జీసీసీ (గిరిజన సహకార సంస్థ). ఈ సంస్థ ఆధ్వర్యంలో నిర్మల్‌లోని సోఫినగర్‌లో తేనెశుద్ధి కర్మాగారం ఏర్పాటు చేశారు. దాదాపు రూ.రెండు కోట్లతో గతేడాది అక్టోబర్‌లో తేనెశుద్ధి కర్మాగారాన్ని ప్రారంభించారు. రోజుకు 750 కిలోల తేనెను శుద్ధిచేసే సామర్థ్యంతో ఈ కర్మాగారం ఏర్పడింది. నిర్మల్ చుట్టుపక్కల అడవుల నుంచి తేనెను సేకరిస్తున్న గిరిజనులకు ఇక్కడ దాన్ని సులువుగా విక్రయించుకునే వెసులుబాటు కలిగింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అటవీ ప్రాంతం అధికంగా ఉండడంతో నిర్మల్‌లో తేనెశుద్ధి కర్మాగారాన్ని ఏర్పాటు చేశారు.



"శుద్ధి చేసిన తేనె కేజీ బాటిల్ ధర రూ.330, అరకేజీ రూ.175, పావుకేజీ రూ.100గా ధరలను నిర్ణయించారు. తేనెను విక్రయించేందుకు డిస్ట్రిబ్యూటర్లను ఏర్పాటు చేస్తున్నారు. వీటితోపాటు సొసైటీల ద్వారా విక్రయిస్తున్నారు. హైదరాబాద్‌లో దామోదరం సంజీవయ్య భవన్‌లో అందుబాటులో ఉంది. ఆసిఫాబాద్, కాగజ్‌నగర్, ఉట్నూర్, ఇచ్చోడ, జన్నారంలలో కౌంటర్లు ఉన్నాయి.



తెలంగాణలోనే తొలి కర్మాగారం..

ఉమ్మడి రాష్ట్రంలో చిత్తూరు, రాజమండ్రిలో తేనెశుద్ధి కర్మాగారాలు ఉండగా, తెలంగాణ ఏర్పాటు తర్వాత నిర్మల్‌లో తొలి కర్మాగారాన్ని ఏర్పాటు చేశారు. అడవుల ఖిల్లాగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పేరొందడంతోపాటు నిర్మల్‌లోనూ అడవుల విస్తీర్ణం ఎక్కువగా ఉండడంతో కర్మాగారాన్ని ఇక్కడ ఏర్పాటు చేశారు. దీంతో గిరిజనులకు ఉపాధి లభించడంతోపాటు, వినియోగదారులకు నాణ్యమైన తేనె లభిస్తోంది. బహిరంగ మార్కెట్‌లో దొరికే తేనె కంటే తక్కువ ధరకే విక్రయిస్తున్నారు. దాదాపు రూ.2 కోట్లతో ఈ కర్మాగారాన్ని నిర్మించారు. ప్రస్తుతం ఇది తాత్కాలిక భవనంలో నడుస్తోంది.

గిరిజనులకు కిలోకు రూ.140

గిరిజనుల నుంచి కేజీ రూ. 140 చొప్పున ముడితేనెను జీసీసీ సేకరిస్తుంది. ఇలా సేకరించిన తేనెను వివిధ దశల్లో శుద్ధి చేసి వాటిని బాటిళ్లలో నింపి విక్రయిస్తారు. బాటిళ్లలో నింపి విక్రయించేందుకు ఇప్పటికే 600 క్వింటాళ్ల తేనె సిద్ధంగా ఉందని అధికారులు చెబుతున్నారు. పూర్తిసామర్థ్యం మేరకు తేనెశుద్ధి కర్మాగారం పనిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వారు పేర్కొంటున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో స్టాళ్లను ఏర్పాటుచేసే అవకాశాన్ని పరిశీలిస్తున్నామని యూనిట్ మేనేజర్ సదానంద్ వెల్లడించారు.

వెండితెర



నాగర్‌కర్నూల్‌లో

రవి: ఎంసీఏ

రమణ: ఒక్కడు మిగిలాడు

రామకృష్ణ: నేను నాప్రేమ కథ

సాక్షి
నాగర్‌కర్నూల్
మంగళవారం | జనవరి | 2 | 2018
మన నాగర్‌కర్నూల్



ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

తాడూరు: మండలంలో ఆయా గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. శుభాకాంక్షలు తెలుపుకున్నారు. 31అర్ధరాత్రి నుంచే కేకులు కట్ చేశారు. నూతన సంవత్సరం స్వాగతం పలికారు. ఏడాది పాటు అందరు సుఖ సంతోషాలతో ఉండాలని ఆలయాల్లో పూజలు నిర్వహించారు.



నూతన సంవత్సరం కేక్

నూతన ఆనందోత్సాహం

- కందనూల్లో ఘనంగా కొత్త సంవత్సర వేడుకలు
- ఆలయాలకు పోటెత్తిన ప్రజలు

కందనూలు: నూతన సంవత్సర పర్వదినాన్ని పురస్కరించుకుని సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రజలు ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి 12 గంటలకు కొత్త సంవత్సరానికి స్వాగతం పలికేందుకు ప్రజలు మహిళలు, యువత కేకులు కోసి టపాకాయలు కాల్చీ పాత సంవత్సరానికి వీడ్కోలు పలికి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం మహిళలు తమతమ వాకిళ్లలో రంగురంగుల ముగ్గులు వేశారు. అనంతరం ప్రజలు పెద్ద సంఖ్యలో కుంటుంబ సభ్యులతో కలిసి పట్టణంలోని సుబ్రహ్మణ్యేశ్వర ఆలయం, మార్కెట్‌యార్డు శివాలయం, రామాలయం, వెంకటేశ్వర దేవాలయం, హనుమాన్ దేవాలయం, శ్రీపురం రగనాయకస్వామి దేవాలయాల్లో ఉదయం సుప్రబాత సేవ, సామూహిక అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. రాబోవు రోజుల్లో మంచి జరగాలని కుటుంబ సభ్యులతో కలిసిమెలసి సుఖసంతోషాలతో ఉండాలని దేవుని ప్రార్థించి పూజలు చేసారు.



జిల్లా కేంద్రంలోని ఆలయాల్లో భక్తుల పూజలు



ఆర్టీసీ డిపోలో వేడుకలు

ఆర్టీసీ ఆధ్వర్యంలో వేడుకలు

నాగర్‌కర్నూల్ ఆర్టీసీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ డిపోలో ఆదివారం అర్ధరాత్రి కేక్ కోసి 2018 నూతన సంవత్సరానికి గ్రాండ్‌గా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ రాజీవ్ ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నో, తీపి, చేదుల కలయికలో కాల గర్భంలో కలిసిపోతున్న 2017 నుంచి రాబోతున్న నూతన సంవత్సరంలో ఆర్టీసీ అనేక విజయాలతో అభివృద్ధి పథంలో సాగాలని అన్నారు. కార్యక్రమంలో అధికారులు ఆనందరావు, కార్మికులు పాల్గొన్నారు.

తెలకపల్లి మండలంలో..

తెలకపల్లి: మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు 2018 నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఆయా గ్రామాలలో డప్పు చప్పుళ్లు, కేరింతలతో యువత హంగామా చేశారు. కేక్‌కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సోమవారం తెల్లవారుజామున ప్రతి ఇంటి ముందు మహిళలు రంగవల్లులు వేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. తెలకపల్లిలోని బెతెస్త చర్చిలో పాస్టర్ రూథర్‌ఫర్డ్ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో చర్చి నిర్వాహకులు వెంకటేష్, కల్పనా కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



గౌరారంలో ఇంటి ముందు ముగ్గు వేస్తున్న మహిళ



జిల్లా కేంద్రంలో ఇంటి ముందు ముగ్గులు వేస్తున్న మహిళ



జిల్లా కేంద్రంలో కేకు కోసి ఎంజాయ్ చేస్తున్న ప్రజలు



జిల్లా కేంద్రంలో పూజలు చేస్తున్న ప్రజలు



జిల్లా కేంద్రంలో ఇంటి ముందు ముగ్గులు వేస్తున్న మహిళ

వాసవీక్లబ్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ

కందనూలు: వాసవి క్లబ్, వనిత క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని వాసవి కన్యక పరమేశ్వరి దేవాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథి సంయుక్త కలెక్టర్ సురేందర్ కరణ్ 2018సంవత్సర నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైశ్యులే సభ్యులుగా ఉండి సేవలు మాత్రం అందరికి అందిస్తున్న వాసవీ క్లబ్‌ను అభినందించారు. సమాజంలో ఇటువంటి నిరుపేదలు అధిక సంఖ్యలో ఉన్నారని ఇటువంటి సంస్థలు ముందుకు వచ్చి చేయుత అందించి వారి భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని చెప్పారు. మహిళలు సంఘంగా ఏర్పాటు శుభపరిణామం అన్నారు. కార్యక్రమంలో జేసీ సతిమణి పద్మలత, అసిస్టెంట్ డైరెక్టర్ గాంధీ మెడికల్, వాసవీక్లబ్ అధ్యక్షుడు గంధం ప్రసాద్, కార్యదర్శి వెంకటేశ్వర్లు, కోశాధికారి నవీన్, వనిత క్లబ్ అధ్యక్షురాలు గీత, కార్యదర్శి రాగదీప్తి, శిరీష, సభ్యులు హకీం రాజేష్, వాస రమేష్,బాదం రమేష్, మల్లేష్, కిరణ్‌కుమార్, శంకర్, నరేందర్, బలరాం తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న జేసీ తదితరులు

మున్నూర్ సంఘం ఆధ్వర్యంలో..

కందనూలు: జిల్లా మున్నూర్ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను కేంద్రంలోని స్థానిక మున్నూర్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్నూర్ సంఘం జిల్లా అధ్యక్షుడు పాలమూరి వెంకటయ్య మాట్లాడుతూ పేద విద్యార్థులకు సహాయసహకారాలు అందించి వారి అభివృద్ధికి కృషిచేయాలని సంఘం సభ్యులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి తీగల జనార్దన్, వెంకటస్వామి, పాలమూరి యాదయ్య, పమ్మ, ఇందిరమ్మ, లావాణ్య, హిమబిందు, పద్మమ్మ, రాము, ముఖేష్, శివ, నారయణ, కట్‌రాముగలు, సత్యం, రాంచదర్, గోపాల్, పాండు, తిర్పతయ్య, ఆంజనేయులు, క్ష్మినారయణ తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మున్నూర్ నాయకులు

గాలికుంటు నివారణ శిబిరం

తాడూరు: మండల పశువైద్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గాలికుంటు నివారణ శిబిరం మండలంలోని సిర్సవాడ, మేడిపూర్ గ్రామాలలో నిర్వహించారు. ఈసందర్భంగా జేఈఓ రమేష్ మాట్లాడుతూ రైతులు గ్రామాల్లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను వినియోగించుకుని పశువైద్య సిబ్బంది ఇచ్చిన సూచనలు పాటించి పశు సంపదను పెంచుకోవాలని సూచించారు. రెండు గ్రామాల్లో కలిపి 425 పశువులకు టీకాలు వేశారు. కార్యక్రమంలో సిబ్బంది మల్లేష్, లక్ష్మమ్మ, అసియాబేగం తదితరులు పాల్గొన్నారు.

ఊర చెరువుకు నీటి పంపింగ్

బిజినేపల్లిరూరల్: మండలంలోని శాయిన్‌పల్లిలో ఉన్న ఊర చెరువుకు కేఎల్ఐ కాలువల నుంచి నీటిని పంపింగ్ చేసేందుకు ఎమ్మెల్యే నిధులు రూ.5లక్షలతో మోటార్లను ఏర్పాటు చేసి సోమవారం ప్రారంభించారు. మండలంలో ఆయా గ్రామాల ఆయకట్టు రైతులు పంటలు పండించుకోవచ్చని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కిరణ్, ఎంపీపీ రాములు, టీఆర్ఎస్ నాయకులు వెంకట్రామ్‌రెడ్డి, మహమూద్‌ఖాన్, వెంకటస్వామి, అడ్వకేట్ తిర్పతయ్య, మాసయ్య, దేన్యానాయక్, తిరుపతిరెడ్డి, నర్సింహ్మరెడ్డి పాల్గొన్నారు.

పోటెత్తిన భక్తులు

తిమ్మాజిపేట: మండలంలోని అప్పాజిపల్లి లక్ష్మీ నరసింహ దేవాలయానికి సోమవారం భక్తులు పోటెత్తినారు. నూతన సంవత్సరం కావడంతో భక్తులు దేవాలయానికి తరలివచ్చి పూజలు చేశారు. ఎత్తైన గుట్టమీద వేలసిన లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. తిమ్మాజిపేట, నేరళ్లపల్లి, అవంచ గ్రామాల్లో భక్తులు నూతన సంవత్సరం కావడంతో దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.



దేవాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

అభివృద్ధి పేరు చెప్పడం తగదు

నాగర్‌కర్నూల్‌రూరల్: మైనార్టీల అభివృద్ధి కోసమే తాను టీఆర్ఎస్‌లోకి వెళ్లినట్లు వక్ఫ్ కాంప్లెక్ కమిటీ అధ్యక్షులు నాసర్ మొహియొద్దీన్ చెప్పడం సరైంది కాదని మైనార్టీ నాయకులు ఇమ్రాన్‌ఖాన్ సోమవారం ఓ ప్రకటనలో ఖండించారు. వక్ఫ్ కాంప్లెక్స్ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికై కమిటీలో ఉన్న సభ్యుల వద్దనే లంచం తీసుకుని మోసం చేశాడని ఆరోపించారు. నాగనూల్ రోడ్డులో గతంలో డ్రిప్‌సిస్టమ్ ద్వారా షాపులను కేటాయిస్తానని మజీదులో ప్రకటన చేసి దొంగచాటుగా అనర్హులకు కేటాయించడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. 2010 నుంచి పేద ముస్లింలు తమకు షాపులు కావాలని విజ్ఞప్తి చేసినా 2012లో అందరు ముస్లిం పెద్దలు అంగీకరించినా ఇప్పటి వరకు హామీ నెరవేర్చలేదని విమర్శించారు. అల్లా మీద ఏమాత్రం విశ్వాసం ఉన్నా సమాధులపై ప్రమాణం చేసి నిజాయితీని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు.

Why is the right kidney lower than..



P. Neelakantaiah
School Assistant.

Excretion - The wastage disposing system

Chemical reactions occur in the cells of living organisms all the time to carry out the life process. The sum of these reactions is called 'Metabolism'. Metabolism produces useful products as well as toxic by-products. These toxic substances have to be removed as they are harmful if allowed to accumulate. The removal of metabolic waste products from the body of an organism is known as 'Excretion'.

The major excretion products are CO_2, excess water and Nitrogen compounds like ammonia, urea, uric acid etc.

Keywords

Afferent arteriole: After entering the kidney, the renal artery divides and enters into each nephron as afferent arteriole and forms glomerulus.

Anticoagulant: The biochemical substance which prevents blood clotting is called 'anticoagulant'.

Alkaloid: These are nitrogenous by products and poisonous biochemicals stored in different parts of the plants.

Creatinine: This is one of the organic substances present in the urine along with other substances.

Calyces: In the medulla of kidney there are inverted pyramids. The broad end of each pyramid is branched. It appears like sepals of a flower and is called 'calyces'.

Dialyser: The apparatus through which blood is purified undercontrolled conditions. This is used for the patients who suffer from kidney damage.

Efferent arteriole: The arteriole of renal artery which is coming out of glomerulus is called 'efferent arteriole'.

Haemodialysis: The process of purifying the blood of a person with damaged kidneys by a dialysis machine is called 'haemodialysis'.

Micturition: Elimination or excretion of urine from urinary bladder is called 'micturition'. This is due to action of sphincter muscles in the bladder.

Podocyte cells: A single layer of squamous epithelial cells lining the glomerulus in Bowman's capsule.

Urochrome: The coloured pigment which gives amber colour to the urine.

Dializing fluid: The fluid present in the dialyzer apparatus of dialysis process. Nitrogenous wastes are absent in dialyzing fluids. So it can help to remove nitrogenous wastes from the blood easily there by purifying the blood.

Hilus: The concaved structure or a fissure present in the inner side of the kidney is know as Hilus. It is the point for the entry of a renal artery and exit of renal vein and ureter.

Hypertonic urine: The primary urine from which 75% of water content is removed in the PCT is called 'hypertonic urine'. In the presence of vasopressin the reabsorption of water takes place.

Metabolic activities: Anabolic and Catabolic activities are collectively called as metabolic activities.

Malpighian body: It is the main part of nephron. It comprises of Bowman's capsule and Glomerulus.

Primary urine: Filtrate from the glomerulus is called 'primary urine' which is almost equal to blood in chemical composition except the presence of blood cells.

Renal vein: It carries deoxygenated blood.

Tubular reabsorption: The peritubular capillaries around PCT reabsord the useful components of primary urine such as Glucose, Amino acids, Vitamin C, Potassium, Calcium, Sodium chlorides and 75% of water.

Urinary bladder: It is a median, pear shaped and distensible sac present in the pelvic part of the abdomen, It stores 300-800 ml of urine temporarily.

Vasopressin: It is the hormone (hormone secreted by pituitary). It is secreted only when concentrated urine is to be passed out.

Important Questions&Answers

1. Why is the right kidney lower than the left kidney?

A. The right kidney is lower than the left kidney due to the presence of the largest digestive gland liver on the right side.

2. Write the excretory organs for the following animals.

a) Annelida *b) Echinodermata*
c) Protozoa *d) Arthropoda*

A. a) Annelida-Nephridia
b) Echinodermata-Water vascular system.
c) Protozoa-Simple diffusion
d) Arthropoda - Green glands, Malphighian tubules

3. Distinguish between primary and secondary metabolites.

Primary metabolites

i) The bio-chemical substances which are required for normal growth and development are called 'primary metabolites'.
ii) Carbohydrates, fats and proteins are the example of primary metabolites.

Secondary metabolites

i) The biochemical substances which are not required for growth and development are called 'secondary metabolites'.
ii) Alkaloids, tannins, resins, gums, latex



etc., are the examples of secondary metabolites.

4. Name different excretory organs in human body and excretory material generated by them.

A. Excretory organs in human body and excretory materials generated by them are:


Excretory organs	Excretory material, generated
Kidneys	Urine
Skin	Sweat
Lungs	CO_2 and water
Liver	Bile pigments (Bilirubin and Biliverdin)
Intestine	Excess salts of calcium, magnesium and iron
Mouth	Small amount of nitrogenous wastes through saliva
Eyes	Small amounts of nitrogenous wastes

5. In winter season excessive repeated urination occurs. Why does it happen?

A. i) In winter season the muscles contract to cope up with cold.
ii) As a result the body produces more that heat to regulated the body temperature.
iii) That means the rate of metabolic activities increases and more urine is produced.
iv) Due to cool atmosphere, the sweat production is also reduced.
v) Therefore as it is the only way to excrete excess water salt in winter season excessive repeated urination occurs.

6. Observe the diagram and describe the process of dialysis.

A. i) Dialysis machine is used to filter the blood of a person when both kidneys are damaged. The process is called 'haemodialysis'.
ii) In this process blood is taken out from the main artery, mixed with an anticoagulant, such as heparin, and then pumped into the apparatus called dialyzer.



iii) In this apparatus blood flows through channels or tubes.
iv) These tubes are embedded in the dialyzing fluid.
v) The membrane separates the blood flowing inside the tube and dialyzing, which has the same composition as that of plasma, except the nitrogenous wastes.
vi) As nitrogenous wastes are absent in dialyzing fluids, these substances from the blood move out freely, there by cleaning the blood of its wastes.
vii) This process is called 'dialysis'.

7. Analyse the following information and answer the questions.

Alkaloids	Part of plant	Uses
Quinine	Bark	Anti malarial drug
Nicotine	Leaves	Insecticide
Morphine	Fruits	Pain killer, sedative
Caffeine	Seeds	Central Nervous System stimulant
Pyrethroids	Flowers	Insecticides
Scopolamine	Fruits, flowers	Sedative

i) *Which parts of the plants are used as alkaloids?*

A. Bark, leaves, flowers, seeds, stem etc.

ii) *What are the alkaloids which are used to control the diseases that occur in plants?*

A. Nicotine and Pyrethroids.

iii) *Name the parts of the plant from which we get alkaloids used as sedative*

A. Fruits and flowers

iv) *Name the alkaloid which is used to prevent malaria.*

A. Quinine

How is the girl related to the boy?

BLOOD RELATIONS

In this chapter a relationship between two persons is to be established based on a single statement or relationship within the whole family based on a group of statements.

First let us look at the relations:

» Father's or mother's son: Brother
» Father's or mother's daughter: Sister
» Father's or mother's father: Grandfather
» Father's or mother's mother: Grandmother
» Father's or mother's brother: Uncle
» Father's or mother's sister: Aunt
» Uncle's or aunt's son or daughter: Cousin
» Brother's or sister's son: Nephew
» Brother's or sister's daughter: Niece
» Brother's wife: Sister-in-law
» Sister's husband: Brother-in-law
» Son's or daughter's son: Grandson
» Son's or daughter's daughter: Granddaughter
» Son's wife: Daughter-in-law
» Daughter's husband: Son-in-law

Family Tree:

The relations among the members of a family can be represented in a family tree. The following method is used to represent the relations.

1) A male member is represented by a (+) sign and a female is represented by a (–) sign.
2) A parent-child relationship is denoted by a vertical or diagonal line where parent is at the top and child is at the bottom.

Parent | Child (or) Parent / Child

3) A wife and husband relation is denoted by a double arrow between them. (husband ⇔ wife)
4) A sibling relation (brother - brother / brother - sister / sister - sister) relation is represented by a horizontal line between them. (brother —— sister)
5) If data is insufficient to draw a conclusion, then it is denoted by a question mark (?).

MODEL PROBLEMS

1. Introducing a girl, a boy says, "She is the daughter of my father's only brother-in-law". How is the girl related to the boy?
1) Sister-in-law
2) Granddaughter
3) Cousin 4) Daughter
5) None of these

2. Pointing to Sam in a photograph Samridhi said, "His brother's father is the only son of my grandfather." How is Samridhi related to the Sam in the photograph?
A) Mother B) Aunt





C) Sister D) Daughter
1) D 2) B 3) A
4) C 5) None of these

3. Rahul said, "The boy in that picture is the brother of the daughter of my paternal grand- father's only son". How is the boy in the picture related to Rahul?
1) Cousin 2) Father
3) Nephew 4) Brother
5) None of these

4. Pointing to the photograph of a woman, Rohit said, "The woman in the photograph is the mother of the only daughter-in-law of my mother." How is the woman related to Rohit?
1) Aunt 2) Wife
3) Daughter 4) Mother-in-law
5) Daughter-in-law

Directions (5-6): Study the following information carefully and answer the questions given below:

U is the sister of S. S is the son of Y. Y is the only child of D. D is married to X. D is the sister of P.

5. If T is the daughter-in-law of X, how T is related to S?
1) Father 2) Sister
3) Mother 4) Cousin
5) Cannot be determined

6. How is D related to U?
1) Cannot be determined
2) Grandfather 3) Uncle
4) Grandmother 5) Aunt

Directions (7-11): Study the following information carefully and answer the questions given below:

Seven people - P, Q, R, S, T, U and V - are related to each other in some or the other way. Each person is different age, but not necessarily in the same order.

(Note : It is assumed that the husband is older than the wife.)

T is older than V but younger than U. P is the mother of Q. R is the sister-in-law of P. R is unmarried. T is the daughter-in-law of S. S is the eldest member of the family. U is the father of only R and V. U does not have any sibling. V does not have any son. R is older than V. The third eldest member of the family is 54 years old. The youngest member of the family is 4 years old.

7. If in the given arrangement, Q + V = 31, then what is the possible age of R?
1) 27 2) 56 3) 23
4) 59 5) 30

8. If P is 24 years old, what will be the sum of ages of P and T?
1) 28 2) 78 3) 64
4) 49 5) 75

9. How is T related to Q?
1) Grandmother 2) Granddaughter
3) Aunt 4) Mother-in-law
5) Mother

10. If M is married to S, then how is S related to R?
1) Grandmother 2) Granddaughter
3) Grandfather 4) Uncle
5) Cannot be determined

11. Who amongst the following is/are younger than V?
1) Both P and U
2) Only Q 3) Only P
4) Both P and Q 5) No one

Prepared By:
N. Nagireddy, *Subject Expert*

Key & Explanation

1) My father's only brother-in-law ⇒ My only uncle
∴ Daughter of ***my father's only brother-in-law*** ⇒ daughter of ***my only uncle***
Daughter of my only uncle ⇒ My cousin
Therefore the boy says the girl is his cousin. ***Ans:*** 3

2) His brother's father ⇒ his father
Only son of my grandfather ⇒ my father
∴ "His brother's father is the ***only son of my grandfather***" ⇒ "His father is ***my father***"
⇒ Both Sam and Samridhi have same father.
∴ Sam and Samridhi are siblings in which Sam is male and Samridhi is female.
⇒ Samridhi is Sam's sister.
Ans: 4


3) My paternal grandfather's only son ⇒ my father
Daughter of ***my paternal grandfather's only son*** ⇒ daughter of ***my father***
∴ Daughter of my father ⇒ My sister
Brother of my sister ⇒ My brother ***Ans:*** 4

4) Only daughter-in-law of my mother ⇒ My wife (∵ statement is given by a male)
∴ Mother of **only daughter-in-law of my mother** ⇒ Mother of **my wife**
Mother of my wife ⇒ My mother-in-law
∴ The woman in photograph is Rohit's mother-in-law.
Ans: 4


(5-6):
U is the sister of S ⇒ U —— S
S is the son of Y ⇒



∴ U is the daughter of Y ⇒




Y is the only child of D and D is married to X ⇒



D is the sister of P ⇒ D —— P

∴ X is a male


Now combining the relations



5) If 'T' is daughter-in-law of X, then 'T' should be the wife of Y and hence the mother of S.
Ans: 3


6) 'D' is the mother of parent of 'U'. Therefore D is the grandmother of U. ***Ans:*** 4

(7-11):
T is older than V but younger than U
⇒ T > V and U > T
∴ U > T > V
P is mother of Q and R is sister-in-law of P.




⇒ P, R > Q


T is the daughter-in-law of S and S is eldest member of family.



U is the father of only R and V. Therefore V got married to P.



U doesn't have any sibling means U should get married to T.



R is older than V

⇒ S > U > T > R > V > P > Q
∴ T = 54 Q = 4


7) If Q + V = 31 ⇒ V = 31 – 4 = 27
S > R > V
⇒ 54 > R > 27
The possible value of 'R' from the options is 30 ***Ans:*** 5

8) T = 54 P = 24
∴ P + T = 78
Ans: 2

9) T is the grandmother of Q.
Ans: 1


10) If M is married to S, S is the husband (As S is eldest in the family) and M is the wife. Hence S is the grandfather of R
Ans: 3

11) Both P and Q are younger than V
Ans: 4



నాన్నా చెప్పవా

తేనెటీగలు ఎంత దూరం ప్రయాణిస్తాయి?



సృష్టిలో....తమకు కావలసిన వాటి కోసం బాగా శ్రమపడే జీవుల్లో తేనెటీగ కూడా ఒకటి. కొన్ని భౌతిక మరియు రసాయనిక చర్యల సాయంతో తేనెగా మారే పూల మకరందం కోసం ఇవి ప్రతిరోజూ అనేక మైళ్ళ దూరం ప్రయాణిస్తాయి.

తేనెటీగల శరీరంలో 'హనీస్టుమక్' అనబడే ఒక ప్రత్యేకమైన ఉదరం ఉంటుంది. తాము సేకరించే మకరం దాన్ని తేనెటీగలు ఈ భాగంలోనే నిల్వ ఉంచుతాయి. అయితే ఇందులో కేవలం 60–70 మిల్లీగ్రాముల మకరందాన్ని మాత్రమే ఇవి ఉంచుకోగల్గుతాయి. ఈ కొద్దిపాటి మకరందం కోసం ఒక తేనెటీగ 1500 నుంచి 2000 దాకా పూలను సందర్శించాల్సి వస్తుంది. మొత్తానికి ఒక చెంచాడు తేనెను ఉత్పత్తి చేయడం కోసం ఒక తేనెటీగ 4000కు పైగా పూల నుంచి మకరందాన్ని సేకరించాలి. అంటే ఒక కిలో తేనెను ఉత్పత్తి చేసేందుకై తేనెటీగలు ఒక లక్షన్నరకు పైగా పూలను సందర్శించాల్సి ఉంటుంది.

పూల నుంచి మకరందాన్ని సేకరించడం కోసం సాధారణ తేనెటీగలు 2 మైళ్ల దాకాపోతే, పెద్ద తేనెటీగలు 3 మైళ్ల దూరం దాకా పోతాయి. తమ నివాస ప్రాంతం నుండి దశల వారీగా ఇంత దూరం దాకా పోవడం ఒక ఎత్తైతే, ఈ పరిధిలో ఒక పువ్వు నుంచి మరో పువ్వుకి పోవడం ఇంకో ఎత్తు.

కూలీ తేనెటీగలు (సంచార రకాలని) పొద్దున్నే తమ గూటిని వదిలిపెట్టి, సూర్యాస్తమయం అయ్యేదాకా మకరం దాన్ని సేకరిస్తూనే ఉంటాయి. ఈ పద్ధతిలో ఒక్కో తేనెటీగ తన జీవితకాలంలో ఒక టేబుల్‌స్పూన్ అంత తేనెను ఉత్పత్తి చేయగల్గుతుంది.

ఒక్కో తేనెపట్టులో 10వేల నుంచి 90 వేల దాకా తేనెటీగలు వుంటాయి. వీటిలో కూలీ తేనెటీగలు ఒక కిలోగ్రాము తేనె ఉత్పత్తి కోసం తమ జీవిత కాలంలో సుమారు 6.66 లక్షల మైళ్ల దూరం ప్రయాణిస్తాయి. అంటే సుమారు 11లక్షల కిలోమీటర్ల దూరమన్న మాట! అంటే ఈ భూగోళాన్ని భూమధ్యరేఖ మీదుగా సుమారు 25 సార్లు చుట్టి వచ్చినంత దూరమన్న మాట!

అన్నట్లు సాధారణంగా తేనెటీగలు గంటకు 11.6 కి.మీ.ల వేగంతో ప్రయాణించగల్గుతాయి. వేగంగా ప్రయాణించగలిగే కీటకాలలో వీటిది 10వ స్థానం.




అంకెలు కలపండి రంగులు వేయండి







ఈ రెండు బొమ్మల మధ్య 10 తేడాలు ఉన్నాయి. గుర్తించండి.



చుట్టూ ఉన్న బొమ్మలతో మధ్యలో ఉన్న పజిల్‌ను పూరించండి.



W	I	H	V	V	A	X	R	N	R	Z	G	O	A	L	S	A	Z	Y	F
G	R	B	K	G	Z	T	Y	Z	I	Z	Z	J	Q	C	O	M	P	X	B
M	D	M	B	T	B	K	T	P	X	N	S	L	T	K	C	X	X	W	T
M	I	Q	C	R	A	E	Y	W	E	N	O	Z	J	K	S	K	R	N	H
L	P	D	M	V	X	P	N	Z	J	L	O	V	Z	V	Y	D	Z	Q	G
G	P	E	X	A	X	K	O	Q	N	C	O	U	N	T	D	O	W	N	I
F	V	Z	N	D	S	S	M	B	P	C	Y	W	V	F	T	W	F	B	N
T	R	S	P	S	P	A	R	K	L	E	R	S	H	Q	T	O	J	A	D
P	J	O	L	B	Y	V	M	S	Y	L	N	N	N	R	C	A	F	L	I
Y	L	P	E	N	S	K	R	O	W	E	R	I	F	Z	N	Y	C	L	M
X	J	K	E	B	D	P	P	G	W	B	K	N	J	U	G	J	W	O	J
W	I	S	C	F	S	F	L	D	B	R	G	P	A	J	E	X	A	O	K
Q	S	C	A	O	W	D	J	R	M	A	W	R	T	J	H	Q	H	N	C
F	R	Q	K	J	N	W	P	A	R	T	Y	P	O	P	P	E	R	S	O
K	E	P	A	U	J	F	G	X	M	I	Z	X	R	T	S	X	K	Q	L
V	E	N	R	I	Y	E	E	B	G	O	Q	Y	I	U	P	H	K	Y	C
Y	H	I	S	I	R	E	O	T	J	N	O	I	T	U	L	O	S	E	R
Q	C	S	H	A	P	P	Y	G	T	B	O	U	V	C	D	L	R	Z	G
R	M	Q	G	Q	X	Y	B	N	O	I	S	E	M	A	K	E	R	G	F
N	A	E	N	K	V	K	T	Y	F	H	R	R	A	Y	R	Y	I	A	V

Countdown	Celebration	New Year	Party Poppers
Confetti	Fireworks	Clock	Noisemaker
Midnight	January	Cheers	Resolution
Balloons	Happy	Goals	Sparklers

కింద కొన్ని పదాలు ఉన్నాయి. ఈ పజిల్‌లో ఆ పదాలు ఎక్కడ ఉన్నాయో కనిపెట్టండి చూద్దాం!





పోటెత్తిన భక్తజనం



వట్టెం వేంకటేశ్వర ఆలయంలో బారులు తీరిన భక్తులు

బిజినేపల్లి రూరల్: నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా బిజినేపల్లి మండలంలో వట్టెం, పాలెంట శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. సోమవారం తెల్లవారు జామునుంచే ఆయా గ్రామాల నుంచి భక్తులు అధికంగా ఆలయాలకు తరలివచ్చారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని వట్టెం వెంకన్న ఆలయ ఆవరణలో కిలోమీటర్ దూరంలోనే వాహనాలను నిలిపివేసి ప్రత్యేక పార్కింగ్ ఏర్పాటు చేశారు. గుట్టపై నుంచి కింది వరకు క్యూలైన్లలో భక్తులు వేచి ఉన్నారు. దాదాపు గంటకుపైగా సమయం పట్టింది. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ సిబ్బంది కట్టుదిట్టమైన చర్యలు చేపట్టింది. సోమవారం ఒక్కరోజే 15వేల మంది స్వామివారిని దర్శించుకున్నారు. ప్రత్యేక కౌంటర్ల ద్వారా భక్తులకు ఉచిత ప్రసాద వితరణ జరిపారు. అన్నదాన కార్యక్రమం సైతం చేపట్టారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు తలెత్తకుండా బిజినేపల్లి ఎస్‌ఐ ప్రదీప్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



దర్శనం కోసం వేచి ఉన్న జనం



పార్కింగ్ స్థలంలో అవస్థలు పడుతున్న భక్తులు

స్వామియే.. శరణం అయ్యప్ప..



పూలు, పండ్లతో అలంకరించిన స్వామి మెట్లు




మహాపడి పూజలో పాల్గొన్న భక్తులు

బిజినేపల్లి రూరల్: మండలకేంద్రంలోని ఆనందగిరి శ్రీ అయ్యప్ప దేవాలయం గుట్టపై సోమవారం మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప స్వాముల భక్తి పాటలతో ఆలయమంతా మార్మోగింది. ఉదయం పది గంటలకు ఆలయంలో మెట్ల పూజను ప్రారంభించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి అయ్యప్ప మాలధారులు, భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ప్రతి ఏడాది కొత్త సంవత్సరం రోజునే ఆలయంలో మహాపడిపూజ నిర్వహించడం ఆనవాయితీ. దేవాలయ ఆవరణలో అయ్యప్ప విగ్రహానికి ప్రత్యేక అభిషేకం చేశారు. అనంతరం దేవాలయంలో ఉన్న పడి మెట్లకు దీపాలను వెలిగిస్తూ ఘనంగా పూజలు చేశారు. నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి హాజరై, స్వామివారి అభిషేకం, మెట్ల పూజలో పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధికి తనవంతు సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఆనందగిరి గుట్టపై విశాలంగా అయ్యప్ప దేవాలయం ఉండడం, ఆధ్యాత్మికంగా ఉన్న చోట ప్రశాంతత ఉంటుందని, ప్రతిఒక్కరూ భక్తి మార్గంలో ఉండి శాంతిని నెలకొల్పేందుకు పాల్గొనాలని తెలిపారు. కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి జిల్లా అధ్యక్షుడు పులేందర్‌రెడ్డి, శివశంకర్, కుర్మయ్య, సిద్ధు, శ్రీనివాసులు, మధుసూదన్‌రెడ్డి, బిజినేపల్లి ఎంపీపీ రాములు, జెడ్పీటీసీ సుధా పరిమళ, సర్పంచ్ తిర్పతయ్య, నాయకులు బాల్‌రాజుగౌడ్, వెంకట్‌రాంరెడ్డి, తిర్పతయ్య, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



అయ్యప్ప స్వామికి అభిషేకం చేస్తున్న మాలధారులు



అయ్యప్ప దేవాలయంలో కలశ పూజ



నవవసంతం.. ఆనంద స్వాగతం

వంగూరు: పోల్కంపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో సోమవారం విద్యార్థులు న్యూ ఇయర్ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు 2018 ఆకారంలో కూర్చుని స్వాగతం పలికారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం చంద్రమౌళి, పీఈటీ బాలస్వామి పాల్గొన్నారు.

2018లో అన్నిరంగాల్లో రాణించాలి



విద్యార్థినులకు కేక్ తినిపిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

కొల్లాపూర్: కొత్త సంవత్సరంలో ప్రజలు అన్ని రంగాల్లో రాణించాలిని మంత్రి జూపల్లి కృష్ణారావు కాంక్షించారు. సోమవారం కొల్లాపూర్‌లోని గురుకుల పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేశారు. విద్యార్థినులకు పంచిపెట్టారు. అనంతరం విద్యార్థులనులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. విద్యార్థినులకు ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని వడ్డించాలని ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. వారికి అర్థమయ్యే తరహాలో బోధన చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం అమలుపరుస్తున్న సంక్షేమపథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మెన్ జూపల్లి రఘుపతిరావు, నాయకులు రాజేష్, రహీంపాష, నయీమ్, బాలరాజు, పసుపుల నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

'మహేంద్రనాథ్' పుస్తకావిష్కరణ

కొల్లాపూర్ రూరల్: మాజీ మంత్రి పుట్టపాగ మహేంద్రనాథ్ జీవిత చరిత్ర పుస్తకాన్ని మంత్రి జూపల్లి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేంద్రనాథ్ జీవిత చరిత్రను పెద్దకొత్తపల్లి మాజీ ఎంపీపీ మురళీధర్ రాయడం అభినందనీయమన్నారు. నీతి, నిజాయితీకి మహేంద్రనాథ్ మారుపేరని అన్నారు. రాజకీయంలో సుదీర్ఘకాలం పదవులు చేసి నిజాయితీగా ఉన్న వ్యక్తి అని కొనియాడారు.

రోడ్డును కమ్ముకున్న కంపచెట్లు



ఉప్పునుంతల: మండలంలోని ఉప్పునుంతల – మర్రిపల్లి రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు కమ్ముకున్నాయి. మూలమలుపుల వద్ద వాహనాలు కనిపించకపోవడంతో ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రయాణికులు, వాహనదారులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్ : 9440032423

గురుకులం సమస్యలమయం

- వెల్టూర్ బీసీ బాలిక పాఠశాలలో కనీస వసతులు కరువు
- ఇబ్బందుల్లో విద్యార్థినులు
- వంతుకు గంతేసినట్లు విద్యాలయం నిర్వహణ



వెల్టూరు బీసీ బాలికల గురుకుల విద్యాలయం

ఉప్పునుంతల: మండలంలోని వెల్టూరు శివారులోని బీసీ బాలికల గురుకుల పాఠశాలలో కనీస వసతులు కరువయ్యాయి. దాంతో విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారు. భవన నిర్మాణ పనులు పూర్తి కాకపోవడంతో ఒకే హాల్‌లో విద్యార్థినులందరూ ఇబ్బందులు మధ్య ఉంటున్నారు. అదే హాల్‌లో 5, 6 తరగతులను కొనసాగిస్తున్నారు. మెనూ పాటించడం లేదని విద్యార్థినులు వాపోతున్నారు.

సోషల్ టీచర్ లేకపోవడంతో..

పాఠశాలలో సోషల్ టీచర్ లేకపోవడంతో ఆ సబ్జెక్టుపై సరైన బోధన లేక విద్యార్థినులు చదువులో వెనుకబడిపోతున్నారు. 5నుంచి 7వ తరగతి వరకు రెండు సెక్షన్ల వారీగా తరగతికి 80 మంది విద్యార్థినుల చొప్పున మొత్తం 240 మంది విద్యార్థినులు ఉండాల్సి ఉండగా ప్రస్తుతం 220మంది మాత్రమే ఉన్నారు. వసతి, విద్యా బోధన సరిగాలేదనే కారణంతో ఇప్పటివరకు 20 మంది విద్యార్థినులు స్వంత గ్రామాలకు వెళ్లిపోయారు. కొంత మంది వెళ్లిపోవాలనే తలంపుతో ఉన్నారు.

సమస్యలపై సర్దిచెప్పేందుకు యత్నం

విద్యాలయం ప్రత్యేక అధికారిగా కొనసాగుతున్న జహంగీర్ నాయక్ అందుబాటులోలేక ఫోన్‌లో వివరణ కోరగా సమస్యలపై సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించి గురుకుల పాఠశాలల్లో సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

చదువు సరిగా చెప్పడం లేదు



గురుకుల పాఠశాలలో వసతులతో పాటు చదువు సరిగా చెప్పడం లేదు. భోజనం సమయానికి పెట్టడం లేదు. గుడ్డు, అరటిపండు రోజు ఇవ్వడంలేదు. ఇప్పటివరకు ఎఫ్ఏ–3 పరీక్ష పెట్టలేదు. – సంపూర్ణ, 5వ తరగతి

టెండర్‌దారులు స్పందించడం లేదు..



పాఠశాలకు పాలు, అరటిపండు, గుడ్లను అందించే టెండర్ దారులు సరిగా స్పందించడంలేదు. విద్యార్థినులకు రోజువారీగా ఇవ్వాల్సినవి ఇవ్వడం లేదు. బిల్డింగ్ పనులు జరుగుతున్నందున ప్రస్తుతం ఒక హాల్‌లోనే విద్యార్థినులను ఉంచాల్సిన పరిస్థితి ఏర్పడింది. – కల్పన, వార్డెన్, గురుకుల విద్యాలయం, వెల్టూరు

న్యూస్ బాక్స్

ఉత్సాహంగా ముగ్గుల పోటీలు



బహుమతులు ఇస్తున్న వెంకట్‌రెడ్డి

లింగాల: మండలంలోని అంబట్‌పల్లి ఆంజనేయస్వామి ఆలయం ఆవరణలో సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. గ్రామ రైతు సమన్వయ సమితి కన్వీనర్ నారాయణగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న నాయకులు

అమ్రాబాద్: ప్రభుత్వం రైతాంగానికి 24గంటలు విద్యుత్ సరఫరా చేస్తున్నందుకు టీఆర్‌ఎస్ యూత్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం సబ్‌స్టేషన్ వద్ద సీఎంకేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలతో అన్నివర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ యూత్ నాయకులు శ్రీను, అభి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

దోమలపెంట: రైతులకు 24గంటల పాటు విద్యుత్ సరఫరా చేయడం అభినందనీయమని టీఆర్‌ఎస్ అమ్రాబాద్ మండల యువజన సంఘం అధ్యక్షుడు కె.మహేష్ తెలిపారు. రైతుల కోసం టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ సందర్భంగా రైతుల తరఫున ఆయన సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్లాస్టిక్ కవర్లు నిషేధిద్దాం



ప్రతిజ్ఞ చేస్తున్న అయ్యప్ప మాలధారులు

అచ్చంపేట రూరల్: ప్లాస్టిక్ కవర్లను నిషేధించి పేపర్ కవర్లను వాడాలని అయ్యప్ప గురుస్వామి పులిజాల రమేష్, కోట కిషోర్ కోరారు. సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా పట్టణంలోని జై శబరీశ ఆశ్రమంలో అయ్యప్ప మాలధారులు ప్రత్యేకంగా తయారు చేసిన స్వీట్ కేక్‌ను కట్ చేశారు. అనంతరం ప్లాస్టిక్ కవర్లను వాడొద్దని ప్రతిజ్ఞ చేశారు. శబరిమలలో ప్లాస్టిక్ నిషేధంతో పరిశుభ్రంగా ఉందన్నారు. అచ్చంపేట ప్రాంతాన్ని కూడా పరిశుభ్రంగా ఉంచుదామని కోరారు. కార్యక్రమంలో అయ్యప్ప మాలధారులు వెంకటేశ్వర్‌రావు, యాదగిరి, శ్రీనివాసులు, రామచంద్రయ్య, సాయిబాబు, అంజి, రామకృష్ణ, రాఘవేందర్ పాల్గొన్నారు.

ఆర్ట్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



నూతన కమిటీ సభ్యులు

అచ్చంపేట: అచ్చంపేట ఆర్ట్స్ అసోసియేషన్ నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ప్రేం, ఉపాధ్యక్షుడిగా జహంగీర్, ప్రధాన కార్యదర్శిగా బొంత వెంకటయ్య, కోశాధికారిగా కేశవులు, ప్రచార కార్యదర్శిగా రాములు (పదర) సలహాదారుగా జైపాల్, గౌరవ సలహాకదారుగా బాబు, సభ్యులుగా చంద్ర, అశ్విని, సుభాష, మల్లేష్, సురేష్, ఎన్నికయ్యారు.

తిరుపతిరావు కమిటీ నివేదికతో ఆందోళన

అమ్రాబాద్: ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల పరిశీలన కోసం వేసిన తిరుపతిరావు కమిటీ నివేదిక విద్యార్థుల తల్లి దండ్రులు ఆందోళన చెందుతున్నారని తల్లిదండ్రుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జమీల్ తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే కార్పొరేట్ పాఠశాలల్లో ఉన్న ఫీజులతోనే పిల్లలను చదివించుకోలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ప్రతి ఏడాది ఫీజులు పదిశాతం పెంచేలా నివేదికలో పొందుపరచడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం స్పందించి తిరుపతిరావు కమిటీని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

లోకల్ వాయిస్

రేషన్ సరకులు అందించాలి



ఉప్పునుంతల: రేషన్ షాపుల ద్వారా అన్ని రకాల నిత్యావసర సరకులు అందజేయాలి. ప్రస్తుతం బియ్యం, కిరోసిన్ మాత్రమే ఇస్తున్నారు. చక్కెర కూడా ఇవ్వడంలేదు. అధికారులు స్పందించి అన్నిరకాల వస్తువులు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలి. – జర్పటి పద్మమ్మ, మామిళ్లపల్లి

లైబ్రేరియన్‌ను నియమించాలి



ఉప్పునుంతల: స్థానిక శాఖ గ్రంథాలయానికి రెగ్యులర్ లైబ్రేరియన్‌ను నియమించాలి. మాడేళ్ల నుంచి ఇన్‌చార్జ్ లైబ్రేరియన్ నిర్వహిస్తున్నారు. పుస్తకాల గదికి తాళం వేసి ఉంటుంది. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి చర్యలు తీసుకోవాలి. – మేడమోని కాశన్న, ఉప్పునుంతల

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

సాక్షి మన అచ్చంపేట
నాగర్‌కర్నూల్
మంగళవారం | జనవరి | 2 | 2018



వెండితెర



అచ్చంపేటలో

సాయిరాం: ఎంసీఏ
సత్యలక్ష్మి: హలో
లక్ష్మి: ఇఈ

'కొత్త' జోష్

- వేడుకగా నూతన ఏడాదికి స్వాగతం
- కేక్‌లు కట్ చేసి పంపిణీ
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు



అచ్చంపేట రూరల్: ముగ్గుకు రంగులు దిద్దుతున్న యువతులు, మారుతీనగర్‌లో...





విజేతలకు బహుమతి ఇస్తున్న కౌన్సిలర్ శివ

అచ్చంపేట/అచ్చంపేట రూరల్/ అమ్రాబాద్/ఉప్పునుంతల/బల్మూర్/లింగాల/దోమలపెంట: అచ్చంపేట నియోజకవర్గంలో ప్రజలు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి 2017 ఏడాదికి వీడ్కోలు పలుకుతూ 2018ను స్వాగతిస్తూ ప్రజలు, యువకులు బాణా సంచా పేల్చి, కేక్‌లు కట్ చేశారు. ఉల్లాసంగా ఉత్సాహంగా నృత్యాలు చేశారు. విందులు, వినోదాలతో అనందంలో తేలిపోయారు. ఇళ్లముందు రంగు రంగుల ముగ్గులను వేశారు. ఆదివారం ఉదయం నుంచి నల్లమలలోని అలయాలు కిటకిటాలాడాయి. శ్రీశైల ఉత్తర ద్వారమైన ఉమామహేశ్వరంక్షేత్రం, మల్లెలతీర్థం, మద్దిమడుగు, అచ్చంపేట శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం, శ్రీఅంజనేయ, అయ్యప్ప ఆలయం, భ్రమరాంబ ఆలయాల్లో కొత్త సంవత్సరం సందర్భంగా ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన సంవత్సరం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఉమామహేశ్వరంలో..

శ్రీశైలం ఉత్తర ముఖద్వారమైన ఉమామహేశ్వ క్షేత్రంలో శుక్రవారం 2018 నూతన సంవత్సరం సందర్భంగా ఆలయం భక్తులతో కిటకిటలాడింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు పాపనాశిని గుండంలో పుణ్యస్నానాలాచరించి ఆలయ అర్చకులు వీరయ్యశాస్త్రి, రామ్మూర్తిశర్మల ఆధ్వర్యంలో ఉమామహేశ్వరునికి పంచామతాభిషేకం, పాలాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన, గణపతి, అయ్యప్ప స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పరిపాలనాధికారి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకున్నారు. అలాగే వివిధ మండలాల్లో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.



అచ్చంపేట రూరల్: కేక్‌కట్ చేస్తున్న చిన్నారులు



ఉప్పునుంతల: ఇంటిముందు ముగ్గులు వేస్తున్న యువతి



అమ్రాబాద్: వేడుకల్లో చిన్నారుల నృత్యాలు

Zone Guide

గ్యాస్ సమాచారం

అచ్చంపేట రూరల్: భారత్ గ్యాస్ సిలిండర్ కోసం డిసెంబర్ 31న బుకింగ్ చేసుకున్న వినియోగదారులకు బుధవారం సరఫరా చేస్తారు. వినియోగదారులు తమ సెల్‌ఫోన్ ద్వారా 9440156789 నంబర్‌కు డయల్ చేసి బుకింగ్ చేసుకోవాలని అచ్చంపేట పట్టణంలోని భారత్ గ్యాస్ మేనేజర్ గోపాల్ తెలిపారు.

ప్రమాదకరంగా విద్యుత్ తీగలు



చేతికందే ఎత్తులో విద్యుత్ వైర్లు

అమ్రాబాద్: మండలంలోని మొల్కమామిడిలో హనుమాన్ ఆలయం ఎదుట విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా ఉన్నాయి. చేతికి అందే ఎత్తులో ఉండడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. డీసీఎంలు, లారీలు వచ్చిన సమయంలో కర్రల సహాయంతో వైర్లను పైకెత్తి వెళ్తున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఇంటర్వ్యూ

సకాలంలో చెల్లించాలి

దేవ్లానాయక్, మేనేజర్, ఏపీజీవీబీ

(అంశం : బ్యాంకు రుణాలు)



ఉప్పునుంతల: మహిళా సంఘాల సభ్యులు, రైతులు తీసుకునే పంట రుణాల వాయిదాలను ప్రతినెల 15లోపు చెల్లిస్తే వడ్డీలేని రుణం వర్తిస్తుందని ఉప్పునుంతల శాఖ ఏపీజీవీబీ మేనేజర్ దేవ్లానాయక్ తెలిపారు. సోమవారం ఆయన సాక్షికి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు.

ప్రశ్న: మండలంలో ఇప్పటివరకు ఎన్ని రుణాలు ఇచ్చారు.?

జవాబు: 2577మంది రైతులకు రూ.12.77 కోట్లు పంట రుణాలు, 271మందికి రూ.1.42 కోట్లు దీర్ఘకాలిక, 301 మంది మహిళా సంఘాలకు రూ.9.31కోట్లు రుణాలు ఇచ్చాం.

ప్రశ్న: స్వయం ఉపాధి కింద ఎన్ని రుణాలు ఇచ్చారు.?

జవాబు: 139మందికి రూ.30.31లక్షలు ఇచ్చాం.

ప్రశ్న: మొత్తం పొదుపు ఖాతాలు ఎన్ని ఉన్నాయి.?

జవాబు: మొత్తం 11,167 పొదుపు ఖాతాలు ఉన్నాయి. రూ.10.75కోట్లు డిపాజిట్లు ఉన్నాయి.

ప్రశ్న: ఆన్‌లైన్ బ్యాంకింగ్‌లో సేవలు అందిస్తున్నారా.?

జవాబు: ఏటీఎం కార్డులకు దరఖాస్తులు చేసుకున్న ఖాతాదారులకు వెంటనే కార్డులు ఇస్తున్నాం. మొబైల్ బ్యాంకింగ్ కావాల్సిన ఖాతాదారులకు ఆ సౌకర్యం వెంటనే కల్పిస్తున్నాం. ఖాతాదారులు విధిగా ఆధార్‌కార్డులను ఖాతాలకు విధిగా అనుసంధానం చేయించుకోవాలి.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థికసాయం అందజేస్తున్న నర్సింహారెడ్డి

ఉప్పునుంతల: మండల కేంద్రానికి చెందిన బర్ల మంజుల ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. సోమవారం టీఆర్‌ఎస్ నాయకులు ఆమె కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆమె అత్త వెంకటమ్మకు తిప్పర్తి నర్సింహారెడి రూ.5వేలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు సీహెచ్ వెంకటయ్య, ఎల్లయ్యయాదవ్, సుధాకర్, శేఖర్, చిన్నజంగయ్య, శ్రీశైలం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ కావాలంటే మిద్దె ఎక్కాల్సిందే



వల్లభాపూర్‌లో పింఛన్ల కోసం మిద్దె ఎక్కిన వృద్ధులు

లింగాల: మండలంలోని వల్లభాపూర్ బ్రాంచి పోస్టాఫీసు పరిధిలోని వివిధ రకాల పింఛన్‌దారులు ప్రతి నెల పింఛన్లు తీసుకోవాలంటే పడరాని పాట్లు పడుతున్నారు. పింఛన్‌దారులతో పాటు బీపీఎం కూడా ఇబ్బందులు పడక తప్పడం లేదు. ఇక్కడ బయోమెట్రిక్ పద్ధతిలో పింఛన్లను ఇస్తున్నారు. ఈ పద్ధతికి టవర్ సిగ్నల్ తప్పని సరి. సిగ్నల్ సక్రమంగా లేకపోవడం, మిద్దెలపైకి ఎక్కితే సిగ్నల్ వచ్చే పరిస్థితి ఉండడంతో సమస్యగా మారుతుందని పింఛన్‌దారులు వాపోతున్నారు. ఇక వృద్ధులు, వికలాంగుల ఇబ్బందులు వర్ణనాతీతం. సిగ్నల్ వ్యవస్థను మెరుగుపర్చి ఇబ్బందులు తొలగించాలని పింఛన్‌దారులు సంబంధిత అధికారులను కోరుతున్నారు.

నిరుపయోగంగా నీటిట్యాంకు



కల్ములోనిపల్లిలో వృథాగా ట్యాంకు

అమ్రాబాద్: మండలంలోని కల్ములోనిపల్లిలో తాగునీటి సమస్య తీర్చేందుకు నిర్మించిన మినీ నీటి ట్యాంకు (జీఎల్‌ఎస్‌ఆర్) ఏడేళ్ల నుంచి నిరుపయోగంగా ఉంది. రూ.5లక్షలతో ట్యాంకును నిర్మించిన అధికారులు పైప్‌లైన్ పనులు పూర్తి చేయడం మరిచారు. దీంతో నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే పైప్‌లైన్ పనులు పూర్తి చేసి నీటి సమస్య తీర్చాలని కోరుతున్నారు.

మరమ్మతు చేపడితేనే ప్రయోజనం



పెద్దాపూర్ శివారులో తెగిన చెక్‌డ్యాం

ఉప్పునుంతల: మండలంలోని గ్రామాల్లో గండ్లు పడిన ఊటకుంటలు, చెక్‌డ్యాంలకు మరమ్మతులు చేపడితే ప్రభుత్వ లక్ష్యం నెరవేరి ప్రయోజనం చేకూరుతుందని పలువురు రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వర్షపు నీరు వృథా కాకుండా అడ్డుకట్టలు వేసి నిల్వచేస్తే భూగర్భజలాలు వృద్ధి చెందుతాయనే ఉద్దేశంతో కొన్నేళ్ల క్రితం వాటర్‌షెడ్ పథకం ద్వారా పొలాల్లో వంపులు, వక్కెర్లలో ఊటకుంటలు, చెక్‌డ్యాంలను నిర్మించారు. ప్రస్తుతం అవి ఎక్కడ చూసినా మట్టికట్టలు తెగిపోవడం, రాళ్లు, సిమెంట్‌తో నిర్మించినా గండ్లు పడ్డాయి. రూ.లక్షలు ఖర్చుచేసి వాటిని నిర్మించినా వాటిలో చుక్కనీరు నిల్వ ఉండే పరిస్థితి లేదు. అధికారులు స్పందించి ఈజీఎస్‌లో గతంలో వేసిన ఊటకుంటలు, చెక్‌డ్యాంలపై సర్వేచేయించి వాటికి మరమ్మతులు చేయించాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

హలో సాక్షి..
కొల్లాపూర్ : 9705347090, 9492279709,
కొల్లాపూర్ రూరల్ : 9494271940,
పెద్దకొత్తపల్లి : 9948539858
కోడేరు : 9000917982
పెంట్లవెల్లి : 9553196005,



మన కొల్లాపూర్
సాక్షి
నాగర్‌కర్నూల్
మంగళవారం । జనవరి । 2 । 2018

ప్రమాదకరంగా చెరువుకట్ట



పెంట్లవెల్లి: మండల కేంద్రంలో కొన్ని రోజులుగా చెరువు కట్టపై ఉన్న మట్టి కుంగిపోతున్నా అధికారులు, గ్రామ పంచాయతీ వారు పట్టించుకోవడం లేదు. ప్రధాన రహదారి అయినందున ప్రమాదాలు జరగకుండా సరిచేయాలని కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9492279709

సర్కారు వైద్యం పసందు

- ప్రభుత్వాస్పత్రుల్లోనే మెరుగైన వైద్యం
- పెరుగుతున్న ప్రజాదరణ, కాన్పుల సంఖ్య



కేసీఆర్ కిట్ పంపిణీచేస్తున్న డాక్టర్ చంద్రశేఖర్



ఆస్పత్రికి వచ్చిన రోగులు

పెంట్లవెల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో మెరుగైన వైద్యం అందిస్తున్నారు. గతంలో ప్రభుత్వ వైద్యం అంటే చూసీ చూడనట్లు వ్యవహరించేవారు. కానీ ఇప్పుడు ప్రైవేటు ఆస్పత్రుల కంటే ప్రైవేటు ఆస్పత్రుల్లోనే జనాలు ప్రతిరోజూ పదుల సంఖ్యకు పైనే నిలబడటం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. పెంట్లవెల్లిలో ఎప్పుడూ లేనంతగా ఈ సంవత్సరం ప్రభుత్వ ఆస్పత్రిలోనే జటప్రోల్, కొండూరు, మల్లేశ్వరం, మంచాలకట్ట, ఎంగంపల్లి, మాధవస్వామినగర్ గ్రామాల నుంచి అధిక సంఖ్యలో వైద్యం చేయిం చుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం గర్భిణులకు ఉపయోగపడేలా కేసీఆర్ కిట్ ద్వారా రూ.15వేలను అందజేయడంతో ఎంతోమంది ప్రైవేటు ఆస్పత్రులకు చెక్ పెట్టి ప్రభుత్వ ఆస్పత్రిలోనే డెలివరీలు కూడా చేయించుకున్నారు. ఈ సంవత్సరం పెంట్లవెల్లి ప్రభుత్వ ఆస్పత్రిలో 20కి పైగానే డెలివరీలు చేసినట్లు డాక్టర్‌చంద్రశేఖర్ తెలిపారు. ఎంతోమందికి ప్రభుత్వ ఆస్పత్రిలోనే రక్త పరీక్షలు, టీబీకి సంబంధించిన పరీక్షలను చేస్తున్నట్లు చెప్పారు. ఈ సంవత్సరం కేసీఆర్ కిట్‌ఉన్నందు వల్ల మెరుగైన వైద్యం అందించడం వల్ల ప్రజలు ప్రభుత్వ ఆస్పత్రి వైపు మొగ్గుచూపుతున్నారన్నారు. ప్రైవేటు వైద్యులతో కాకుండా ఇక్కడే వైద్యం చేయించుకుంటున్నట్లు పలువురు తెలిపారు.

మెరుగైన వైద్యం అందిస్తున్నాం



గతం కంటే ఇప్పుడు ప్రభుత్వ ఆస్పత్రికి చుట్టుపక్కల ఎన్నో గ్రామాలు నుంచి అధిక మొ త్తంలో ప్రజలు వస్తున్నారు. మాకు చేతనైనంత వరకు చికిత్స అందిస్తున్నాం.

– డాక్టర్ చంద్రశేఖర్

ఇక్కడే వైద్యం



ఇప్పుడు ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే మెరుగైన వైద్యం అందించడంతో పెంట్లవెల్లి ప్రభుత్వ ఆస్పత్రిలోనే చికిత్స చేసేందుకు మొగ్గు చూపుతున్నాం. ప్రజలు కూడా అక్కడి కంటే ఇక్కడికే ఎక్కువగా వస్తున్నారు.

– కుర్మయ్య, మల్లేశ్వరం

న్యూస్ బాక్స్

మహాగర్జన పోస్టర్ల ఆవిష్కరణ



పోస్టర్లు విడుదల చేస్తున్న నాయకులు

కొల్లాపూర్: ఈ నెల 5న శంషాబాద్‌లో నిర్వహించనున్న మత్స్యకారుల మహాగర్జన పోస్టర్లను సోమవారం కొల్లాపూర్‌లో ఆసంఘ నాయకులు ఆవిష్కరించారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో కార్యక్రమం నిర్వహించారు. సంఘం నాయకుడు తెలుగు సత్తయ్య మాట్లాడారు. తరతరాలుగా చేపలవేటనే వృత్తిగా నమ్ముకుని జీవిస్తున్న తెలుగు, గంగపుత్ర, బెస్త మత్స్యకారులకు సరైన జీవనాధారం లేక అవస్థలు పడుతున్నారన్నారు. పాలక వర్గాలు మత్స్యకారుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టడం లేదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కూడా మత్స్యకారుల జీవనశైలిలో మార్పు రాలేదన్నారు. కార్యక్రమంలో నాయకులు పెబ్బేటి కృష్ణయ్య, ఆంజనేయులు, శివ,రాములు, మల్లయ్య, బాలస్వామి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

'రాష్ట్ర కమిటీ'లో సత్యనారాయణకు చోటు



సత్యనారాయణ

కొల్లాపూర్: ప్రభుత్వ వసతీగృహ అధికారుల కేంద్ర సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులుగా కొల్లాపూర్‌లోని ఎస్సీ(ఏ) హాస్టల్ వార్డెన్ పి.సత్యనారాయణ యాదవ్ ఎన్నికయ్యారు. ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షుడు ఆదినారాయణ సమక్షంలో రాష్ట్ర కమిటీ సభ్యుల ఎంపిక సోమవారం జరిగింది. ఉమ్మడి జిల్లా నుంచి వేరుపడ్డ ప్రతి జిల్లా నుంచి ఒక్కో సభ్యుడిని రాష్ట్ర కమిటీకి ఎంపికచేశారు. నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి సత్యనారాయణ యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఆయన ఎంపిక పట్ల స్థానిక హాస్టల్‌వార్డెన్లు హర్షం ప్రకటించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ యాదవ్ మాట్లాడుతూ వార్డెన్లు వృత్తిపరంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషిచేస్తానన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న రైతులు, పాల్గొన్న మంత్రి జూపల్లి

కొల్లాపూర్‌రూరల్: పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పట్టణ ఆదర్శ రైతు సంఘం ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. రైతులకు జనవరి ఒకటి నుంచి 24 గంటల కరెంట్‌నిస్తున్నందుకు రైతులు కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో పెబ్బేటి కృష్ణయ్య, మేకల రాముడు, బిజ్జ వేణు, రామదాసు, సంపంగి నర్సింహ, సింగిల్‌విండో చైర్మన్ రఘుపతిరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎండీ ఎక్బాల్, రామాపురం సర్పంచ్ బచ్చలకూర బాల్‌రాజు, శేఖర్‌శెట్టి, పస్పుల నర్సింహ,, సత్యం, పట్టణంలోని రైతులు పాల్గొన్నారు.

కంప చెట్లతో ఇబ్బందులు



రోడ్డుకు ఇరువైపులా పెరిగిన ముళ్ల చెట్లు

పెద్దకొత్తపల్లి: మండలంలోని గంట్రావుపల్లి బీటీ రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు ఏపుగా పెరగడంతో రోడ్డుపై ఎదురుగా వచ్చే వాహనాలు కనపడక ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. రోడ్డు నిర్మాణం చేపట్టిన తర్వాత ఇప్పటి వరకు రోడ్డుకిరువైపులా ఉన్న కంపచెట్లను తొలగించకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. గంట్రావుపల్లి, నారాయణపల్లి, మహాసముద్రం గ్రామాలకు చెందిన ప్రజలు ఈరోడ్డుపై ఇతర గ్రామాలకు వెళ్లేందుకు రోడ్డును ఉపయోగించుకుంటున్నారు. ఆర్‌అండ్‌బీ అధికారులు పట్టించుకుని రోడ్డుకిరువైపులా ఏపుగా పెరిగిన ముళ్ల కంపను తొలగించి ప్రయాణికుల ఇబ్బందులు తీర్చాలని కోరుతున్నారు.

లోకల్ వాయిస్

తాగునీటి సౌకర్యం కల్పించండి



పెంట్లవెల్లి: గ్రామాలలో తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజావాణిలో అధికారులకు విన్నవించినా పట్టడంలేదు. ఇప్పటికైనా ప్రజలకు మంచినీటి సదుపాయం కల్పించాలని కోరుతున్నాం.

– రఫియోద్దీన్, కాంగ్రెస్ నాయకులు

స్ప్రింక్లర్ పైపులు అందజేయాలి



మండలంలోని పలు గ్రామాలకు ఇంకా స్ప్రింక్లర్‌పైపులు అందించలేదు. కొన్ని ప్రైవేటు కంపెనీలకు డీడీలు కట్టాం. వ్యవసాయాధికారులు చర్యలు తీసుకుని స్ప్రింక్లర్లు పంపిణీ చేసేలా చూడాలి.

– మతీన్, పెంట్లవెల్లి

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

వెండితెర



కొల్లాపూర్‌లో

వెంకటేశ్వర: ఎంసీఏ

సత్యసాయి: 2 కంట్రీస్

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాలలో నూతన సంవత్సర వేడుకలను ప్రజలు సోమవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున ఇళ్ల ముందు కల్లా పిచల్లి రంగురంగుల ముగ్గులు వేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. దేవల్‌తిర్మలాపూర్ గ్రామంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద భక్తులు నూతన సంవత్సరం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి: మండల ప్రజలకు తహసీల్దార్ వెంకటరమణ, పోలీస్ సిబ్బంది, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు రాజేష్, పెంట్లవెల్లి సర్పంచ్ కోట్ల సురేందర్, కొండూరు సర్పంచ్ విజయ రామారావు, మాజీ ఎంపీపీ నరేందర్‌రెడ్డి, మంచాలకట్ట సర్పంచ్ ఉస్సేన్, మల్లేశ్వరం సర్పంచ్ జానకమ్మలు మండల ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, పలు కార్యాలయాల సిబ్బందికి, విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఉల్లాసంగా..ఉత్సాహంగా!

- అంబరాన్నంటిన నూతన సంవత్సర వేడుకలు
- ఆలయాల్లో ప్రత్యేకపూజలు



కొల్లాపూర్‌రూరల్: కుడికిళ్లలో కేక్ కట్‌చేస్తున్న యువకులు



పెంట్లవెల్లి: సాయిబాబా మందిరంలో పూజలు చేస్తున్న భక్తులు

కొల్లాపూర్‌రూరల్: మండలంలోని పలు గ్రామాలలో నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. డిసెంబర్ 31రాత్రి నుంచి గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొంది. 12 గంటలకు ఆయా గ్రామాలో యువత కేక్ కట్‌చేసి నూతన సంవత్సరాన్ని స్వాగతించారు. గ్రామాలలో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. డీజే సౌండ్లతో నృత్యాలు చేస్తూ నూతన సంవత్సర ఆరంభాన్ని స్వాగతించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల్లోని ప్రజలు, విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సాయి మందిరంలో..

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలు కేక్‌లు కట్‌చేసి నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. ఉదయం పెంట్లవెల్లిలోని సాయి బాబా మందిరంలో మహిళలు, చిన్నారులు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు చేశారు. మంచాలకట్టలోని రామ తీర్థ దేవాలయం, మల్లేశ్వరం శివా లయంలో, జటప్రోల్ మదన గోపాలస్వామి ఆలయంలో ప్రజలు కొత్త సంవత్సరం సందర్భంగా ఉదయం నుంచే పూజలు చేశారు. అభిషేకాలు, పాలాభిషకాలు నిర్వహించి పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

ఇంటర్నెట్ సేవలకు ఏర్పాట్లు ముమ్మరం



గంట్రావుపల్లిలో ఇంటర్నెట్ కోసం వేసిన పైపులు

పెద్దకొత్తపల్లి: మండలంలో మిషన్ భగీరథ పనులతో పాటు ఇంటర్నెట్ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక పైపులైన్ వేస్తూ ఇంటింటికి నల్లాతోపాటు ఇంటర్నెట్ సౌకర్యం కల్పించేందుకు పనులు కొనసాగుతున్నాయి. మండలంలోని గంట్రావుపల్లి, నారాయణపల్లి, సాతాపూర్, కల్వకోల్, ముష్టిపల్లి, చంద్రకల్ గ్రామాలలో మిషన్ భగీరథ, ఇంటర్నెట్‌పనులు కొనసాగుతున్నాయి. ఈ పనులు పూర్తయితే తాగునీరు ఇంటర్నెట్ సౌకర్యం కూడా ప్రజలకు అందుబాటులోకి వస్తుంది.

ప్రత్యామ్నాయ వేదిక పైకి రావాలి

వీపనగండ్ల: టీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాల అమలులో పూర్తిగా విఫలమైందని, ప్రజల ఆకాంక్ష మేరకు ప్రత్యామ్నయ రాజకీయ వేదిక ఏర్పాటుకు ఆయా పార్టీల నాయకులు కలిసి రావాలని సీపీఎం జిల్లా నాయకులు బాల్‌రెడ్డి, మహబూబ్‌పాష అన్నారు. సోమవారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడారు. సమావేశంలో బాలస్వామి, వెంకటయ్య ఉన్నారు.

ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలి



మాట్లాడుతున్న సీపీఎం మండల కార్యదర్శి కుర్మయ్య

పెంట్లవెల్లి: తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి నాలుగేళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు దళితులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నిలబెట్టుకోవడం లేదని, మూడెకరాల భూమిని ఇస్తామని చెప్పి ఇప్పటికీ అమలు చేయడం లేదని, కొత్త సంవత్సరంలోనైనా కేసీఆర్ మాట నిలబెట్టుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి కుర్మయ్య డిమాండ్ చేశారు. మరికొన్ని రోజులైతే టీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలన ముగుస్తుందని, అది మరువకుండా మాట నిలబెట్టుకోవాలని అన్నారు.

రబీ వరి నాట్లకు రైతులు సిద్ధం



రైతులు వేసుకున్న తుకాలు



కరిగెట చేసిన పొలం

పెద్దకొత్తపల్లి: మండలంలోని చెరువులు, కుంటల కింద రబీ వరి నాట్లు వేసేందుకు రైతులు పొలాలను కరిగెట చేసి తయారు చేసుకుంటున్నారు. మండలంలో కేఎల్ఐ నీరు రావడంతో 2,630 ఎకరాలలో వరినాట్లు వేసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. మండలంలోని 12నోటిఫైడ్ చెరువులతోపాటు 101చెరువు, కుంటల కింద వరి నాట్లు వేసేందుకు రైతులు తుకాలు పోసుకున్నారు. మండల కేంద్రంలోని చెరువులతోపాటు వివిధ గ్రామాలలో రైతులు వరినాట్లు వేసేందుకు సిద్ధమయ్యారు.

ఇంటర్వ్యూ

పశువుల సంరక్షణే మా ధ్యేయం

– వినయ్‌కుమార్, పశువైద్యాధికారి



పెంట్లవెల్లి: మండలంలోని అన్ని గ్రామాలలో పశువులకు ఎలాంటి రోగాలు ఉన్నా పరిశీలించి వైద్యం చేస్తున్నామని పశువైద్యాధికారి డాక్టర్ వినయ్‌కుమార్ తెలిపారు.

సాక్షి: గ్రామాలలో అవగాహన కల్పిస్తున్నారా?

అధికారి: గ్రామాలలో పశువులకు ఎలాంటి సమస్యలు ఉన్నా అవగాహన కల్పిస్తున్నాం. ఏ సీజన్‌లో ఏ రోగాలు ఉంటాయో అర్థమయ్యేలా వివరిస్తున్నాం.

సాక్షి: ఎన్ని గ్రామాలకు గొర్రెలు పంపిణీ చేశారు?

అధికారి: మండలంలోని మల్లేశ్వరం, జటప్రోల్, ఎంగంపల్లి, గోప్లాపూర్ గ్రామాలలో గొర్రెల పంపిణీ చేశాం. మిగతా గ్రామాలకు కూడా త్వరలోనే పంపిణీ చేస్తాం.

సాక్షి: పశువులకు, గొర్రెలకు సరిపడు మందులు ఉన్నాయా?

అధికారి: మండలంలోని పశువులు, గొర్రెలకు సరిపడు మందులు ఉన్నాయి. ముందుముందు అవసరం పడితే పైఅధికారులకు తెలియజేసి ముందస్తుగానే తెప్పించుకుంటాం.

సాక్షి: గ్రామాలలో పర్యటిస్తున్నారా?

అధికారి: రెండు మండలాల ఇన్‌చార్జి కావడంతో గ్రామాలలో పర్యటించి పశువులను పరిశీలిస్తున్నాం.

ఎంపీటీసీ స్థానానికి నామినేషన్



ఎంపీడీఓకు నామినేషన్ పత్రాలు అందజేస్తున్న నాయకులు

పాన్‌గల్: ఉమ్మడి మండలంలోని గోపల్‌దిన్నె ఎంపీటీసీ స్థానానికి టీఆర్‌ఎస్ అభ్యర్థి లక్ష్మీదేవమ్మను బరిలో దింపారు. సోమవారం ఆమె నాయకులతో కలిసి ఎంపీడీఓ ఆంజనేయులుకు నామినేషన్ పత్రాన్ని అందజేశారు. ఎంపీపీ వెంకటేష్‌నాయుడు, జెడ్పీటీసీ రవికుమార్, సింగిల్‌విండో చైర్మన్ బాల్‌రెడ్డి మాట్లాడుతూ అనారోగ్యంతో ఎంపీటీసీ ఖాజాన్న మృతిచెందడంతో ఉప ఎన్నిక జరుగుతుందన్నారు. గ్రామాభివృద్ధి కోసం టీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలన్నారు. మండల కోఅప్షన్ సభ్యులు యూనిస్‌ఖాన్, నాయకులు గంగిరెడ్డి, సురేందర్‌రెడ్డి, కుర్మయ్య, ఆంజనేయులు, రాంరెడ్డి, నారాయణరెడ్డి, రాంచందర్‌రావు, సుదర్శన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, నర్సింహ, విష్ణు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఫలాలు పేదలకు అందాలి

వీపనగండ్ల: పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేసిందని, అవి పేదలకు అందేలా చూడాల్సిన బాధ్యత ఉద్యోగిపై ఉందని కొల్లాపూర్ మార్కెట్ చైర్మన్ రాంచంద్రారెడ్డి, ఎంపీపీ లావణ్య ప్రసాద్ అన్నారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో వారు మాట్లాడారు. రైతులకు 24గంటల విద్యుత్ అందించి దేశంలోనే రికార్డు సాధించిందని శుభసూచకమన్నారు. పంచాయతీ కార్యదర్శులు నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని మార్కెట్ చైర్మన్, ఎంపీపీలను శాలువాలతో సన్మానించారు. ఈఓఆర్‌డీ బద్రినాథ్, ఏపీఓ అక్తర్‌ఉన్నిసాబేగం, మాజీ జడ్పీటీసీ కృష్ణప్రసాద్ యాదవ్, పంచాయతీ కార్యదర్శులు కృష్ణయ్య, మల్లయ్య, రమేష్, మనోహర్, ఈశ్వరయ్య పాల్గొన్నారు.



ప్రయాణం.. ప్రయాస

- ఎర్రబస్సు ఎరగని గ్రామాలెన్నో..
- రోడ్డున్నా బస్సులు రానివైనం
- ఆటోలే దిక్కంటున్న ప్రయాణికులు
- రెండు డిపోలు ఉన్నా రవాణా సౌకర్యం శూన్యం

వంగూరు: వంగూరు మండలానికి ఇరు వైపులా కల్వకుర్తి, అచ్చంపేట ఆర్టీసీ డిపోలు ఉన్నా మండలానికి మాత్రం ఆర్టీసీ బస్సులు కరువయ్యాయి. మండలంలోని చాలా గ్రామాలకు ఆర్టీసీ బస్సు రాక కలగానే మిగిలింది. మండల కేంద్రానికి ఒకే ఒక బస్సు రాకపోకలు జరుపుతుంది. బస్సు సౌకర్యం లేకపోవడంతో ప్రయాణికులంతా ఆటోల్లో కిందామీదా పడి ప్రయాణిస్తున్నారు. దీంతో ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు.



వంగూరులో నిర్మించిన బస్టాండ్

వివిధ గ్రామాలకు బస్సు సౌకర్యం కరువు

మండలంలోని తుమ్మలపల్లి, సర్వారెడ్డిపల్లి, కోనేటిపూర్, వెంకటాపూర్, వెలుమలపల్లి, ఉల్లంపల్లి గ్రామాలకు అసలు ఆర్టీసీ బస్సు వెళ్లడం లేదు. ఉప్పల్‌పహాడ్, ఉమ్మాపూర్, నిజాంబాద గ్రామాలకు కేవలం ఒకే బస్సు ఉంది. దీంతో పలు గ్రామాల ప్రజలు రాకపోకలు జరిపేందుకు ఆటోలను ఆశ్రయిస్తున్నారు.

ఆర్టీసీ అధికారులు విఫలం

మండలానికి సమీపంలో రెండు ఆర్టీసీ డిపోలు ఉన్నప్పటికీ బస్సు సౌకర్యం కల్పించడంలో మాత్రం అధికారులు విఫలమవుతున్నారు. కిష్టంపల్లి, వంగూరు గ్రామాల మీదుగా హైదరాబాద్‌కు, అచ్చంపేట నుంచి డిండిచింతపల్లి, మాచినోనిపల్లి, వంగూరు మీదుగా కల్వకుర్తికి బస్సులు నడపాలని ఆయా గ్రామాల ప్రజలు పలుమార్లు ఆర్టీసీ అధికారులను కోరినా ఫలితం లేకుండా పోయింది. కొన్ని గ్రామాలకు రోడ్డుసౌకర్యాలు ఉన్నా బస్సులు నడపడం లేదు.



వంగూరుకు నడుస్తున్న ఒకే బస్సు

నిర్మానుష్యంగా బస్టాండ్

వంగూరు మండల కేంద్రంలో 20ఏళ్ల క్రితం రూ.7లక్షలు వెచ్చించి నిర్మించిన బస్టాండ్‌లో మాత్రం బస్సులు ఆగక నిర్మానుష్యంగానే ఉంది. మండలంలోని రంగాపూర్, పోల్కంపల్లి మీదుగా వంగూరు వరకు ఆర్టీసీ బస్సులను నడిపితే ప్రయాణికులకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది. కానీ ఆ రూట్లో కొన్నిరోజులు నడిపి బంద్ చేశారు. ప్రస్తుతం మాత్రం ఆ రోడ్డు అధ్వాన్నంగా ఉం దని ఆర్టీసీ అధికారులు అంటున్నారు. రోడ్డు ఉం టే బస్సులు లేవు, బస్సులు నడిచే రూట్లలో రోడ్లు బాగా లేకపోవడంతో మండల ప్రజలకు ఆర్టీసీ సేవలు అందని ద్రాక్షగా మిగిలాయి. ఆర్టీసీ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి వంగూరు మండలంలోని వివిధ గ్రామాలకు ఆర్టీసీ సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం



వంగూరు: వంగూరు మండల కేంద్రంలో బ్యాంకు రోడ్డుపై ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించాలి. రోడ్డుకు మధ్యలో విద్యుత్ స్తంభం ఉండడంతో ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయి. అధికారులు స్పందించి తక్షణమే ఆస్తంభాన్ని తొలగించి ప్రమాదాలను నివారించాలి.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్ : 9440032423

న్యూస్ బాక్స్

సబ్‌డివిజన్‌లో పెరిగిన నేరాలు

- ✦ పట్టపగలు చోరీలు ఎక్కువగా నమోదయ్యాయి
- ✦ సీసీ కెమెరాల ద్వారా చోరీలు నియంత్రించగలిగాం
- ✦ కల్వకుర్తి డీఎస్పీ ఎల్‌సీ నాయక్ వెల్లడి



డీఎస్పీ ఎల్‌సీ నాయక్

కల్వకుర్తి: కల్వకుర్తి సబ్ డివిజన్ పరిధిలోని కల్వకుర్తి, వెల్దండ సర్కిల్ పరిధిలో నేరాల సంఖ్య పెరిగిందని, సీసీ కెమెరాల ద్వారా చోరీలను నియంత్రించామని కల్వకుర్తి డీఎస్పీ ఎల్‌సీ నాయక్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గడిచిన 2016లో కల్వకుర్తి సర్కిల్ పరిధిలో 403 కేసులు, 2017లో కూడా 403 కేసులే నమోదు అయ్యాయని తెలిపారు. వెల్దండ సర్కిల్ పరిధిలోలో 2016లో 312, 2017లో 410 కేసులు నమోదు అయ్యాయని డీఎస్పీ తెలిపారు. దొంగలించిన సొమ్ము రికవరీ తక్కువగా నమోదు అయిందని తెలిపారు. కల్వకుర్తి సర్కిల్‌లో 2016లో 32శాతం రికవరీ, 2017లో 20శాతం, వెల్దండలో 2016లో 51శాతం రికవరీ, 2017లో 45శాతం రికవరీ జరిగిందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో కల్వకుర్తిలో 2016లో 38మంది గాయపడగా, 27మంది చనిపోయారని తెలిపారు. 2017లో 44మంది గాయపడగా, 18మంది మృత్యువాత పడ్డారన్నారు. వెల్దండలో 2016లో 32మంది గాయపడ్డారు. 24మంది మృతి చెందారని, 2017లో 30మంది గాయపడగా 19మంది మృత్యువాత పడ్డారని తెలిపారు. దొంగలించిన సొమ్ము రికవరీలో వెల్దండ సర్కిల్‌లో బాగానే ఉందని, కల్వకుర్తి సర్కిల్‌లో సిబ్బంది కొద్దిగా కష్టపడాలని తెలిపారు. కల్వకుర్తి సర్కిల్‌లో సీసీ కెమెరాలతో నేరాలను నియంత్రించామని తెలిపారు. మొత్తం 33సీసీ కెమెరాలు ఉన్నాయని, అందులో 19 మాత్రమే పనిచేస్తున్నాయని, అనుభవజ్ఞులైన నిపుణులతో మిగిలిన వాటిని కూడా అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. సర్కిల్‌లో సీసీ కెమెరాలు లేవని, ఈ విషయాన్ని ఉన్నతాదికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఇప్పటివరకు సీసీ కెమెరాల ద్వారా 3కేసులను శోధించామని డీఎస్పీ తెలిపారు. సబ్‌డివిజన్ పరిధిలో రోడ్డుప్రమాదాల నివారణ చర్యలు చేపట్టినట్టు,ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని కల్వకుర్తి డీఎస్పీ ఎల్‌సీ నాయక్ తెలిపారు.

ఘనంగా శౌర్య దివస్

కల్వకుర్తి రూరల్: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట బహుజన సమాజ్‌వాది పార్టీ ఆధ్వర్యంలో శౌర్య దివస్ నిర్వహించారు. ఈ సందర్భంగా అమరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. బీఎస్పీ రాష్ట్రనాయడుడు జంగయ్య మాట్లాడుతూ ప్రతి ఏటా జనవరి ఒకటో తేదీన డాక్టర్ అంబేద్కర్ అమరుల స్థూపాన్ని సందర్శించి వారి వీరోచిత పోరాటాన్ని గుర్తు చేసుకునేవారని కొనియాడారు. అంబేద్కర్ స్ఫూర్తిని కల్వకుర్తి ప్రజలకు తెలియజెప్పడానికే శౌర్య దివస్ నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో నాయకులు మల్లేశ్, రాజేందర్, సదానందన్‌గౌడ్, రామస్వామి, గడ్డంమీది వెంకటయ్య, ప్రశాంత్, ఆంజనేయులు, రాజు, రమేశ్, సరేందర్, రమేశ్, బాను, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న నాయకులు

రైతులు సహకరించాలి



ఏఈ అమర్‌సింగ్

కల్వకుర్తి రూరల్: ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు రైతులకు నిరంతరంగా 24గంటల విద్యుత్‌ను సరఫరా చేస్తున్నట్లు విద్యుత్ ఏఈ అమర్ సింగ్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 24గంటల విద్యుత్ అందిస్తున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులు ఆటోమెటిక్ స్టార్టర్లకు స్వస్తి పలకాలన్నారు. ఆటోమెటిక్ స్టార్టర్లు తొలగిస్తేనే విద్యుత్ ఆదా అవుతుందన్నారు. గతంలో మాదిరిగా కరెంటు సమస్య ఉండదని మారిన పరిస్థితులకు అనుగుణంగా రైతులు మారాలన్నారు. వెంటనే ఆటోమెటిక్ స్టార్టర్లు తొలగించి విద్యుత్ శాఖకు సహకరించాలన్నా రు. అధికారికంగా సోమవారం నుంచి 24గంటల విద్యుత్‌ను అందిస్తున్నప్పటికీ రెండు రో జు లుగా సరఫరాను అందిస్తూ ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నామని అమర్‌సింగ్ విలేకరులకు తెలిపారు.

లోకల్ వాయిస్

సీసీ రోడ్లు వేయాలి



వంగూరు: వంగూరు లోని అన్ని కాలనీల్లో సీసీ రోడ్లు వేయాలి. డ్రెయినేజీలు లేకపోవడంతో రోడ్లన్నీ బురదమయమై రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. మండల కేంద్రంలో బీసీ, ఎస్సీ, ఇతర అన్ని కాలనీల్లో సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలి.

– బి.బాలస్వామిగౌడ్, వంగూరు

బస్‌సౌకర్యం కల్పించాలి



వంగూరు: వంగూరు మండల కేంద్రానికి వివిధ గ్రామాల నుంచి ప్రజలు రాకపోకలు జరిపేందుకు అనుగుణంగా బస్సు సౌకర్యం కల్పించాలి. ప్రస్తుతం ఒకే బస్సు నడుస్తుండడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

– జి.విష్ణుమూర్తి, వంగూరు

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

సాక్షి
నాగర్‌కర్నూల్
మంగళవారం | జనవరి | 2 | 2018
మన కల్వకుర్తి
12



వెండితెర



కల్వకుర్తిలో..
పార్థసారధి : ఆక్సిజన్
అశోక : ఇంద్రసేన
నేషనల్ : జవాన్

స్వాగత సందడి

- ఉల్లాసంగా నూతన ఏడాది ఉత్సవాలు
- కేక్‌లు కట్ చేసి సంబరాలు
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు



కల్వకుర్తి రూరల్: కేక్ కట్ చేస్తున్న రమేశ్ బాబు చంద్రశేఖర్



కల్వకుర్తి టౌన్: శుభాకాంక్షలు తెలుపుకుంటున్న మహిళలు

కల్వకుర్తి రూరల్/కల్వకుర్తి టౌన్/వెల్దండ/వంగూరు/చారకొండ/ఊర్కొండ: కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు 2018 నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ఇళ్లముందు రంగు రంగుల ముగ్గులను వేసి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. ఇళ్లలో తీపి వంటలు చేసుకున్నారు. విద్యార్థులు కేక్‌లు కట్‌చేసి, సాంస్కృతిక కార్యక్రమాలను జరుపుకున్నారు. అర్ధరాత్రి 12 గంటలకు పాత ఏడాదికి వీడ్కోలు పలుకుతూ కొత్త ఏడాదికి స్వాగతం పలికారు. డప్పు వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ స్వీట్లను పంచుతూ సంబరాలు జరుపుకున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆలయాలకు భక్తులు పోటెత్తారు. అన్ని శుభాలే కలగాలని ప్రజలు ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు నిఘా ఏర్పాటు చేశారు. అలాగే ఆయా మండలాల్లో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.



వంగూరు: ఇళ్ల ముందు ముగ్గులు వేస్తున్న మహిళలు



వెల్దండ: కొట్రలో కేక్‌కట్ చేస్తున్న యవకులు, మహిళలు



ఊర్కొండపేట ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

Zone Guide

నేడు రాఘాయపల్లిలో బీజేపీ సమావేశం

వెల్దండ: మండలంలోని రాఘాయపల్లి గ్రామంలో మంగళవారం బీజేపీ కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు బాలస్వామి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆచారి హాజరవుతున్నారని తెలిపారు. అలాగే పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పేదల కోసం ప్రవేశపెట్టిన పథకాలపై కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ఈ సమావేశానికి మండలంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆయన కోరారు.

బొమ్మరాసిపల్లిలో గడ్డివాము దగ్ధం



దగ్ధమైన గడ్డివాం

ఊర్కొండ: మండలంలోని బొమ్మరాసిపల్లిలో సోమవారం గడ్డివాము దగ్ధమైంది. గ్రామస్తులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన రైతు మండ్ల రామస్వామి గడ్డి కొనుగోలు చేసి పొలంలో వాము వేశాడు. పక్కనే ఉన్న 11కేవీ వైర్ల మెరుపులు గడ్డివాముపై పడడంతో పూర్తిగా దగ్ధమైంది. బాధిత రైతు ఆ ర్థికంగా నష్టపోయాడిని ఆదుకోవాలని కోరారు.

సీఎం కేసీఆర్‌ను కలిసిన ఎమ్మెల్సీ కసిరెడ్డి



శుభాకాంక్షలు చెబుతున్న ఎమ్మెల్సీ

కల్వకుర్తి రూరల్: నూతన సంవత్సరం పురస్కరించుకుని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి సోమవారం హైదరాబాద్‌లోని ప్రగతిభవన్‌లో సీఎం కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న తీరుకు కృతజతలు తెలిపారు.

స్పోర్ట్స్ షాపు ప్రారంభం

కల్వకుర్తి రూరల్: పట్టణంలో స్పోర్ట్స్ షాపును సోమవారం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు నాణ్యమైన సామగ్రి అందించాలని తెలిపారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ నాయకులు విజయ్‌గౌడ్, సుదర్శన్‌రెడ్డి, యాదయ్యగౌడ్ పాల్గొన్నారు,

ఐదుగురిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు

వంగూరు: మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఐదుగురిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు ఎస్‌ఐ వీరబాబు తెలిపారు. ఆదివారం రాత్రి సర్వారెడ్డిపల్లి స్టేజీ సమీపంలో వాహనాలను తనిఖీ చేస్తుండగా వీరిని గుర్తించి కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపరాదన్నారు.

రెడ్డి సేవా సమితి నూతన కమిటీ ఎన్నిక



ప్రతిజ్ఞ చేస్తున్న కమిటీ సభ్యులు

కల్వకుర్తి: పాలమూరు రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో కల్వకుర్తి నియోజకవర్గ నూతన కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. సంఘం గౌరవాధ్యక్షుడిగా తలసాని లక్ష్మారెడ్డి, అధ్యక్షుడిగా పసుల శేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా వెంకట్‌రెడ్డి, పాండురంగారెడ్డి, మోహన్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కుడుముల శేఖర్‌రెడ్డి, ప్రచార కార్యదర్శిగా చింతల యాదగిరిరెడ్డిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శేఖర్‌రెడ్డి మూట్లాడుతూ రెడ్డి కులస్తుల అభ్యున్నతికి పాటుపడుతానని, సభ్యులందరితో కలిసి ప్రతిజ్ఞ చేయించారు.

సర్వారెడ్డిపల్లిలో 'స్వచ్ఛభారత్'



రోడ్లు శుభ్రం చేస్తున్న భవన నిర్మాణ కార్మికులు

వంగూరు: మండలంలోని సర్వారెడ్డిపల్లిలో సోమవారం భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికులు రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను, చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు స్కైలాబ్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ నిర్వహిస్తే గ్రామాలు పరిశుభ్రంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో శంకర్, శ్రీనివాస్, అశోక్, రాములు, రాంచంద్రం, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

సమర్థవంతంగా సేవలందిస్తా..

హిమబిందు, ఎంపీడీఓ, వంగూరు

(అంశం : మండల అభివృద్ధికి కృషి)



వంగూరు: వంగూరు ఎంపీడీఓగా పదవీ బాధ్యతలు చేపట్టిన హిమబిందు మండల అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తూ సమర్థవంతంగా ప్రజలకు సేవలందిస్తానని అన్నారు. సోమవారం ఆమె 'సాక్షి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు.

ప్రశ్న: వంగూరు మండలంలో మొదటిసారి ఎంపీడీఓగా బాధ్యతలు తీసుకోవడం ఎలా ఉంది.?

జవాబు: గ్రూప్–1 ద్వారా ఎంపికై మొదటిసారి వంగూరు ఎంపీడీఓగా పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నాను.

ప్రశ్న: మండల అభివృద్ధిని ఎలా కృషి చేస్తారు.?

జవాబు: మండలంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంలో సమర్థవంతంగా పనిచేస్తాను.

ప్రశ్న: ప్రభుత్వ పథకాలను అమలు ఎలా చేస్తారు.?

జవాబు: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్లు కానీ గ్రామాల అభివృద్ధి కోసం వెచ్చిస్తున్న నిధులను కానీ స్థానిక ఎమ్మెల్యే, ఎంపీపీ, ప్రజాప్రతినిధులు సహకారంతో అమలు చేస్తాను.

హామీలు తుంగలో తొక్కిన ప్రభుత్వం



ఆలయంలో పూజలు చేస్తున్న చంద్రశేఖర్ దంపతులు

వంగూరు: సీఎం కేసీఆర్ ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీలను తుంగలో తొక్కారని వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి కొండూరు చంద్రశేఖర్ అన్నారు. సోమవారం ఆయన వంగూరు మండల కేంద్రంలో గెల్వాలాంబ మాతను దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడి 40 నెలలు గడిచినా ఊరికి నాలుగు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు నిర్మించలేదని ఆయన విమర్శించారు. పాలమూరులోని ప్రాజెక్టులన్నీ దివంగత మహానాయకుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేపట్టి పూర్తిచేసే దశలో ఉన్న ప్రాజెక్టులను కొద్దో గొప్పో నిధులు కేటాయించి టీఆర్‌ఎస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నారు. గ్రామగ్రామాన రాజశేఖర్‌రెడ్డి ఆశయాలు, ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ తెలంగాణలో వైఎస్సార్‌సీపీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. 2018లో ప్రజలకు అంతా మంచే జరగాలని ప్రకృతి సహకరించి రైతులకు భారీ దిగుబడులు రావాలని ఆయన కాంక్షించారు. ఆయన వెంట పార్టీ వెల్దండ మండల అధ్యక్షుడు కమలుద్దీన్ పాష ఉన్నారు.

మంగళవారం | జనవరి | 2 | 2018
సాక్షి

- కాళ్లకు చక్రాలతో పట్టణ రోడ్లపై హల్‌చల్
- తారు, సీసీ రోడ్డయినా దూసుకెళ్లడమే..
- శిక్షణ ఇస్తే రాటుదేలే అవకాశం
- దాతలు స్పందించాలని కోరుతున్న తల్లిదండ్రులు



కాళ్లకు చక్రాల బూట్లతో స్కేటింగ్ చేస్తున్న అబ్దుల్ రహీం

స్కేటింగ్ బుడతడు



స్కేటింగ్ చేస్తున్న అబ్దుల్ రహీం

గద్వాల అర్బన్: సహజంగా చిన్న పిల్లలు రోడ్లపై వెళ్లాలంటే భయపడుతుంటారు. అలాంటిది జిల్లా కేంద్రంలో ఓ బుడతడు కాళ్లకు చక్రాలతో రోడ్లపై దూసుకెళ్తాడు. భారీ వాహనాలు, బస్సులు, ద్విచక్ర వాహనాలు ఏవైనా సరై డోంట్ కేర్ అంటాడు. స్కేటింగ్ అంటే గుంతలు లేని తారురోడ్డుపై చేస్తారు. కానీ ఈ చిచ్చరపిడుగు తారు, సీసీ రోడ్డు, మట్టిరోడ్డు ఏదైనా సరే చక్రాల కాళ్లతో పరిగెత్తడమే తెలుసు. స్కూల్ వెళ్లేటప్పుడు తప్పా.. మిగతా సమయాల్లో చక్రాల కాళ్లతోనే దర్శనిమిస్తాడు. ఆ బుడతడే జిల్లాకేంద్రం గంజిపేటలోని అబ్దుల్‌రహీం.

ఐదేళ్లుగా స్కేటింగ్

గంజిపేటలో నివాసం ఉంటున్న ఖాజామెహిద్దీనన్ ఉపాధి నిమిత్తం దుబాయ్ వెళ్లాడు. ఐదేళ్ల క్రిత్రం దూబాయి నుంచి వస్తూ మూడేళ్ల కుమారుడు అబ్దుల్ రహీంకు స్కేటింగ్ బూట్లు తెచ్చాడు. శిక్షణతోపాటు పట్టుదల ఉంటేనే స్కేటింగ్ సాధ్యమవుతుంది. అలాంటిది ఈ బుతడు మూడేళ్లకే ఎవరి సాయం లేకుండా స్కేటింగ్‌పై పట్టు సాధించాడు. అప్పటి నుంచి బయటకు వెళ్లాలంటే కాళ్లకు చక్రాలు లేకుండా వెళ్లేవాడు కాదు. తల్లిదండ్రులు రోడ్డు ప్రమాదాలు సంభవిస్తాయని హెచ్చరించినా లెక్కచేయలేదు. ప్రస్తుతం స్థానిక ఓ ప్రైవేటు పాఠశాలలో 4వ తరగతి చదవుతున్నాడు. తల్లిదండ్రులు కిరాణం, ఇతర వస్తావులు తేవాలని చెబితేచాలు చక్రాల బూట్లతో రోడ్డుపై రయ్‌మంటూ దూసుకెళ్తున్నాడు. బాలుడు రోడ్డుపైకి వచ్చాడంటే జనాలు అన్ని పనులు వదిలేసి చూస్తున్నారు. వేగంపై కంట్రోలు ఉంటే ఈ స్కేటింగ్ సాధ్యమవుతుందని, శిక్షణ ఇస్తే రాటుదేలుతాడని పలువురు అంటున్నారు.

శిక్షణ ఇప్పిస్తాం

ఊహ తెలిసినప్పటి నుంచి స్కేటింగ్ బూట్లతోనే తిరుగుతున్నాడు. ప్రారంభంలో దెబ్బలు తగిలాయి. ఎన్నిమార్లు చెప్పినా పట్టువదలకుండా నేర్చుకున్నాడు. ఇప్పుడిప్పుడే నా కుమారుడి ఆసక్తిని గమనించాం. శిక్షణ ఇప్పిస్తే రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనపర్చడం ఖాయం. ఆర్థిక ఇబ్బందులతోనే శిక్షణ ఇప్పించలేకపోతున్నాం. దాతలు సహకరిస్తే త్వరలోనే శిక్షణ ఇప్పిస్తాం.

– ఖాజామొహిద్దీన్, రహీం తండ్రి

స్కేటింగ్ అంటే ప్రాణం

నాకు చిన్నప్పటి నుంచి చక్రాల బూట్లతో తిరగడమంటే ప్రాణం. అవిలేకుండా బయటకు వెళ్లలేను. స్కూల్‌కు వెళ్లితే మాత్రం సాధారణ బూట్లతో వెళ్తాను. ఎవరైనా శిక్షణ ఇస్తే ఇంకా నేర్చుకుంటా.

– అబ్దుల్ రహీం,



భళారే వి‘చిత్రం’!

- చిత్రకళాకారుడిగా కలెక్టరేట్ ఉద్యోగికి పలు అవార్డులు
- ఆధునిక యుగంలోనూ కుంచె చిత్రాలకు ఆదరణ
- కనువిందైన చిత్రాలు గీస్తున్న సీసీ శివకుమార్

వనపర్తి: కంప్యూటర్ యుగంలోనూ.. కళలకు పూర్వం నుంచి ఉన్న ప్రాధాన్యత ఏమాత్రం తగ్గలేదు. కళాకారుడి ఆలోచనకు రూపాన్నిస్తూ.. అతని కుంచె నుంచి జాలువారిన రంగుల చిత్రాలకు నేటికీ కళా హృదయాలు దాసోహం అంటున్నారు. వనపర్తి కలెక్టరేట్‌లో సీసీగా పని చేస్తున్న శివకుమార్ ఉద్యోగ బాధ్యతలతోపాటు ఖాళీ సమయాల్లో కనువిందైన చిత్రాలను గీసి పలు అవార్డులు అందుకున్నారు. జిల్లాకు వచ్చే వీఐపీలలో పలువురికి తాను వేసిన చిత్రాలను జ్ఞాపకార్థం అందజేస్తారు. 2017 జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకుని సొంత జిల్లా నాగర్‌కర్నూల్‌లో మంత్రి జూపల్లి చేతుల మీదుగా ఉత్తమ చిత్రకారుడిగా అవార్డు అందుకున్నారు.

పాఠశాల దశ నుంచే మక్కువ..

కొల్లాపూర్ పట్టణంలో ఓనమాలు నేర్చుకున్న గడ్డం శివకుమార్ పాఠశాల దశ నుంచే చిత్రకళపై మక్కువ పెంచుకున్నాడు. ఐదో తరగతి నుంచి పామూరు జిల్లా కేంద్రంలో చదివాడు. మాడల్ బేసిక్ స్కూల్‌లో డ్రాయింగ్ టీచర్‌గా పనిచేస్తున్న జెట్టి వెంకటస్వామి వేసే చిత్రాలను చూసి ఆకర్షితుడై ఆయనతో ఓనమాలు నేర్చుకున్నాడు. 2000 సంవత్సరం నుంచి తనదైనశైలిలో చిత్రాలు గీయడ ప్రారంభించారు. ఇప్పటి వరకు సుమారు 400 చిత్రాలకుపైగా గీశారు. మెసేజ్ ఓరియంటెడ్ చిత్రాలను గీయడం అతని అభిరుచి. ఉద్యోగంలో చేరక ముందు వేసిన తల్లీబిడ్డలకు సంబంధించిన చిత్రం తనకు ఎంతగానో పేరు తెచ్చిపెట్టిందని తెలిపారు.





మంత్రి జూపల్లి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న శివకుమార్

జాతీయ ఉత్తమ కళాకారుల సరసన చేరాలి

ఉద్యోగ బాధ్యతలు ఉన్నా.. రాత్రి భోజనం తర్వాత కొద్ది సేపైనా కుంచె చేతిలో ఆడాల్సిందే.. లేకుంటే రోజు గడవనట్లుగానే.. భవిష్యత్తులో మాస్టర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ డిగ్రీ చేసి ఉత్తమ చిత్రకళాకారులతో సమానంగా చిత్రాలు వేయాలనుంది. ఇదివరకే ఈ కోర్సులో సీటు సంపాదించా. తన తండ్రి హఠాన్మరణం, ఉద్యోగ బాధ్యతల కారణంగా చేయలేకపోయా. భవిష్యత్తులో తప్పక చేస్తా. అనుకున్నది సాధించి ప్రొఫెషనల్ చిత్రకళాకారుడిగా గుర్తింపు తెచ్చుకుంటా.

బహుమతులు, ప్రసంశలు

పదో తరగతి చదువుతున్న సమయంలో అప్పటి మహబూబ్‌నగర్ కలెక్టర్ మధుసూదన్‌రావు ఐఏఎస్ ప్రథమ బహుమతి, ఎస్పీ మీన హయాంలో పోలీసులు అమరవీరుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన చిత్రకళా పోటీలో ప్రథమ బహుమతి, పులివీరన్నతో కలెక్టర్ శ్రీదేవితో ప్రసంశలు, మూడో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లాలో ఉత్తమ చిత్రకళాకారుడిగా అవార్డు, మాజీ సీఎస్ ప్రసన్నకుమార్ మహంతితో ప్రసంశలు అందుకున్నారు. 2001లోనే డ్రాయింగ్ లోయర్, హైయ్యర్‌లో మహబూబ్‌నగర్ జిల్లా ఫస్ట్‌గా నిలిచాడు.







శివ గీసిన చిత్రాలు





కొలిమే ఆధారం

- పొట్టకూటికి ఏటా 8నెలలు వలసబాట
- మధ్యప్రదేశ్ వాసుల జీవనం



కుటుంబ సమేతంగా పనిలో నిమగ్నమైన మధ్యప్రదేశ్ వాసులు

మానవపాడు(అలంపూర్): తరతరాలుగా చేతివృత్తిపై ఆధారపడి స్వంత గ్రామాలను వదలి బతుకు జీవనం కోసం ఏడాదికి 8నెలలు వలసలోనే గడుపుతు జీవనం చేస్తుంటారు. కొలిమే కూడు పెడుతుందని ఉన్న ఊరిని వదలి, రాష్ట్రం దాటి వలస వచ్చి బతుకుతున్నారు ఈ మధ్యప్రదేశ్ వాసులు. తమ రాష్ట్రంలో చేసిన పనికి ఫలితం తక్కువగా ఉండటంతోవృత్తిని నమ్ముకొని వలస బాట పట్టారు. చలికాలం, ఎండాకాలంలో దేశంలో ఉన్న నాలుగు రాష్ట్రాల్లో వలస వెళ్లి కొలిమిని నమ్ముకొని కడుపునింపుకుంటారు. వానాకాలంలో మాత్రం తమ గ్రామానికి చేరుకుంటారు. మానవపాడు మండలానికి వలస వచ్చిన మధ్యప్రదేశ్‌వాసులు గొడ్డలి, కత్తులు, పారలు, సుత్తి, కొడవళ్లు తయారు చేసి విక్రయిస్తున్నారు. కొలిమిపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారు.

ఆడ, మగ తేడాలేకుండా



చంటి పిల్లలను సంకలో వేసుకొని ఆడ, మగ తేడా లేకుండా వలస వచ్చి జీవనం చేస్తున్నాం. ప్రతిరోజు ఏదో ఒక మండలం వెళ్తూ ఏడాదిలో 80రోజులు మాత్రమే ఇంట్లో ఉండి సంతోషంగా గడుపుతాం. చేసిన పని ముట్లు అమ్ముకుంటే ఒక వస్తువుపై రూ.40కూలీ ఉంటుంది. మా రాష్ట్రంలో ఆదుకునే వారు ఒక్కరూలేరు.

– భైరుబీ, గుణ జిల్లా, మధ్యప్రదేశ్

వారసత్వంగా వస్తున్న వృత్తి

నా చిన్నప్పటి నుంచి వలసలు వస్తున్నా. భాష రాకపోయినా కొద్దికొద్దిగా ఈ రాష్ట్రాల భాష మాట్లాడి జీవనం చేస్తున్నాం. పనిలో ఫలితం ఉండటంతో ఏడాదిలో 8నెలలు వలసలు వచ్చి పనిచేసినా సంతోషంగా ఉంది. వారసత్వంగా వచ్చిన కొలిమి వృత్తిపైనే ఆధారపడి జీవనం సాగిస్తున్నాం.

– నామ్‌సింగ్, గుణ జిల్లా, మధ్యప్రదేశ్

పట్టుదలతో..

- జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీలకు కూలీబిడ్డ
- జిల్లా కెప్టెన్‌గా మనీషకు పలు రికార్డులు సొంతం
- ఆనందంలో తల్లిందద్రులు, అధ్యాపకులు

మరికల్: ‘‘రేక్కాడితే కాని డొక్కాడని కుటుంబం.. తల్లి దండ్రులు దినసరి కూలీలు.. తనకోసం తన తల్లిదండ్రులు పడుతున్న కష్టాలను కళ్లారా చూడలేకపోయింది. ఏదో రంగంలో రాణించాలనుకుంది. క్రీడారంగం ఎంచుకుంది. పట్టుదలతో సాఫ్ట్‌బాల్ రాణించి అంచెలంచెలుగా ఎదుగుతూ పలు రికార్డులు సొంతం చేసుకుంది. తల్లిదండ్రులు, అధ్యాపకులు గర్వపడేలా చేసింది. ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైంది మరికల్‌కు చెందిన ఓ కూలీబిడ్డ.’’

చిన్ననాటి నుంచే ఆసక్తి

మరికల్‌కు చెందిన లక్ష్మి, చంద్రయ్య దపతులకు కుతూరు, కుమారుడు ఉన్నారు. వీరిది చిన్ననాటి నుంచే నిరుపేద కుటుంబం. ఇంటి నిర్మాణానికి చేసిన అప్పులు తీర్చడానికి రెండు ఎకరాల భూమిని అమ్మేశారు. కూలీ పనులు చేస్తూ పిల్లలను చదివిస్తున్నారు. పెద్ద కుతూరైన మనీషకు చిన్ననాటి నుంచే చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి. బాలికల ఉన్నత పాఠశాలో చదువుతున్న సమయంలో పీటీ ఉపాధ్యాయురాలు సుగుణ స్ఫూర్తితో సాఫ్ట్‌బాల్ పోటీల్లో మేళకువలు నేర్చుకొని మండల, డివిజన్, జిల్లా స్థాయిలో రాణిస్తూ పలు రికార్డులను సొంతం చేసుకుంది. ఈ దశలో మనీష సాఫ్ట్‌బాల్ క్రీడపై చూపుతున్న మక్కువను గమనించిన జిల్లా క్రీడా అధికారులు జిల్లా కెప్టెన్‌గా ఎంపిక చేశారు. రాష్ట్రస్థాయి పోటీలో కనబర్చిన ప్రతిభను ఆ విద్యార్థినిని జాతీయ స్థాయికి ఎంపిక చేసేలా చేసింది.

మనీష సాధించిన విజయాలు

2013 నుంచి 2017 వరకు వరుసగా జరిగిన జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొన్న మనీషా పట్టుదలతో రాణించి మొదటి బహుమతులను కైవసం చేసుకుంది. ఈ క్రమంలో 2015, 2016లో నల్గొండ, కరీంనగర్, మేదక్‌లో నిర్వహించిన పోటీల్లో సిల్వర్ మెడల్‌ను అందుకుంది. వీటితో పాటు ప్రశంసాపత్రాలు, షీల్డ్ అందుకోవడం వెనక తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధ్యాపకుల కృషి ఎంతో ఉంది.



ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలతో..

సుగుణ మేడమ్ ప్రోత్సాహంతో..

బాలికల ఉన్నత పాఠశాలో చదువుతున్న సమయంలో తనలో ఉన్న ప్రతిభను గుర్తించిన పీటీ మేడమ్ సుగుణ ప్రోత్సాహం సాఫ్ట్‌బాల్ క్రీడవైపు మొగ్గ చూపేలా చేసింది. కష్టపడి తనను చదివిస్తూ క్రీడారంగం వైపు మొగ్గ చూపేలా చేస్తున్న తల్లిదండ్రుల కష్టాన్ని ఎప్పటికి మర్చిపోలేను.

విద్యార్థినికి ఆర్థిక సాయం

జనవరి 3నుంచి 9వరకు ఢిల్లీలో జరిగే పోటీలకు వెళ్తున్న మనిషాకు మణికంఠ జూనియార్ కళాశాల తరఫున రూ.3వేలు ఆర్థిక సాయం చేసి మానవత్వం చాటుకున్నారు. కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం సీఈసీ చదువుతోంది.



తల్లిదండ్రులతో మనీష